21-11Pg1exHMNWJQEB.qxd:21-11Pg1exHMNWJQEB.qxd 01/01/01 9:52 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు, fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

21-11-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 293 పేజీలు: 12 వెల: 6.50

కోర్టు ఆవరణలోనే లాయర్‌కు కత్తిపోట్లు
9లో
ఢిల్లీలో ప్రభుత్వ ఉద్యోగులకు 'వర్క్ ఫ్రం హోం'

# అన్ని వాగ్దానాలు అమలు చేస్తున్నా

● మొన్న ఎన్నికలు ప్రజాతీర్పు కాదు.. అవినీతి, అక్రమాలపై తిరుగుబాటు ● ఒక్కో ఇటుక పేరుస్తూ ముందుకు వెళ్తున్నా.. ● ఎన్ని వేధింపులకు గురి చేసినా రాష్ట్రం కోసం నిలబడ్డా.. ● వైఎస్సార్సీ హయాంలో రాష్ట్రం నిర్వీర్యం: అసెంబ్లీలో సిఎం చంద్రబాబు



**విజయవాడ నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్ని అమలు చేస్తామని, గతంలో ఎన్నడూ లేనివిధంగా 2024 ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని సిఎం చంద్రబాబు అన్నారు. 150 రోజుల్లో తమ ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తనపై ఉందని చెప్పారు. వైకాపా పాలనలో జరిగిన అక్ర మాలపై ఎంత తవ్వితే అంత భయంకరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. ఒక్కో ఇటుకా పేరుస్తూ ముందుకెళ్తున్నామని చెప్పారు. శాసనసభలో సిఎం మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజలు నన్ను ఆదరించారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటాను. ప్రజల కోసం నిరంతరం అధ్యయనం చేస్తూ నిత్య విద్యార్థిలా నేర్చుకున్నాను. ఎన్నో కష్టాలు చూశా. అవమా నాలు ఎదుర్కొన్నా. 24 క్లైమోర్‌మైన్స్‌తో దాడిచేస్తే వేంకటేశ్వరస్వామి పునర్జన్మ ప్రసాదించి ప్రాణభిక్ష పెట్టారు. ఈ సభలోనే నా కుటుంబసభ్యులను అవనమానపరిచేలా మాట్లాడారు. ఆ సమయంలో తీవ్ర ఆవేదన కలిగింది. వేధింపులకు గురిచేసి చివరికి జైలుకు పంపించారు. నేను ఏ తప్పూ చేయలేదు. చేయను. అనుక్షణ ప్రజల కోసమే పనిచేస్తూ . అలాంటి ఇబ్బందులు పెట్టినప్పుడు ఇంకా మనోధైర్యంతో ముందుకెళ్లాను చాలా అరుదైన సంఘటనలు నా జీవితంలో చూశాను. 53 రోజులు జైల్లో ఉన్నప్పుడు ప్రపంచదేశాల్లోనని తెలుగువారు రోడ్డు పైకి వచ్చి పోరాడారు. ప్రజలు ఇచ్చిన స్థానాన్ని ఎవరు చెరపాలన్నా చెరగదు. నాలుగోసారి సిఎంగా బాధ్యతలు చేపట్టాను. ఇది అరుదైన అనుభవం.

నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించారు. అధికారం, సిఎం కుర్చీ, కేంద్ర రాజకీయాలు కూడా కొత్త కాదు. ప్రాంతీయ పార్టీగా టిడిపి కేంద్రంలో ఎన్నోసార్లు కీలకపాత్ర పోషించింది. విధ్వంసమైన వ్యవస్థలు, గాడితప్పిన యంత్రాంగం గత ప్రభుత్వ అప్పులు, తప్పులు ఈ ప్రభుత్వానికి సవాలుగా మారాయి. ఈ రాష్ట్రాన్ని బాగు చేయగలమనే నమ్మకముందా? అని కొందరు అడిగారు. నేను పారిపోను. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసమే పనిచేశా ఇప్పుడు కూడా అలాంటి సవాల్‌ను స్వీకరించి మళ్లీ ప్రజలను నిలబెడతాననిచెప్పాను. 21 మంది ఎంపీలతో ఢిల్లీలో మన పరపతి పెరి గింది. ఒక్కో ఇటుకా పేరుస్తూ ముందుకెళ్తున్నాం. రాత్రికే రాత్రే ఏదీ సాధ్యం కాదు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేలు ప్రజలకు తెలియజేయాలి. అంకిత భావంతో పనిచేస్తూ రాజీ లేకుండా ముందుకెళ్తాం. వైకాపా ప్రభుత్వం శాంతిభద్రతలను గాలి కొదిలేసిందని సిఎం చంద్రబాబు విమర్శిం >>2





బుధవారం ముంబయిలో ఓటు వేసిన మహారాష్ట్ర సిఎం షిండే, డిప్యూటీ సిఎం ఫడ్నవిస్ కుటుంబ సభ్యులు

# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ఎన్డీయే హవా

## పోటాపోటీగా నడిచినా బిజెపి కూటమికే అధికారమంటున్న ఎగ్జిట్ పోల్స్

**న్యూఢిల్లీ, నవంబరు 20:** మహారాష్ట్ర, జార్ఖండ్‌లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ముగియడంతో ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు వెలువడ్డాయి. అత్యధికంగా మహారాష్ట్రలో ఎన్డీయే కూటమికే అధికస్థానాలు వస్తున్నాయి. జార్ఖండ్‌లో కూడా పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ ఈసారి ఎన్డీయేకే ప్రజలు మొగ్గుచూపించినట్లు ముందస్తు అంచనాలు తేటతెల్లంచేస్తున్నాయి. బిజెపి షిండేశివసేన అజిత్‌ఎన్సీపీ మహాయుతి కూటమి 150 నుంచి 195వరకూ అసెంబ్లీ సీట్లు గెలుచుకుంటుందని, ఏకైక అతిపెద్ద పార్టీగా వస్తుందని అంచనావేసాయి. అయితే కేవలం ఒకే ఒక్క సంస్థ పిమార్క్ మాత్రం మహాయుతి స్వల్ప మెజార్టీతోనే ఉంటుందని, మొత్తం 147 స్థానాలకు మించి ఉండకపోవచ్చని అంచనావేసింది. అదే సమయంలో విపక్ష కూటమి ఎంవిఎ కాంగ్రెస్, శరద్‌పవార్ ఎన్సీపీ, థాకరే శివసేనల కూటమి కూడా గట్టిపోటీ ఇస్తోందని, గరిష్టంగా 130వరకూ స్థానాలు గెలుచుకోవచ్చని సర్వేలు తెలుపుతున్నాయి. అయితే ఈ పిమార్క్ మాత్రం ఎంవిఎకు 126 నుంచి 146 స్థానాల వరకూ లభించే అవకాశం ఉందని ప్రకటించింది. మహారాష్ట్రలోమెజార్టీ మార్కు 145 మాత్రమే. ఇక గిరిజన రాష్ట్రం జార్ఖండ్‌లో ఈసారి హేమంత్ సోరెన్ విజయానికి ఎదురీదుతున్నారు. మొత్తం 81 స్థానాల్లో బిజెపి 68 స్థానాలకు పోటీచేస్తే అజ్‌సూ మిత్రపార్టీ 10స్థానాలు, జెడియు రెండు, ఎల్జేపి ఒక స్థానానికి పోటీచేసాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే 42నుంచి 47స్థానాలు గెలుస్తుందని అంచనావేస్తే మహాఘట్‌బంధన్ 25నుంచి 30 స్థానాలు గెలుచుకుంటుందని మ్యాట్రిజ్‌సంస్థ అంచనావేసింది.

జార్ఖండ్‌ముక్తిమోర్చా 41స్థానాలు, కాంగ్రెస్ 30 స్థానాలు, ఆర్జేడి ఆరుస్థానాల్లోను, సిపిఐఎంఎల్ నాలుగు సీట్లలోను పోటీచేసాయి. బిజెపి ఆధ్వర్యం లోని ఎన్డీయే, జెఎంఎం ఆధ్వర్యంలోని ఎంవిఎ కూటమిమధ్యనే గట్టిపోటీ నడుస్తోంది. నాలుగైదు సంస్థలు వెల్లడించిన ఈ ఎగ్జిట్‌పోల్స్‌లో ఎవరికివారి సర్వేలు కొన్ని ఎన్డీయే, మరి >>2

# విశాఖ డెయిరీ కుంభకోణంపై అసెంబ్లీలో రభస

## కార్పొరేట్ చట్టానికి మార్చడం వల్ల అవినీతి పెరిగిందని సభ్యుల విమర్శలు

## వేలకోట్లు దోచుకుంటున్నారని ఆరోపణలు



**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ డెయిరీ సహకార రంగం నుంచి కార్పొరేట్ రంగంగా మారడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'కార్పొరేట్ చట్టానికి మార్చడం వల్ల అవినీతికి దారితీసింది' అని పల్లా శ్రీనివాస రావు అన్నారు. 2,000 కోట్ల రూపాయల టర్నోవర్ ఉన్న డెయిరీ నష్టాల బారిన పడటానికి అవకతవకలే ప్రధాన కారణమని ఆయన ఆరోపించారు. 'రెండున్నర లక్షల పాడి రైతుల జీవితాలను అడ్డం పెట్టుకుని వేల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారు' అని వ్యాఖ్యానించారు.

చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఒకే కుటుంబానికి చెందినవారేనని, వారే ట్రస్టు ఏర్పాటు చేసి నిధులను దుర్వినియోగం చేస్తున్నారని పల్లా పేర్కొన్నారు. "తక్కువ ధరకు పాలను కొనుగోలుచేసి, మార్కెటింగ్‌చేస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారు. సహకార రంగం పేరుతో ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు పొందిన వారు, 2006లో కంపెనీ చట్టం కింద మార్పు చేసుకొని ఆస్తులను కాజేశారు" అని ఆరోపించారు.

'రైతుల సంక్షేమం కోసం వినియోగించాల్సిన నిధులను ఎన్నికల ఖర్చులకు డైవర్ట్ చేశారు. రూ. 300 చొప్పున పాడి రైతుల నుంచి వసూలు చేసి, చెన్నై, బెంగుళూరులలో విలాసవంతమైన భవనాలు నిర్మించుకున్నారు' అని వివరించారు. టిడిపి ఎంఎల్‌ఏ వెలగపూడి రామకృష్ణబాబు విశాఖ డెయిరీ యాజమాన్యంపై కఠిన వ్యాఖ్యలు చేశారు. "డెయిరీని సహకార రంగం నుంచి కార్పొరేట్ చట్టంలోకి మార్చి వేల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించారు. వందల కోట్ల విలువైన ఆస్తులను కాజేసి, నాలుగు రాష్ట్రాల్లో అక్రమ ఆస్తులు ఏర్పరుచుకున్నారు" అని పేర్కొన్నారు.

"విషయం ఎక్కడికి వెళ్లినా, పాల సేకరణ, మార్కెటింగ్, డైరక్టర్ల నియామకాల వరకు అన్నీ ఒకే కుటుంబం ఆధీనంలో ఉండి, పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని' ఆరోపించారు. "రైతుల సంక్షేమం కోసం కేటాయించిన భూములు, నిధులు అన్నీ అక్రమ మార్గాల్లో ఉపయోగించారు. విపరీతంగా బినామీ వ్యవస్థతో డెయిరీ ఆస్తులను మటుమాయం చేశారు' అని ఆరోపించారు.

"జగన్ మోహన్ రెడ్డి ఇసుక కుంభకోణం కన్నా విశాఖ డెయిరీ కుంభకోణం పెద్దదిగా' ఉందని అన్నారు. 'రైతుల నుంచి దోచుకున్న రూ. 400 కోట్ల విలు వైన భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకోవాలి' అని డిమాండ్ చేశారు.

**మంత్రి అచ్చెన్నాయుడు ప్రతిపాదనలు:**

మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, '2004లో కో ఆపరేటివ్ ట్రిబ్యునల్ కంపెనీకి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. ప్రస్తుతం హైకోర్టులో >>2

# పర్యాటక పాలసీకి కేబినెట్ ఆమోదం

**విజయవాడ నవంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.ఏపీ టూరిజం పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పర్యాటక ప్రాజెక్టు లకు పరిశ్రమ హోదా కల్పించే ప్రతిపాదనపై చర్చించి ఆమోదించింది. జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ ఇన్‌ఫ్రా ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్ 2019 రిపీట్ చేయాలని ప్రతిపాదించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో స్థానిక సంస్థల్లో చైర్మన్లపై అవిశ్వాసం పెట్టే అంశంపై చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అవిశ్వాసం పెట్టే గడువును నాలుగేళ్ల కి కుదిస్తూ చట్ట సవరణ చేశారు. 2024-25 కొత్త క్రీడా పాలసీకి క్యాబినెట్లో ఆమోదం లభించింది. డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ పేరును ఈగల్‌గా మారుస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కోసం గృహ నిర్మాణ శాఖ చేసుకోనున్న ఒప్పందానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.ఏపీ టవర్స్ లిమిటెడ్‌ను ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్‌లో విలీనం చేసేందుకు క్యాబినెట్ ఆమోదం లభించింది.ఏపీ టవర్స్ లిమిటెడ్‌కు చెందిన మూలధనం, >>2

# గుంటూరు మేయర్‌పై హైకోర్టు ఆగ్రహం

**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడిపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నగర మొదటి పౌరుడు మాట్లాడేది అలాగేనా, బాధ్యత ఉండాలికదా? అని నిలదీసింది. అసభ్య పదజా లంతో కుటుంబసభ్యులు, తల్లులపై దాడి చేస్తారా? అని ప్రశ్నించింది. అసభ్య భాషను ఉపయోగిస్తే ఏ పార్టీ వారినైనా శిక్షించాల్సిందేనని స్పష్టం చేసింది. సేవ చేసి ప్రజలకు దగ్గరవ్వాలికాని, అసభ్యకర భాషతో కాదని హైకోర్టు హితవుపలికింది. బాధ్యతగా మెలిగేలా ఉండమని చెప్పాలని ఆయన తరఫు న్యాయవాదికి సూచించింది. మనోహర్ నాయుడికి నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. కాగా పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌ను అవమానిం చేలా మాట్లాడటంపై అరండల్‌పేట పోలీసు స్టేష న్‌లో మనోహర్ నాయుడిపై కేసు నమోదైంది.



రెండేళ్లు కొవిడ్ ఉన్నా ఆర్థిక వృద్ధి రేటు పెంచాం

మా హయాంలో అప్పుల భారం తగ్గించాం

టిడిపి హయాంలోనే పరిమితికి మించిన అప్పు

అబద్ధాలు చెప్పడం ధర్మమా బాబూ!: మాజీ సిఎం జగన్

# అప్పులపై చంద్రబాబు దుష్ప్రచారం

**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** అప్పులపై సిఎం చంద్రబాబు నాయుడు దుష్ప్రచారం చేస్తున్నారని వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ,మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు.తన తల్లి,చెల్లి అంశాలను తరచు ప్రస్తావిస్తూ తమ కుటుంబంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.తల్లిదండ్రులకు బతికి ఉండగా ఇంటికి తీసుకుని వెళ్లి,వారి అన్నంపెట్టిన పాపాన పోని చంద్రబాబు,తమ కుటుంబ విషయాలల్లో తలదూరుస్తున్నారన్నారు.బుధవారం ఆయన తాడేపల్లిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసెంబ్లీలోని వివిధ అంశాలపై ఆరోపణలు చేసారు.ముఖ్యంగా ఆర్థిక ప్రణాళికలలో తమపై చేసిన విమర్శలకు ఘాటుగా జవాబును ఇచ్చారు. బడ్జెట్ పేజీ నెం.14. 16 రెండు పేజీలు చూస్తే.. రాష్ట్ర అప్పులు 2018-19 నాటికి రూ.2.57 లక్షల కోట్లు అని చూపారు. దానికి గవర్నమెంట్ గ్యారెంటీ రూ.55 వేల కోట్లు కూడా కలిపితే అప్పటికి రాష్ట్ర అప్పు మొత్తం రూ.3.13 లక్షల కోట్లు. అలాగే 2024లో వైయస్సార్సీ దిగిపోయే నాటికి ఉన్న అప్పులను అదే పేజీలో చూపారు. అప్పులు రూ.4.91 లక్షల కోట్లకు ఎగబాయాయని, గవర్నమెంట్ గ్యారెంటీ అప్పులు మరో రూ.1.54 లక్షల కోట్లు, రెండూ కలిపితే మొత్తం అప్పు 6.46 లక్షల కోట్లు అని తేల్చారు.

అది బడ్జెట్‌లోనే కాకుండా, 2023-24లో కాగ్ రిపోర్ట్ (పేజీ నెం.18. 20)లో చూపారు. అందుకే మరోసారి చంద్రబాబును అడుగుతున్నాను. అయ్యా, అబద్ధాల చెప్పడం ధర్మమేనా? రూ.10 లక్షల కోట్లు, రూ.12 లక్షల కోట్లు.. చివరకు ఎన్నికల నాటికి రూ.14 లక్షల కోట్లు అని చెప్పడం ధర్మమేనా? చంద్రబాబు, ఆయన అనుకూల మీడియా అదే దుష్ప్రచారం చేస్తూ. ఒక ఆర్గనైజ్డ్ క్రైమ్ (వ్యవస్థీకృత నేరం) చేశారు.అది తప్పైతే అసెంబ్లీలో ఎందుకు పెట్టారు? చంద్రబాబు తన గుండెల మీద చేయి వేసుకుని, ప్రజలకు చెప్పాలి. అధికారంలోకి వచ్చి 6 నెలలైంది. అధికార యంత్రాంగమంతా ఆయన చేతుల్లోనే ఉంది. తన చేతుల్లో ఉన్న అధికారులతోనే బడ్జెట్ తయారు చేయించి, సభలో ప్రవేశపెట్టారు. అందులోని అధికారిక లెక్కలను కాగ్ కూడా ధృవీకరించింది. ఆ తర్వాతకూడా నీ హయాంలో, నీ అధి కారుల చేత నీవు ప్రవేశపెట్టిన నీ బడ్జెట్, >>2

# ఉద్యోగ భద్రత కల్పించండి

## ఔట్‌సోర్సింగ్ గిరిజన గురుకుల టీచర్ల వేడుకోలు



బుధవారం ధర్నా చౌక్‌లో ధర్నా చేస్తున్న గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు

**విజయవాడ, నవంబరు 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఏ విద్యాసంస్థలోగానీ, గురుకుల వ్యవస్థల్లోకానీ లేని ఔట్‌సోర్సింగ్ టీచింగ్ చేస్తున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన గురుకుల టీచర్లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. విజయవాడ ధర్నా చౌక్‌లో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతు నిర్వహించిన కార్యక్ర మంలో ఏపిటిడబ్ల్యుఆర్ఇఐ స్కూల్ ఔట్‌సోర్సింగ్ టీచర్స్ యూనియన్ నేత జె మల్లిఖార్జున నాయక్ మాట్లాడుతూ కుటుంబ పోషణకు చాలీ చాలనీ తక్కువ జీతంతోనే పనిచేస్తున్న తాము గురుకులం రూపొందించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని అయినా గత పది సంవత్సరాల నుండి తమ సమస్యలు తీరడం లేదని ఆవేదనను ఈ ధర్నా చౌక్ నుండి పలుమార్లు వ్యక్తం చేశామని తమకు న్యాయం చేయాలని కోరారు.

ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్సి నుండి ఇప్పటికే పనిచేస్తున్న ట్రైబల్ గురుకులంలో పనిచేస్తున్న 1143 మంది ఔట్‌సోర్సింగ్ టీచర్లను మినహాయించాలని, ఈ నోటిఫికేషన్లోనే తమను క్రమబద్ధీకరించాలని, 2022 లేదా 2015 పిఆర్‌సి తమకు అమలు చేయాలని, ఔట్ >>2



మన్యంలో కురుస్తున్న పొగమంచుతో దారి కనిపించని పరిస్థితి

# వణికిస్తున్న చలి

## మన్యంలో మరింత తగ్గిన ఉష్ణోగ్రత

## జి.మాడుగుల: 9.4°, అరకు వ్యాలీ: 8.8°

**పాడేరు,నవంబరు 20, ప్రభాతవార్త:** అల్లూరి జిల్లా ఏజెన్సీలో ఉష్ణోగ్రత తగ్గుతూ చలి తీవ్రత ఎక్కువై మన్యంలో ఉన్న ప్రజలను చలి పులి గజగజ లాడిస్తు ఉంది.మన్యంలో సాయంత్రం నాలుగు గంటల నుంచే చలి గాలులు వీస్తూ ప్రజలను చలి వణికిస్తోంది.దీంతో మన్యంలో నివసిస్తున్న ప్రజలు బయటకు రావడానికి ఇష్టపడటం లేదు.పనులు ఉంటే స్వెట్టర్లు,జర్కిన్‌లు,మంకీ టోపీలు, శాలువాలు కప్పుకొని బయటకు వచ్చి వారి పనులు ముగించుకుని వెళుతున్నారు.గత వారం రోజులుగా మన్యంలో ఉష్ణోగ్రత తగ్గుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉంది.ఐతే మన్యంలో పర్యాటక ప్రదేశాలను తిలకించడానికి వస్తున్న పర్యాటకులు మాత్రం చలికి అలాగే కురుస్తున్న మంచు దృశ్యాలకు ఎంజాయ్ చేస్తున్నారు.ప్రతీ రోజూ ఉదయం మంచు ఎనిమిది గంటలు వరకూ కురుస్తూ ఉంది.దీంతో బస్సులు, లారీలు, వ్యాన్లు,ద్విచక్ర వాహనాలు,ప్రైవేటు జీప్‌లు నడుపుతున్న వాహన చోదకులు ఎల్లో లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా వాహనాలు నడుప ుతున్నారు.

అల్లూరి జిల్లా ఏజెన్సీలో బుధవారం నమోదు అయిన ఈ ఉష్ణోగ్రత వివరాలు ఈ విధంగా ఉన్నాయి.పాడేరు మండలం మినుములూరులో 11.5 ఉష్ణోగ్రత నమోదు కాగా,అనంతగిరి 11.0 ఉష్ణోగ్రత నమోదు కాగా,అరకు వ్యాలీ 8.8 ఉష్ణోగ్రత నమోదు కాగా,చింతపల్లి 11.5 ఉష్ణోగ్రత నమోదు కాగా డుంబ్రిగూడ 9.2 ఉష్ణోగ్రత నమోదు కాగా జి.మాడుగుల 9.4 ఉష్ణోగ్రత నమోదు కాగా జి కె వీధి 10.6 ఉష్ణోగ్రత నమోదు కాగా హుకుంపేట 11.8 ఉష్ణోగ్రత నమోదు కాగా కొయ్యూరు14.5 ఉష్ణోగ్రత నమోదు కాగా ముంచంగిపుట్టు 10.8ఉష్ణోగ్రత నమోదు కాగా పాడేరు 12.8 ఉష్ణోగ్రత నమోదు కాగా పెదబ యలు 11.8ఉష్ణోగ్రత నమోదు అయింది.రానున్న రోజుల్లో ఉష్ణోగ్రత క్రమేపీ తగ్గుతూ జీరో డిగ్రీలకు పడిపోయే ప్రమాదం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.



# ప్రశ్నోత్తరాల్లో గందరగోళం.. అధికారులపై స్పీకర్ ఆగ్రహం

**విజయవాడ నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీలో నిర్వహిస్తున్న ప్రశ్నోతరాల్లో గందరగోళం చోటు చేసుకుంది. అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమంటూ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక శాఖకు వచ్చిన ప్రశ్నలను వేరే శాఖలకు ఎలా పంపుతారని ప్రశ్నించారు. ఇళ్ల స్థలాలు, ఇళ్ల పంపిణీకి సంబంధించిన ప్రశ్న రెవెన్యూకు ఎలా వేస్తారన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని హితవుపలికారు. గోదావరి పుష్కరాల పనులపై జలవన >>2



బుధవారం గయానాలోని జార్జిటౌన్‌లో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న ప్రవాస భారతీయులు

# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ఎన్డీయె హవా

>> కొన్ని ఎంవిఎకు విజయం వరిస్తుందని చెపుతూ వచ్చాయి. ఇక మహారాష్ట్రలోని 288 స్థానాల్లో మహాయుతిలోని బిజెపి 113, శివసేన 52, ఎన్సీపీ 17 స్థానాలు వస్తాయని పీపుల్స్ పల్స్ వెల్లడించింది. అదే ఎంవిఎ కూటమిలో కాంగ్రెస్‌కు 35, శరద్‌పవార్ ఎన్సీపీకి 30, ఉద్ధవ్‌థాక్రేకు 28 సీట్లు వస్తాయని వెల్లడించింది. చాణక్య స్ట్రాటజీస్ మహాయుతిలోని బిజెపికి 90 ప్లస్,షిండే సేనకు 48 ప్లస్, ఎన్సీపీ అజిత్‌కు 22 ప్లస్ వస్తాయి. ఎంవిఎకు కాంగ్రెస్ 63 ప్లస్, థాకరే శివసేన 35ప్లస్, శరద్‌పవార్ఎ న్సీపీకి 40 ప్లస్ ఉంటాయని అంచనా. జార్ఖండ్‌లో అయితే ఎన్డీయే కూటమిలోని బిజెపికి 40 ప్లస్, అజ్‌సూకు ఐదు ప్లస్, జెడియుకు ఒకటి,ఎల్జేపీ బోణీలేదని చాణక్య స్ట్రాటజీస్ ప్రకటించింది. అదే జెఎంఎం కూటమికి సోరెన్ కూటమికి 26ప్లస్, కాంగ్రెస్‌కు 10 ప్లస్, ఆర్జేడికి 3 ప్లస్ వస్తాయని అంచనా.

| మహారాష్ట్ర | | | |
|---|---|---|---|
| సర్వేసంస్థపేరు | ఎన్‌డిఎ | ఎంవిఎ | ఇతరులు |
| చాణక్య స్ట్రాటజీస్ | 152-160 | 130-138 | 6-8 |
| లోక్‌షహీ మరాఠి రుద్ర | 128-142 | 125-140 | 18-23 |
| మ్యాట్రిజ్ | 150-170 | 110-130 | 8-10 |
| పిమార్క్ | 137-157 | 126-146 | 2-8 |
| **జార్ఖండ్** | | | |
| సర్వేసంస్థపేరు | ఎన్డీయే | అలయన్స్ | ఇతరులు |
| యాక్సిస్ మై ఇండియా | 25 | 53 | 3 |
| మ్యాట్రిజ్ | 42-47 | 25-30 | 1-4 |
| పీపుల్స్ పల్స్ | 44-53 | 25-37 | 5-9 |
| టైమ్స్ నౌ జెవిసి | 40-44 | 30-40 | 1-1 |

# కేబినెట్ ఆమోదం

>> ఆస్తులు , అప్పులు బదలాయిస్తూ ప్రతిపాదన చేశారు. రాష్ట్రంలో 85వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఎస్ఐపీబీ నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం.
నేరాలను నియంత్రించేందుకు పీడీ యాక్ట్ పటిష్టం చేస్తూ సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం.
లోకాయుక్త చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం.
లోకాయుక్త నియామకంలో ప్రతిపక్ష నేత లేనప్పుడు ఏం చేయాలనేదానిపై చర్చ.
పార్లమెంట్‌లో అనుసరించిన విధానం ఇక్కడ కూడా కొనసాగించాలని నిర్ణయం.
దేవాలయ కమిటీల్లో ఇద్దరు సభ్యులకు చోటు కల్పించేలా చట్టసవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం.
కర్నూల్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కేబినెట్‌లో వచ్చిన ప్రతిపాదనలకు నిర్ణయం.
ఈగల్ పేరుతో యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్‌కు ప్రత్యామ్నాయ విభాగం ఏర్పాటుకు నిర్ణయం.
స్వయంగా ఈగల్ పేరును సూచించిన సీఎం చంద్రబాబు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 20/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 020675
2nd Prize Rs.7000/- 00539
3rd Prize Rs.3500/-
04929 26533 34111 64642 68881
71978 84117 84520 87357 93727
4th Prize Rs.200/-
1208 1742 1954 3095 4472
4720 5787 7124 8520 9507
5th Prize Rs.100/-
0088 1153 1923 2607 4488
4721 4992 5687 5783 6869
6th Prize Rs.50/-
0003 1447 3156 4665 6837 8285
0190 1539 3212 4935 7236 8349
0328 1664 3465 5170 7242 8396
0400 1752 3626 5405 7404 8693
0434 1919 3721 5562 7461 8809
0542 1990 3941 5643 7549 8916
0590 2051 3957 5712 7561 8992
0644 2133 3971 5761 7562 9029
0717 2182 4189 5868 7572 9076
0980 2283 4253 5880 7577 9151
1180 2486 4259 5960 7616 9232
1192 2617 4298 6012 7687 9387
1253 2746 4330 6373 7863 9665
1269 2820 4354 6374 7865 9742
1329 2852 4441 6408 8104 9973
1339 2876 4521 6787 8107
1382 3134 4636 6814 8201

SINGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 483249
2nd Prize Rs.7000/- 32875
3rd Prize Rs.3500/-
02945 15865 26708 38746 41727
50989 52617 77601 81372 96590
4th Prize Rs.200/-
1249 2187 2548 2852 3782
4264 6315 9438 9820 9967
5th Prize Rs.100/-
0007 2630 4292 4394 4442
4553 4960 5593 7013 7639
6th Prize Rs.50/-
0152 1543 3232 4948 6601 8451
0183 1587 3277 5115 6638 8459
0251 1719 3428 5341 7000 8473
0301 1784 3506 5414 7134 8559
0340 1797 3575 5563 7156 8591
0344 1844 3648 5602 7171 8663
0614 1859 3652 5631 7367 8675
0691 1882 3655 5695 7411 8971
0869 1970 3832 5842 7414 9045
0893 1991 4149 5909 7837 9329
1037 2082 4164 5936 7848 9526
1219 2194 4348 6120 8145 9544
1263 2202 4362 6166 8216 9612
1344 2778 4397 6313 8242 9721
1396 2822 4479 6449 8262 9896
1401 3131 4568 6548 8332
1497 3189 4854 6562 8416

KUIL SERIES Dr No:21
1st Prize Rs.100000/- 651066
2nd Prize Rs.7000/- 43250
3rd Prize Rs.3500/-
07678 08603 09694 35625 40349
41522 49409 67225 77896 82950
4th Prize Rs.200/-
0022 1590 2763 4458 5477
6236 6304 6308 7521 9633
5th Prize Rs.100/-
1462 1747 2310 3082 3196
4724 5179 5196 5832 8532
6th Prize Rs.50/-
0215 2035 3944 5409 6496 9019
0222 2347 3988 5482 6509 9047
0310 2398 4126 5540 6609 9178
0452 2427 4166 5705 6736 9331
0534 2459 4277 5711 6794 9403
0606 2477 4365 5776 7470 9461
0705 2488 4402 5795 7488 9617
0710 2575 4411 5870 7500 9632
0856 2711 4453 5916 7823 9689
0906 2958 4592 5918 7859 9703
0907 3050 4666 6009 8088 9739
0963 3061 4761 6075 8123 9741
0997 3085 4803 6114 8379 9789
1121 3164 4822 6148 8489 9854
1176 3325 4967 6359 8821 9970
1557 3380 5313 6368 8840
1931 3923 5396 6406 8878

ROSA SERIES Dr No:21
1st Prize Rs.100000/- 574557
2nd Prize Rs.7000/- 95702
3rd Prize Rs.3500/-
20086 25298 31894 43260 46902
53707 55125 57188 64763 75200
4th Prize Rs.200/-
0501 1213 2892 3808 3986
7370 7389 9149 9348 9960
5th Prize Rs.100/-
0002 1117 1513 2545 3036
3371 4169 5945 8896 9654
6th Prize Rs.50/-
0065 2975 4460 5775 7265 8532
0428 3103 4497 5855 7280 8536
0900 3134 4510 5975 7330 8595
1125 3245 4611 6082 7376 8604
1191 3345 4620 6230 7491 8902
1379 3457 4774 6287 7508 8936
1621 3527 4822 6373 7672 8949
1624 3575 4842 6569 7711 9058
1634 3703 4867 6603 7979 9091
2028 3709 4949 6613 8075 9178
2208 3855 5158 6632 8105 9196
2392 3896 5229 6676 8130 9353
2394 3922 5287 6710 8199 9626
2414 4004 5301 6935 8291 9738
2432 4020 5330 7143 8317 9820
2492 4131 5403 7152 8346
2932 4441 5410 7178 8503

DEAR SERIES Dr No:21
1st Prize Rs.100000/- 364849
2nd Prize Rs.7000/- 75370
3rd Prize Rs.3500/-
02448 03985 18272 21801 32563
52243 69564 81136 83463 99605
4th Prize Rs.200/-
2218 2798 3203 3953 5046
5146 5971 7512 7654 9069
5th Prize Rs.100/-
0801 0991 4210 4587 5680
6040 6304 7840 8172 8613
6th Prize Rs.50/-
0048 1601 3148 4675 6269 7978
0113 1611 3167 4696 6306 8048
0226 1641 3208 4776 6459 8084
0524 1669 3308 4788 6474 8294
0596 1784 3367 4789 6763 8436
0633 1823 3388 4986 6948 8515
0681 1968 3393 5172 7093 8955
0886 2140 3511 5316 7271 8993
0917 2156 3612 5328 7387 9026
0952 2173 3830 5343 7425 9066
1006 2226 4063 5454 7499 9101
1043 2349 4115 5474 7615 9251
1119 2392 4161 5496 7621 9285
1245 2640 4307 5497 7673 9380
1265 2704 4430 5614 7701 9957
1361 2763 4526 5781 7724
1480 3031 4531 5874 7922

THANGAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 626704
2nd Prize Rs.7000/- 74646
3rd Prize Rs.3500/-
27452 27475 42342 51742 63248
76843 76903 89981 98149 98184
4th Prize Rs.200/-
0274 1494 2600 2955 3353
4577 4752 5457 5474 9307
5th Prize Rs.100/-
3244 4126 4663 6224 7515
7797 8107 8561 9109 9612
6th Prize Rs.50/-
0096 0968 3028 5137 7025 8583
0208 0980 3043 5157 7286 8724
0263 1027 3158 5223 7343 8874
0308 1072 3250 5347 7384 8993
0345 1096 3313 5387 7479 9471
0353 1244 3522 5577 7550 9492
0474 1268 3701 5693 7564 9499
0486 1423 3821 5716 7630 9506
0502 1512 3870 5767 7707 9541
0576 1618 4087 5883 7822 9557
0650 1703 4090 5900 7830 9598
0667 1765 4252 6151 7877 9611
0725 2147 4339 6298 8012 9663
0775 2264 4681 6422 8022 9699
0800 2467 4749 6674 8025 9803
0808 2542 5103 6690 8072
0838 2834 5104 6710 8324

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:21
1st Prize Rs.100000/- 973447
2nd Prize Rs.7000/- 30286
3rd Prize Rs.3500/-
01355 20901 30226 34516 38937
42458 64885 91440 91453 94699
4th Prize Rs.200/-
0965 2072 3494 4261 5427
6923 7365 7507 7945 7984
5th Prize Rs.100/-
0339 0869 3050 3162 5300
5453 5949 6392 7045 7675
6th Prize Rs.50/-
0002 1835 2943 5039 6284 8300
0224 1866 2948 5206 6448 8658
0344 1879 2956 5457 6604 8722
0569 1938 3135 5478 6635 8883
0733 2023 3399 5480 6684 8996
0814 2092 3450 5566 6712 9121
0935 2111 3527 5595 6717 9177
0963 2155 3574 5622 6737 9196
1077 2399 3754 5670 6756 9372
1153 2503 3797 5728 7233 9405
1274 2529 3812 5779 7431 9433
1369 2540 4038 5816 7598 9565
1621 2553 4172 5870 7684 9682
1632 2628 4590 5876 7807 9793
1685 2629 4643 6074 7942 9838
1744 2811 4662 6081 7950
1818 2881 5004 6194 8008

NALLANERAM SERIES Dr No:21
1st Prize Rs.100000/- 185683
2nd Prize Rs.7000/- 64170
3rd Prize Rs.3500/-
12268 12738 13347 23553 24207
25805 71301 79668 87180 98320
4th Prize Rs.200/-
0371 3434 5460 5907 6127
6471 6964 8375 9397 9625
5th Prize Rs.100/-
0240 0565 0825 1146 1576
2238 4074 4956 6440 6538
6th Prize Rs.50/-
0183 2107 3216 5228 7003 8667
0297 2135 3335 5432 7107 8714
0742 2311 3500 5667 7234 8716
0836 2336 3546 5888 7332 8719
0915 2341 3586 5901 7501 8963
0919 2383 3701 5995 7641 8964
0970 2417 3931 6027 7717 9003
1157 2514 3959 6121 7734 9009
1182 2543 3968 6262 7764 9069
1353 2659 4408 6717 7947 9072
1360 2709 4577 6752 8142 9233
1418 2788 4584 6762 8227 9287
1474 2826 4627 6805 8364 9341
1509 2910 4696 6839 8405 9374
1522 2959 4907 6909 8528 9726
1647 2993 5052 6935 8586
1735 3065 5113 6971 8613

KUMARAN SERIES Dr No:21
1st Prize Rs.100000/- 335309
2nd Prize Rs.7000/- 13337
3rd Prize Rs.3500/-
07167 15953 26207 35899 37415
45990 76837 78878 99049 99701
4th Prize Rs.200/-
0269 0994 1718 1850 2707
3709 4244 6250 8095 9309
5th Prize Rs.100/-
0638 1231 1652 1985 2386
3030 3579 5461 5900 9915
6th Prize Rs.50/-
0100 1566 2817 4625 6327 7745
0122 1620 3001 4687 6394 7748
0128 1693 3056 4744 6506 7957
0190 1705 3103 4830 6586 8075
0654 1747 3139 4954 6652 8167
0676 1882 3181 5155 6754 8186
0786 1903 3335 5242 6768 8249
0800 1921 3409 5399 6784 8402
0832 1986 3491 5573 6878 8598
0875 2040 3508 5955 7169 8747
0992 2443 3583 5977 7218 8756
1205 2456 3622 6125 7225 9044
1249 2486 3702 6163 7413 9460
1353 2509 3862 6187 7440 9688
1430 2588 4063 6205 7452 9894
1467 2656 4157 6246 7472
1477 2797 4274 6290 7643

VISHNU SERIES Dr No:21
1st Prize Rs.100000/- 256913
2nd Prize Rs.7000/- 42841
3rd Prize Rs.3500/-
10196 14419 18405 19420 47103
50733 50843 69487 75192 75581
4th Prize Rs.200/-
0485 2288 4056 5057 6152
7260 7319 8321 8514 9189
5th Prize Rs.100/-
0245 1241 3059 3683 4196
5900 6019 6762 7213 9567
6th Prize Rs.50/-
0052 1709 3040 5097 6485 8348
0162 1875 3067 5147 6617 8357
0340 1909 3088 5159 6660 8558
0369 1964 3329 5256 6737 8694
0522 2068 3391 5306 6740 8700
0682 2113 3401 5493 6746 8705
0763 2131 3472 5686 6836 8825
0871 2222 3743 5765 6860 8923
0884 2232 3798 5777 7015 9068
1247 2459 3954 5908 7226 9098
1339 2533 4129 5909 7347 9204
1348 2552 4250 6016 7890 9218
1373 2577 4581 6048 7917 9555
1560 2641 4755 6167 8021 9755
1643 2668 4827 6385 8050 9859
1662 2875 4926 6422 8091
1670 3016 5013 6470 8097

SWARNALAXMI SERIES Dr No:21
1st Prize Rs.100000/- 761178
2nd Prize Rs.7000/- 83849
3rd Prize Rs.3500/-
15363 26871 37827 48268 48826
59527 61736 72142 83231 94607
4th Prize Rs.200/-
0985 2089 2649 4611 6316
7798 8813 9000 9039 9946
5th Prize Rs.100/-
2296 2913 3449 3662 4389
4939 5362 7020 7491 9192
6th Prize Rs.50/-
0040 1896 2832 4387 6804 8550
0268 2062 2837 4604 6873 8887
0309 2109 3205 4665 6966 9115
0317 2151 3303 4738 7265 9132
0614 2157 3312 4751 7274 9173
0657 2166 3354 4781 7421 9181
0826 2198 3444 4984 7429 9189
0910 2237 3507 5406 7436 9317
0950 2243 3577 5422 7678 9359
1015 2382 3669 5470 7933 9533
1067 2383 3880 5768 7975 9569
1153 2479 4007 5829 8016 9647
1162 2496 4048 6141 8061 9790
1164 2497 4110 6262 8111 9897
1327 2748 4209 6591 8237 9921
1520 2769 4327 6682 8326
1544 2820 4363 6746 8490

LION SERIES Dr No:21
1st Prize Rs.100000/- 469187
2nd Prize Rs.7000/- 82271
3rd Prize Rs.3500/-
14227 14640 25514 36368 47215
47937 58111 69495 71770 93339
4th Prize Rs.200/-
0937 3433 5870 5992 7438
8124 8276 8339 8491 9165
5th Prize Rs.100/-
0789 1271 2896 4180 4492
5734 5806 7141 8955 9817
6th Prize Rs.50/-
0054 1280 2981 4986 7051 8714
0102 1297 3078 5175 7158 8885
0393 1380 3096 5205 7232 9028
0437 1408 3148 5249 7281 9115
0463 1616 3255 5299 7348 9272
0482 1630 3296 5375 7369 9408
0633 1766 3346 5417 7388 9500
0644 1843 3402 5710 7479 9512
0746 1871 3867 5794 7535 9574
0768 1896 3907 5881 7658 9636
0786 2094 4216 6026 7783 9656
0953 2204 4395 6124 7896 9688
1088 2241 4641 6418 8018 9881
1104 2313 4688 6484 8074 9897
1145 2526 4810 6519 8165 9922
1174 2661 4911 6682 8319
1177 2913 4921 6831 8578


# అన్ని వాగ్దానాలు అమలు చేస్తున్నా

>> చారు. శాసనసభ సమావేశాల్లో ఆయన ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారు. రాజకీయ నాయకులను నిర్వీర్యం చేయాలనే ప్రయత్నం చేశారు. ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్ ఊరుకునేది లేదు. కఠిన చర్యలు తీసుకుంటాం. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున ర్యాలీ చేపడతాం. పిల్లలకు కూడా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందిరపై ఉంది. ఎవరైనా భూకబ్జాలు చేస్తూ ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నా అని చంద్రబాబుచెప్పారు. అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపారు..

**సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ఎన్డీయే విధానం..**

కూటమి పాలన ప్రారంభమై 162 రోజులు అయింది. గాడి తప్పిన వ్యవస్థలను గాడిన పెట్టాం. అప్పులు లేవని బయట ఇష్టానుసారంగా ప్రచారం చేశారు...సాక్ష్యాలతో రూ.10 లక్షల కోట్ల అప్పులున్నాయని చూపించాం. సంతృప్తి, సంతోషం, భద్రత కల్పించే విధానాలు తీసుకొచ్చాం. 2014లో రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో పాలన ప్రారంభించినా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ఎస్సీ, ఎస్టీలకు 27 సంక్షేమ పథకాలు, ముస్లింలకు 10 పథకాలతో పాటు బీసీలకు ఆదరణ వంటి పథకాలతో ముందుకెళ్లాం. 127 సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాం. ఎన్టీఆర్ బేబీ కిట్, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌తో పాటు, మహాప్రస్థానం అంబులెన్సులను ప్రవేశపెట్టాం. గెలిచిన వెంటనే పింఛను రూ.4 వేలకు పెంచాం. 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేలు, అనారోగ్యంతో బాధపడేవారికి రూ.10 వేలు, రూ.15 వేలు అందిస్తున్నాం. సంపన్న రాష్ట్రాలు కూడా ఇంతలా పెన్షన్లు ఇవ్వడం లేదు. పేదల కోసం ఇప్పటికే 198 చోట్ల అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. పేదలకు, ఆకలేసేవారికి కనీసం తిండిపెట్టడం మన బాధ్యత. ఇప్పటికి 1.18 కోట్ల మంది అన్నక్యాంటీన్లలో భోజనం చేశారని సిఎం అన్నారు.

**ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీళ్లు..**

కేంద్రం ఇచ్చిన నిధులను కూడా గత ప్రభుత్వం దారి మళ్లించింది. రూ.4,500 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి సెంట్రల్లీ స్పాన్సర్ పథకాలకు నిధులు తెచ్చాం. జల్ జీవన్ మిషన్ పథకం కింద కుళాయి ద్వారా మంచినీళ్లు అందిస్తాం. పంచాయతీలకు రూ.990 కోట్లు విడుదల చేశాం. నరేగాలో ఎక్కడ పని చేశారో గత ఐదేళ్లు చూళ్లేదు. ఆడిట్ చేయలేదు..మంచి పథకాన్ని భ్రష్టు పట్టించారు. నరేగా నిధులు ఉపయోగించుకుని గతంలో 25 వేల కి.మీ సీసీ రోడ్లు వేశాం. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకే రోజున గ్రామ సభలు పెట్టి రూ.4,500 కోట్లతో 30 వేల పనులకు ఆమోదం తెలిపాం. రాష్ట్రంలో ఏ రోడ్లు చూసినా భయంగా ఉంది. రోడ్లు మన నాగరికతకు చిహ్నం. గ్రామాల్లో రైతులు పండించే పంటలు మార్కెట్ కు తీసుకెళ్లాలన్నా రోడ్లు కావాలి. ఉన్న రోడ్లను చూసి గ్రామాల్లో ఉండాలంటే ప్రజలకు విరక్తి కలిగింది. అందుకే గుంతలు పూడ్చేందుకు రూ.860 కోట్లు కేటాయించి పనులు చేపట్టాం. రూ.75 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి...మరో రూ.30 వేల కోట్ల పనులు కూడా రానున్నాయి. రూ.72 వేల కోట్ల విలువైన రైల్వే పనులు రాష్ట్రంలో జరుగుతున్నాయి.

**కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రానికి దశదిశ..**

విభజనతో రాష్ట్రం చాలా నష్టపోయింది...గత పాలకుల నిర్వాకంతో బ్రాండ్ పోయింది....సమస్యలు కూడా వచ్చి పడ్డాయి. ఆర్థిక వ్యవస్థ, అధికార యంత్రాంగం నిర్వీర్యం అయ్యాయి. కానీ ధృఢ సంకల్పంతో రాజీపడకుండా ముందుకెళ్తూ రాష్ట్రానికి దశదిశ చూపించే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతుంది. పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానం రోజున రాష్ట్రంలో పెద్దఎత్తున నివాళులర్పిస్తాం. ఎంతోమంది అన్నార్థుల ఆకలి తీర్చిన డొక్కా సీతమ్మ పేరును మధ్యాహ్న భోజన పథకానికి పెట్టాం. సోషల్ మీడియా సైకోలను, గంజాయి ముఠాను అరికట్టడంలో రాజీపడం. ఏ ఆడబిడ్డను అవమానపరిచినా వారికి అదే చివరి రోజు అని సిఎం చంద్రబాబు హెచ్చరించారు.

## 23న బంగాళాఖాతంలో అల్పపీడనం

**విజయవాడ నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో గురువారం నాటికి ఏర్పడనున్న ఉపరితల ఆవర్తనం 23 నాటికి అల్పపీడనంగా బలపడనుంది. అది క్రమంగా వాయుగుండంగా బలపడొచ్చని భారత వాతావరణ విభాగం అంచనావేస్తోంద. ఇది తమిళనాడు, శ్రీలంక తీరాలవైపుకదిలే అవకాశ ముంది. దీని ప్రభావంతో ఈ నెల 26 తర్వాత దక్షిణ కోస్తా రాయలసీమ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. 27,28 తేదీల్లో కొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలకు కురుస్తాయని అంచనావేస్తున్నారు.

## లేని వాలంటీర్లకు వేతనాలు ఎలా?: మంత్రి డోలా

**విజయవాడ నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వాలంటీర్లకు వ్యవస్థ మనుగడలో లేదని మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధాన మిచ్చారు. వాలంటీర్లను వైకాపా ప్రభుత్వం రెన్యువల్ చేయలేదు. గత ప్రభుత్వ చర్యల వల్లే ఆ వ్యవస్థ మనుగడలో లేకుండా పోయింది. వాలంటీర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి మేం ప్రయత్నించాం కానీ లేని ఉద్యోగులకు వేతనాలు ఎలా చెల్లించాలి? వాళ్లు విధుల్లో ఉంటే కొనసాగించే వాళ్లం. 2023 ఆగస్టు నుంచి వాలంటీర్ల వ్యస్థ ఉనికిలో లేదు. వారికి సంబంధించి గత ప్రభుత్వం జీవోలు ఇవ్వలేదు. ఎన్నికల ముందు వారితో రాజీనామా చేయించారు. రాష్ట్రంలో ప్రస్తుతం వాలంటీర్లు లేరు. 2023 ఆగస్టు వరకే కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో ఉంది.



బుధవారం ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాకు భూమి పూజ నిర్వహించిన దృశ్యం

# తిరుపతి భూదేవికాంప్లెక్స్‌లో 'సిబిఐ సిట్' కార్యాలయం

**తిరుమల,నవంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదాల తయారీకి గతంలో కల్తీనెయ్యి వినియోగించారనే ఆరోపణలపై దర్యాప్తుకు నియామకమైన సిబిఐ 'సిట్'బృందం రేపు తిరుమలకు వస్తున్నట్లు సమాచారం. ఈ బృందం తాత్కాలిక కార్యాలయాన్ని, అవసరమైన సిబ్బందిని, పరికరాలను పూర్తిస్థాయిలో టిటిడి సమకూరుస్తోంది. సుప్రీం కోర్టు ఆదేశాలతో నియామకమైన ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో సిబిఐ నుండి హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, విశాఖ పట్నంలోని సిబిఐనుండి ఎస్‌పి మురళీరాంభాతో బాటు ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖనుండి గుంటూరు రేంజి డిఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, విశాఖపట్నం రేంజి డిఐజి గోపీనాథజెట్టీ, కేంద్ర ఆహారభద్రత విభాగం నుండి సలహాదారుడు డాక్టర్ సత్యేనకుమార్ ఉన్న విషయం తెలిసిందే. ఇంకా 30మంది వరకు డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది వీరికిసహాయకులుగా నియా మకంకానున్నారు. ఈబృందం తిరుమలకు చేరు కోనున్నారనేది సమాచారం. వారం, పది రోజుల పాటు ఈ బృందంలోని ప్రత్యేక అధికారులు తిరుమల, తిరుపతిలోనే ఉండి విచారణ క్షేత్రస్థాయి నుండి లడ్డూలతయారీ, విక్రయాల వరకు చేపట్టనున్నారు. పవిత్రమైన లడ్డూలను అపవిత్రం చేశారని, కల్తీనెయ్యిలో జంతువులకొవ్వు, పంది కొవ్వు, ఇతరత్రా ఆహారపదార్థాల నూనెలతో కలిపారనేది ప్రధాన ఆరోపణ. తదనంతరం టిటిడిలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన టిటిడి ఇఒ శ్యామలరావు ఈ ఘటనపై సమగ్ర విచారణ, కల్తీనెయ్యి తని ఖీలుచేయించారు. గుజరాత్‌లోని ల్యాబ్‌లో జరిపిన పరిశీలనలో కల్తీనెయ్యి వాడారనేది నిర్ధారణకు వచ్చారు. ఈ నివేదికల ఆధారంగా చర్యలకు రంగంసిద్ధంచేశారు. ఇప్పుడు పూర్తి స్థాయిలో సిబిఐ నేతృత్వంలోని టీమ్ దర్యాప్తుకు స్దిదమైంది.

## అసెంబ్లీలో రభస

>> కేసు నడుస్తోంది' అని వివరించారు. 'పాల ధర తగ్గించడం, దాణా ధర పెంపు వంటి చర్యలు రైతులకు అన్యాయం చేస్తాయి. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలి' అని అన్నారు. సభా కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన అచ్చెన్నాయుడు, అందరి సమ్మతితో స్పీకర్ ఆమోదం తెలిపారు. "విశాఖ డెయిరీ అవకతవకలపై హౌస్ కమిటీ విచారణ చేపట్టాలి' అని చెప్పారు. ఈ వివాదంపై సిఐడి జ్యుడీషియల్ విచారణలు జరుగుతాయా? లేదా హౌస్ కమిటీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచిచూడాల్సి ఉంది. ఈ అంశంపై స్పీకరు అయ్యన్నపాత్రుడు తీవ్రంగానే స్పందించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపించాలన్నారు.

## భద్రత కల్పించండి

>> సోర్సింగ్ నుండి తమను కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లుగా మార్చాలని తదితర సమస్యలను ప్రభుత్వ పెద్దలు సహృదయంతో ఆలోచించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్‌నేతలు ఎన్ పరమేష్, ఎం విజయ్ కుమార్ నాయక్, జి బ్రహ్మయ్య, యూనియన్ స్టేట్ సలహాదారులు, పలువురు గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు పాల్గొన్నారు.

## స్పీకర్ ఆగ్రహం

>> రుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు శాసనసభలో ప్రశ్న ఎదురైంది.
ఇదే సమయంలో మండలిలో గాలేరు నగరి, హంద్రీనీవా అనుసంధాన ప్రాజెక్టుపై ప్రశ్న వచ్చింది. ఒకే మంత్రికి ఉభయ సభల్లో ప్రశ్న ఎలా వేస్తారని అధికారులను స్పీకర్ ప్రశ్నించారు. దీనిపై ఆయన విస్మయం వ్యక్తం చేశారు.

# కలుషిత నీరు అనే మాట వినపడకుండా చేస్తాం

## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ నవంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రక్షిత మంచి నీరు ప్రతిఒక్కరి హక్కు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. జల జీవన్ మిషన్‌పై శాసనసభలో ప్రశ్నోత్తరాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధాన మిచ్చారు. ప్రతి ఇంటికి తాగు నీరందిస్తామని భరోసా ఇచ్చారు. జలజీవన్ మిషన్ అమలులో ఏపీ దేశానికే తలమానికంగా ఉండేలా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. కలుషిత నీరు అనే మాట వినపడకుండా చేస్తామని కిడ్నీ సమస్యలు తగ్గిస్తామని చెప్పారు. చాలా ఆర్వో ప్లాంట్లు పాడైపోయాయని సభ్యులు సభ దృష్టికి తీసుకురాగా వాటిని పునరుద్ధరిస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు.
ఫిల్టర్ బెడ్స్ నిర్దేశిత సమయంలో మార్చడం, ఇతర ప్రమాణాలను పాటించడంలో ఎక్కడా రాజీపడవద్దు. గత పాలకులు నిర్లక్ష్య పూరిత వ్యవహారాల మూలంగానే డయేరియా లాంటివి ప్రబలాయి. గ్రామీణ నీటి సరఫరా విభాగంవారు ఎప్పటికప్పుడు నిర్దేశిత కాల వ్యవధిలో నిర్వహణ పనులు చేపట్టాలి. ప్రతి ఇంటికీ రక్షిత తాగు నీరు సరఫరా అనేది కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఇందుకు నిర్మాణాత్మకంగా పనులు చేపడుతున్నాము. గత ప్రభుత్వంలో జగన్ పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆస్తుల పత్రాలపై బొమ్మలు పెట్టుకున్నారని పవన్ విమర్శించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టటం అభినందనీయమని తెలిపారు. సామాజిక మాధ్యమాల విషయంలో అసభ్యకరమైన పోస్టుల విషయంలోనూ కఠినంగా వ్యవహరించా రని అన్నారు. గత ప్రభుత్వంలో వైఎస్సార్
సీపీ కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలపైనా అసభ్యకరమైన పోస్టులు పెట్టారని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియా యాక్టివిస్టులమని చెప్పుకునే గూండాలకు గట్టి హెచ్చరిక చేసిన సీఎం, హోం మంత్రికి పవన్ ధన్యవాదాలు తెలిపారు. ఇసుక, బెల్టు దుకాణాలు ఇతర అంశాలపై సీఎం ఆశయాలను నెరవేర్చేలా మంత్రులంతా పనిచేస్తామని హామీ ఇస్తున్నామని పవన్ కల్యాణ్ అన్నారు. నిర్దేశిత సమయంలోనే రాష్ట్రవ్యాప్తంగా రక్షితమంచి నీటిని అందించేలా కార్యాచరణ చేపడతామని వెల్లడించారు. రక్షిత తాగునీటి సరఫరా కోసం గత ప్రభుత్వం కనీసం ఫిల్టర్ బెడ్లు కూడా మార్చలేదని అన్నారు.

# చంద్రబాబు దుష్ప్రచారం

>> నీ లెక్కలను కాగ్ ధృవీకరించిన తర్వాత, సభలో పెట్టిన తర్వాత కూడా.. ఈ అప్పుల గురించి, మీరు ఖరారు చేసిన వివరాల మీద మీరే ఒప్పుకోకపోతే.. ఇక అసెంబ్లీలో ఎందుకు ప్రవేశపెట్టారు?. చెప్పే అబద్ధాలకు ఒకటే బొంకు. అందుకే బొంకుల బాబు అని చంద్రబాబును ఎందుకు అనకూడదు?మీరు రూ.42 వేల కోట్లు ఎగ్గొట్టి పోయారు స్పిల్ ఓవర్ అక్కౌంట్స్ మీద కూడా అదే దుష్ప్రచారం. అవి ఏటా ఉంటాయి. ప్రతి బడ్జెట్ నుంచి, మరో బడ్జెట్‌కు స్పిల్ ఓవర్ బిల్స్ ఉంటాయి. అలా 2019లో చంద్రబాబు దిగిపోతూ మాకు పెట్టిపోయిన బిల్లులు ఏకంగా రూ.42,183 కోట్లు. బహుశా ఏ ప్రభుత్వం కూడా ఆ స్థాయిలో గిఫ్టులు ఇవ్వదు. అయినా మేము చిరునవ్వుతో చెల్లించాం.బాబు హయాంలో పరిమితికి మించి అప్పు 2014-19 మధ్య ఎఫ్ఆర్‌బిఎం పరిమితికి మించి రూ.28,457 కోట్లు ఎక్కువ అప్పు చేశారు. అది కాగ్ నివేదికలోనే ఉంది. కేంద్ర ఆర్థిక శాఖ నివేదికలో కూడా ఉంది. ఆ మేరకు మా ప్రభుత్వ హయాంలో అప్పులపై కోత పడింది. ఆ విధంగా చూస్తే.. మా హయాంలో చేసిన ఎక్కువ అప్పు కేవలం రూ.1647 కోట్లు మాత్రమే. మరి ఎవరు ఆర్థిక విధ్వంసకారుడు. ఎవరు క్రమశిక్షణతో నడిచారు అన్నది ఈ డేటా చూస్తే అర్థమవుతుంది.

**సూపర్‌సిక్స్ అమలు లేదు:**

సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయడం లేదు. దాంట్లో చాలా చిన్న అంశం గ్యాస్ సిలిండర్ పంపిణీ. అందులో పెద్దవి ఏమిటంటే.. చిన్నపిల్లలకు నీకు రూ.15 వేలు అని, వాళ్ల అమ్మ కనిపిస్తే నీకు రూ.18 వేలు అని, ఆ ఇంట్లో అత్త కనిపిస్తే నీకు రూ.48 వేలు.. సంతోషమా? ఇంట్లో పిల్లాడు కనిపిస్తే నీకు రూ.36 వేలు అని, రైతు కనబడితే నీకు రూ.20 వేలు అనేవారు. - అవన్నీ పెద్దవి. అందులో మోసం చేశారనుకుంటే.. చిన్నవైనా గ్యాస్ సిలిండర్లు. మహిళలకు ఉచిత బస్సు. సిలిండర్లపై ఒక్కొక్కరు ఒక్కోమాట. - రాష్ట్రంలో యాక్టివ్ సిలిండర్లు 1.55 కోట్లు. ఆయిల్ కంపెనీల డేటా ఇది. ఆ లెక్కన ఒక్కోటి రూ.895. ఏటా మూడు సిలిండర్లు. మొత్తం కలిపితే రూ.4200 కోట్లు. బడ్జెట్‌లో పెట్టింది రూ.895 కోట్లు. అంటే ఒక సిలిండర్ కూడా ఇవ్వరు. - ఒక సిలిండర్ ఇవ్వాలన్నా రూ.1400 కోట్లు కావాలి. కానీ ఆ కేటాయింపు లేదు. అది దారుణ మోసం అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 21-11-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
షష్ఠి సా.5.04
పుష్యమి మ.3.34
వర్జ్యం : తె.5.13-6.55
దు.ఉ.10.08-10.53, 2) మ.2.39-3.24
శుభసమయం: ఉ.7.50-8.30
సా.3.45-4.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**వృషభం:** నభలు, నమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. మిత్రుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**మిథునం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కర్కాటకం :** రాజకీయ, పారిశ్రామిక, కళారంగాలలోని వారికి ప్రభుత్వం నుండి ఆహ్వానాలు అందుతాయి.

**సింహం:** మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. స్వల్ప ధన లాభం.

**కన్య :** స్థిరాస్తి విక్రయ యత్నాలు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**తుల :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. క్రయ విక్రయాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**ధనుస్సు:** శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. రుణబాధలు తొలగుతాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మకరం:** ప్రత్యర్థుల పై పట్టు సాధిస్తారు. బంధువుల తాకిడి పెరుగును. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** కాంట్రాక్టుల కోసం శ్రమపడాలి. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం నిదానంగా సాగుతాయి.

**మీనం :** ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. జీవిత భాగస్వామి నుండి ధనలాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

21-11Pg3exHMNWJQEB.qxd:21-11Pg3exHMNWJQEB.qxd 01/01/01 9:03 AM Page 1



# తొట్టంబేడు మండలంలో ఆగని ఇసుక దందా

## - విరూపాక్షపురం నదిలో వరుస ట్రాక్టర్లు - అడ్డుకున్న మహిళలు

**తొట్టంబేడు, నవంబర్ 20 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని చంద్రగిరి కొండల్లో పుట్టి సుమారు 150 కిలో మీటర్లు పయనించి బంగాళాఖాతంలో కలుస్తుంది స్వర్ణముఖి నది. ఈ నదిలో ఇసుక బంగారు చాయ కల్గి ఉంటుంది. ఈ ఇసుకకు తమిళనాడులో మంచి డిమాండ్ ఉంది. ఈ నది పరివాహక ప్రాంతంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళూరుపేట నియోజకవర్గాలు వస్తాయి. ఈ పది 'ఇసుకాసురులకు వరంగా' సిరులు కురిపించే కామధేనువుగా మారింది. గత ఆరేళ్ళ నుంచి ఈ నదిని కొందరు అక్రమార్కులు దోచేస్తున్నారు. పగలు రేయి తేడా లేకుండా దోచేస్తున్నారు. పార్టీలతో ప్రమేయం లేకుండా ఇసుకాసురులు కొందరు అధికారుల మద్దతుతో విచ్చల విడిగా తమ వ్యాపారం సాగిస్తున్నారు. ప్రభుత్వం కట్టడి చేసినా నిబంధనలు విధించినా వారికి చట్టాలు చుట్టాలుగా మారాయి. గతంలో అక్రమార్కులు ట్రాక్టర్ ఇసుకను రూ.నాలుగు నుంచి ఐదువేలకు అమ్ముకోగా నేడు ప్రభుత్వం ఇసుకను ఉచితం చేసినప్పటికి పేదల నుంచి వ్యాపారులు దోచుకుంటున్నారు. ప్రభుత్వాధికారులకు ఏమో చట్టం చూపి నది నుంచి ఇసుకను సేకరించుకుంటూ పేదలకు అమ్ముకుంటున్నారు. అయితే ఈ ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా, అనుభవం లేని డ్రైవర్లతో మనుషుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. ఇందుకు ఉదాహరణ తొట్టంబేడు మండలంలో రాత్రి వేళ ఇసుక అక్రమ రవాణాతో ఓతండ్రి కొడుకుల ప్రాణాలు గాలిలో కలిసాయి. మండలంలోని స్వర్ణముఖి పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల నుంచి ఇసుకను తరలించుటను మహిళలు అడ్డుకుంటున్నారు. అయినా ప్రయోజనం లేకుండా పోయింది.

పరిశీలనలు, అదుపులున్నా సాగుతున్న స్మగ్లింగ్: మండలంలో ఇసుక మాఫియా విచ్చల విడిగా తమ అక్రమ వ్యాపారాలను యథేచ్ఛగా సాగించుకుంటున్నారు. ఇసుకాసురులకు అండగా



ఇసుక ట్రాక్టర్లను అడ్డుకునేందుకు వచ్చిన మహిళలు

విరూపాక్షపురం గ్రామం నుంచి అక్రమంగా ఇసుకను తరలించేందుకు పదులసంఖ్యలో ట్రాక్టర్లుతో నిండిపోయాయి. ఇటీవల పెన్నలపాడు గ్రామం నుంచి ఇసుకను తరలించే ప్రయత్నంలో ఓవ్యక్తి పంటపొలాల్లో పడి తీవ్రగాయాలకు గురైన విషయం విదితమే. ఈనేపథ్యంలో డిఎస్‌పి కూడా మండలంలోని పెన్నలపాడు ఇసుక రీచ్‌ను సంబందిత పోలీసులతో కలసి పరిశీలించారు. ఇసుకాసురులు అక్రమంగా ఇసుకను తరలించే పలు మార్గాలను పోలీసులు కనిపెట్టారు కూడా. అయినా పట్టపగలు ఇసుకను తరలిం చేస్తున్నారు. పదుల సంఖ్యలో విరూపాక్షపురంలో ఇసుకరీచ్ లేకున్నా ట్రాక్టర్ల యజమానులే దర్జాగా రోడ్డును ఏర్పాటు చేసుకుని ఇసుక మాఫియాను దోచేస్తున్నారు. పగలు ఇసుక, రాత్రి మట్టిమాఫియాను దోచుకుంటూ జేబులు దర్జాగా నింపుకుంటున్నారు. వీరికి అండగా పోలీసులు కూడా ఉన్నారన్న విమర్శలు చోటుచేసుకుంటున్నాయి. ఇసుకాసురులు ఆ గ్రామస్తులను కొంతమంది దగ్గర చేర్చుకుని వారిలో వారికే గొడవలు, సృష్టించి యదేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక పోస్తే తమ బండ్లకే పోయాలని వివాదాలు సృష్టించుకుంటూ ఎవరు రౌడీయుజం చేస్తే వారికి ఇక్కడ ఇసుక దొరుకుతుంది. ఇసుకాసురులకు అండగా విరూపాక్షపురం ఆ గ్రామంలో రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. స్మశానంలో కూడా ఇసుకను ఎంచక్కా తరలించేస్తున్నారు. తమ గ్రామంలో ఎవరైనా మృతిచెందితే మృతదేహాన్ని పూడ్చడానికి కూడా లేకుండా చేస్తున్నారు. దింపుడు కల్లాం నుంచి కూడా ఇసుకను తరలించేస్తున్నారని గొంతు చించుకుని అరుస్తున్నా గ్రామస్తుల గోడు ఎవ్వరు పట్టించుకోవడం లేదు.

ఇసుక తరలింపు కొత్తేంకాదు కానీ... సహజవనరులను దోచు కుంటున్నారు. రానున్న కాలంలో సహజ వనరులను దోచుకుంటే విపత్కర పరిస్థితులను ఎదుర్కొవాల్సి వస్తుంది. ఇకనైనా ఇసుక మాఫియాకు పోలీసులు, మైనింగ్ అధికారులు అడ్డుకట్టవేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




విలేకరుల సమావేశంలో శాసనమండలి విషయాలు వివరిస్తున్న ఎమ్మెల్సీ కళ్యాణి

# శాసనమండలిలో వలంటీర్ల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించా

## - ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

**సచివాలయం,నవంబర్ 20,ప్రభాతవార్త :** సభ సాక్షిగా మంత్రి మాట్లాడుతూ 2023లో జీవో ఎందుకు పాస్‌చేయలేదని అన్నారు. అసలు వాలంటీర్ల వ్యవస్థ ఉందా అన్నట్లు మాట్లాడారు. అలాంటప్పుడు ఎన్నికల హామీల్లో భాగంగా వాలంటీర్లకు జీతం రూ.10వేలు పెంచుతామని ఎందుకు చంద్రబాబు చెప్పారు. జూన్1 వరకు వాలంటీర్లకు వేతనాలు చెల్లించడం జరిగింది. ఎలక్షన్ కమిషన్ కూడా వాలంటీర్లకు జీతం ఇచ్చింది. ప్రభుత్వ నిర్ణయంతో 2060లక్షల మంది వాలంటీర్ల జీవితాలు రోడ్డున పడ్డాయి. విజయవాడ వరదల సమయంలో వాలంటీర్ల సేవలను ప్రభుత్వం ఏవిధంగా ఉపయోగించుకుందో తెలియదా? వరద నష్టం అంచనా విధుల్లో వార్డు వాలంటీర్లను ఉపయోగించుకోలేదా? మద్యం షాపుల్లోకూడా 15వేల మందిని ఈ ప్రభుత్వం తీసేసింది. గత ప్రభుత్వం అమలు చేసిన ఎన్నో పథకాలను ఈ ప్రభుత్వం నిలిపివేసింది. డిఎస్సీకి ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఆడబిడ్డ నిధికి బడ్జెట్లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.

# డిఎస్సీ 2024కి సంబంధించి నోట్ మ్యాప్,సిలబస్ ప్రకటించాలి

## - పిడిఎఫ్ ఎమ్మెల్సీ వేంకటేశ్వరరావు

**సచివాలయం,నవంబర్ 20,ప్రభాతవార్త :** డిఎస్సీ 2024కి సంబంధించి నోట్ మాప్ ప్రకటించి, సిలబస్ ప్రకటించాలని వయోపరిమితిని పెంచాలని, ఎస్‌జిటి పోస్టుల సంఖ్యను పెంచాలని వాయిదా తీర్మానం ఇచ్చ చదవడం జరిగింది. నాడు నేడు రెండో దశ పనులకు సంబంధించి నిధులు వెంటనే కేటాయించి విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 2018డిఎస్సీకి సంబంధించి అర్హులైన వారికి న్యాయం చేయాలని కోరారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం తిరిగి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆపో ్కస్ ద్వారా భర్తీ అయిన వైద్య సిబ్బందికి 15నెలలుగా బకాయి పడ్డ జీతాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. గౌరవ మంత్రుల దృష్టికి ఈ విషయాలను తీస్కెళ్ళగా త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. ఎంతమంది పిల్లలున్నా ఎన్నికల్లో పోటీకి అరు ్హలేనని ఒక బిల్లు తెచ్చారు. ఆ బిల్లుకు, అభ్యర్థుల వయోపరిమితి పెంచడానికి గల సంబంధం ఏంటో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

# కడప విద్యాశాఖ మాజీ ఆర్జేడి రాఘవరెడ్డి దురాగతాలపై చర్యలు

## - శాసనమండలిలో మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,నవంబర్ 20,ప్రభాతవార్త :** కడప విద్యాశాఖ మాజీ ఆర్జేడి రాఘవరెడ్డి దురాగతాలపై 45రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసి తగిన చర్యలు తీసుకుంటామని విద్య, ఐటి శాఖలమంత్ర నారా లోకేష్ పేర్కొన్నారు. రాఘవరెడ్డిపై వచ్చిన ఆరోపణలపై మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, దువ్వారపు రామారావు, బి.తిరుమల నాయుడు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. కడప విద్యాశాఖ మాజీ ఆర్జేడి రాఘవరెడ్డి అక్రమాలపై ప్రభుత్వానికి పలు ఫిర్యాదులు అందాయి. ఇప్పటికే ప్రాథమిక విచారణ పూర్తిచేయడం జరిగింది. పలు అక్రమాలు నిరా ్ధరణ అయ్యాయి. 45రోజుల్లో దర్యాప్తు పూర్తిచేసి తప్పని సరిగా క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ. ..కడప ప్రాంతీ య విద్యాశాఖ డైరెక్టర్ గా అనేక సంవత్సరాలు రాఘవరెడ్డి పనిచేశారు. విద్యాశాఖలో పనిచేసే వారు సమాజానికి మంచి విద్యా బుద్ధులు, సంస్కారం నేర్పించాల్సింది పోయి రాఘవరెడ్డి సంస్కారహీనంగా వ్యవహరించారన్నారు. ఉపాధ్యాయులను ఇష్టానుసారంగా దూషించే వారు, విద్యార్థుల ముందే టీచర్లను అవమానకరంగా మాట్లాడేవారన్నారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ అనుమతులు లేకుండానే పనులు చేయడం, ఇష్టానుసారంగా ఉపాధ్యా యుల అక్రమ బదిలీలకు పాల్పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విచారణ అధికారిగా ప్రసన్నకుమార్‌ను నియమించగా...రాఘవరెడ్డి చేసిన నేరాలు-ఘోరాలపై ఫిర్యాదు చేసేందుకు వెళ్ళినవారిపై గూండాలతో దాడి చేయించారు. కడప చిన్న చౌక్ పోలీస్టేషన్ లో కేసు కూడా నమోదు చేయడం జరిగింది.



# ఒంగోలు కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసుపై ఎసిబి దాడి

## - 50వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్

**ఒంగోలు, ప్రభాతవార్త** ఒంగోలు కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసులో డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ కేఎస్ శ్రీనివాస ప్రసాద్ లక్ష 50 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఒంగోలు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఒంగోలు కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసులో డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ కేఎసన శ్రీనివాస ప్రసాద్ పని చేస్తున్నారు. ఫిర్యాది సీహెచ్ శ్రీధర్ ట్రేడ్ కంపెనీకి నోటీసు ఇచ్చి దానిపై పిర్యాదికి పెనాల్టీ వేసినందున ఆ పెనాల్టీ లేకుండా చేయుటకు డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ లక్షా యాభై వేలు రూపాయలు లంచం డిమాండ్ చేసి సదరు లంచం తీసుకుంటుండగా ఒంగోలు ఏసీబీ డీఎస్పీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అతని వద్ద నుంచి రూ.1.50లక్షలు లంచం డబ్బులు రికవరి చేశారు. ఏసీబీ డీఎస్పీ పి.రామచంద్రరావు, ఇన్‌స్పెక్టర్ శేషు, ఎస్సైలు జేబీఎన్ ప్రసాద్, షేక్ మస్తాన్ షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 370రైళ్లకు 1000జనరల్ బోగీలు!

## - మూడుమాసాల్లో 600జనరల్ బోగీలను జతచేసిన రైల్వే..

## - రాబోయే రెండేళ్లలో మరో 10వేల జనరల్ బోగీలు..



అత్యాదునిక యాంత్రిక పరిజ్ఞానంతో రూపొందించిన రైల్వే జనరల్ బోగీ దృశ్యాలు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 20,ప్రభాతవార్త** సామాన్యులకు రైలు ప్రయాణం పట్ల పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ అందుకనుగుణంగా సౌకర్యాలను కూడా విస్తరిస్తోంది. గత మూడు నెలల్లో రైల్వే శాఖ పలు రైళ్లకు అదనంగా మరో 600కొత్త బోగీలను సాధారణ రైలు సర్వీసులకు జత చేయనుంది. ఈ నెలాఖరు నాటికి దాదాపు వేయి జనరల్ బోగీలను 370సాధారణ రైళ్లకు జనరల్ బోగీలను జతపరచనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ అధునాతన జనరల్ కేటగిరీ బోగీలను అమర్చడం ద్వారా రోజుకు సుమారు లక్ష మంది ప్రయాణికులు ప్రయోజనం పొందుతున్నట్లు రైల్వే బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్‌కుమార్ తెలిపారు. రైల్వేలు అత్యంత ప్రాధాన్యాంశాల్లో సాదారణ తరగతి ప్రయాణికుల అంశం ఒకటని ఈ వర్గానికి చెందిన ప్రయాణికులకు ఉన్నత సౌకర్యాలు కల్పించేందుకు రైల్వేలు వివిధ మార్గాల్లో పనిచేస్తున్నాయన్నారు. ఈ దిశగా ఇప్పటికే 370సాధారణ రైళ్లను మొత్తం 1000కొత్త జనరల్ బోగీలు జత చేసామని దీంతో ప్రతిరోజు వేలాదిమంది ప్రయాణికులు లబ్ది పొందనున్నారు. ఈ బోగీలను జతచేయడం ద్వారా ప్రతిరోజు సుమారు లక్ష మంది అదనపు ప్రయాణికులు రైలు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆయన చెప్పారు. సాధారణ తరగతి ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త జనరల్ సర్వీసు బోగీల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నట్లు తెలిపారు. రానున్న రెండేళ్లలో ఈ తరహా జనరల్ బోగీలు మరో 10వేలకు పైగా రైల్వేలో అందుబాటులో రానున్నాయన్నారు. వీటిలో ఆరువేలకు పైగా జీ.ఎస్.బోగీలు కాగా, మిగిలినవి స్లీపర్ బోగీలు, ఇంత భారీ సంఖ్యలో నాన్ ఏసి బోగీలను జతచేయడం ద్వారా ప్రతిరోజు దాదాపు 8లక్షల మంది సామాన్యులు జనరల్ క్లాస్ ప్రయాణిస్తారు. కొత్తగా నిర్మితమౌతున్న జిఎస్ క్లాస్ బోగీలన్నీ అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్.ఎచ్.బి సాంకేతిక కలిగి ఉంటాయి. ప్రయాణాన్ని సౌకర్యవంతంగా, సురక్షితంగా ఉండటమే కాకుండ వేగవంతంగా చేయడంలో కూడా ఇది సహాయ పడుతాయి. సాంప్రదాయ ఐ.సిఎఫ్, రైలు బోగీలతో పోలిస్తే ఈ ఎల్.ఎచ్.బి బోగీలు తేలికగా ధృడంగా ఉంటాయి.

# అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

## - రూ.2.5 లక్షల విలువైన 53 గ్రాముల బంగారు నగలు, రూ.5 లక్షల విలువైన కారు, 2 స్కూటర్లు స్వాధీనం

## - నలుగురు అంతర్‌రాష్ట్ర దొంగలు అరెస్టు - ఎస్పీ మణికంఠ చందోలు



**చిత్తూరు, నవంబర్ 20 ప్రభాతవార్త:** ఐరాల, పూతలపట్టు మండలాల్లో ఈ ఏడాది అక్టోబర్ 26న జరిగిన వరుస చైన్ స్నాచింగ్ దొంగతనాలతో పోలీసులు తీగ లాగితే డొంక కదలినట్లు వీటి వెనుక అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా గుట్టు రట్టయ్యింది. చిత్తూరు క్రైమ్ పోలీసులు, పూతలపట్టు పోలీసులు బుధవారం నలుగురు అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా సభ్యులను అరెస్టు చేసి వారి నుండి 2.5 లక్షల విలువైన 53 గ్రాముల బంగారు అభరణాలు, 5 లక్షల రూపాయల విలువైన ఒక కారు, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. చిత్తూరు పోలీసు గెస్ట్‌హౌస్‌లో బుధవారం ఎస్పీ మణికంఠ చందోలు ఈ అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా పాల్పడిన దొంగతనాలు, దోపిడిల వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఈ కేసులో కర్నాటక రాష్ట్రం రామనగర్ జిల్లా, కనకపుర తాలుకా, ముల్లహళ్ళికి చెందిన ముల్లహళ్ళి శివకుమార్(35), అబ్బు అలియాస్ వరశురావ్ఃు(16), బెంగళూరు కనకపుర మొయిన్‌రోడ్డు, బన శంకరికి చెందిన బి.కుమార్(19)లను అరెస్టు చేసి రిమాం డ్‌కు తరలిం చినట్లు ఎస్పీ వెల్లడించారు. బెంగళూరు జెపి నగర్‌కు చెందిన సయ్యద్ రెహాన్(19), పూతలపట్టు, ఐరాల పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస చైన్ స్నాచింగ్‌లు జరుగుడంతో ఈ కేసులను చేధించడానికి చిత్తూరు డిఎస్పీ సాయినాథ్ పర్యవేక్షణలో ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ ఆరు ప్రత్యేక బృందాలు కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని పలు పోలీస్ స్టేషన్లకు వెళ్ళి పాత నేరస్తుల సమాచారం సేకరించి అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను గుర్తించినట్లు వెల్లడించారు. ఈ మేరకు పోలీసులకు వచ్చిన పక్కా సమాచారం మేరకు మంగళవారం బెంగళూరు-తిరుపతి రహదారిలో జగమర్ల క్రాస్ వద్ద పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుండి ఒక షిఫ్ట్ మారుతి కారు, ఒక పల్సర్ మోటర్ సైకిల్, ఒక కెటిఎం డ్యుక్ మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పూతలపట్టు మండలంలోని కిచ్చన్నగారిపల్లి గ్రామం వద్ద అక్టోబర్ 26వ తేదీ సాయంత్రం 3 గంటలకు బెంగళూరు-తిరుపతి హైవే సర్వీసురోడ్డులోని ఆనందభవన్ హోటల్ సమీపంలో నిందితులు మారుతి కారు, కెటిఎం డ్యుక్ మోటర్ సైకిల్‌పై వచ్చి పొలాలపై వెళ్తున్న ఓ మహిళ మెడలోని 64 గ్రాముల బంగారు గొలుసును లాక్కొని తిరుపతి వైపు వాహనాల్లో పారిపోయారన్నారు. అదే రోజు పూతలపట్టు మండలం చిత్తూరు-కడప హైవే రోడ్డులో తేనేపల్లి ట్యాంక్ సమీపంలో ఓ తల్లి కుమారుడు స్కూటర్‌లో వెళ్తుండగా నిందితులు మారుతి కారు, కెటిఎం డ్యూక్ మోటర్ సైకిల్‌పై వచ్చి మహిళ మెడలోని బంగారు గొలుసు లాక్కొని వెళ్ళడానికి ప్రయత్నించారు. ఈ ఘటనలో మహిళ ద్విచక్రవాహనం నుండి కిందపడి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిందన్నారు.

అలాగే అదే రోజు ఐరాల మండలం గుండ్లపల్లి గ్రామంలో జి.గొల్లపల్లి బస్టాప్ వద్ద బస్సు కోసం వేచి చూస్తున్న ఒక మహిళ మెడలో 33 గ్రాముల బంగారు గొలుసును నిందితులు లాక్కొని పారిపోయా రన్నారు. ఈ మూడు ఘటనల్లోను నిందితులు మారుతి కారు, కెటిఎం బైక్‌ను ఉపయో గించడం, జాతీయ రహదారుల్లోనే మహిళలపై ఘటనలు జరుగడంతో పోలీసులు ఈ కేసులను సీరియస్‌గా తీసుకుని విచారణ చేయడం ప్రారంభించారన్నారు.

# తిరుమల సమాచారం

## రాజకీయ ప్రసంగాలు నిషేధించడం శుభపరిణామం

### - దేవాలయాలలో అన్యమతస్తులు ఉండటం మంచిది కాదు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**తిరుమల,నవంబర్ 20ప్రభాత వార్త ప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి మంచి నిర్ణయాలు తీసుకుందని, తిరుమలలో రాజకీయాల ప్రసంగంచేయడం నిషేధించడం శుభ పరిణామమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అన్యమతస్తులు హిందూ ఆలయాలలో పనిచేయడం, ఉద్యోగులుగా ఉండటం మంచిది కాదన్నారు. తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రమని, పర్యాటక కేంద్రం కాదని మంత్రి స్పష్టం చేశారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, సేవలందించేందుకు టిటిడి నూతన బోర్డు మంచి నిర్ణయాలు తీసుకునే దిశగా ఆలోచన చేయడం మంచిదన్నారు. బుధవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. కేంద్రమంత్రి వెంట టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు.

## శ్రీరామచంద్రమూర్తి ఉత్సవమూర్తికి అంగుళీ సంధాన సంప్రోక్షణం



**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల పేరుచెబితేనే ఏడు కొండల వేంకటేశ్వర స్వామి మూల విరాట్టుతో బాటు ఉత్సవ మూర్తులు శ్రీదేవి భూదేవి సమేత మల యప్ప స్వామి భక్తులకు గుర్తుకు వస్తారు. తిరుమల ఆలయంలో ఉత్సవ మూర్తులుగా పంచ బేరాలు విగ్రహాలు ఉన్నాయి. ఇందులో శ్రీరామచంద్రమూర్తి ఉత్సవమూర్తి విగ్రహం ఒకటి. ఈ శ్రీరామచంద్రమూర్తి ఉత్సవ విగ్రహానికి సంబంధించి ఎడమచేయి మధ్యవేలిభాగంలో చిన్నపాటి భిన్నం 2021వ సంవత్సరంలోఏర్పడినట్లు అర్చకులు గుర్తించారు. అప్పట్లోనే ఈ వ్రేలుకు బంగారు కవచాన్ని తొడిగి సవరించారు. ఇప్పుడు ఆగమసలహాదారులు, అర్చకులతో కమిటీ ఇటీవల బ్రహ్మోత్సవాల సమయంలో ప్రస్తుత అధికారుల దృష్టికి తీసుకువచ్చింది. విగ్రహానికి సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని అదికారులు కోరారు. ఈ కమిటీ నిర్ణయించిన మేరకు శ్రీరామచంద్రమూర్తి ఉత్సవవిగ్రహానికి చిన్నపాటి భిన్నాలను ఆగమోక్తంగా సవరించేందుకు మంగళవారం, బుధవారం రెండురోజులు స్వామివారి ఎడమచేయి అంగుళీ సంధాన సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంపంగిప్రాకారంలో జరిగిన క్రతువుల్లో వైఖానస ఆగమోక్తంగా శాస్త్ర ప్రకారం కళాపకర్షణ, బింబవాస్తు, మహాశాంతి తిరుమంజనం, శయనాదివాసం పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం ప్రత్యేక హోమం నిర్వహించి పూర్ణాహుతి, కళావాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ మూర్తిలో ఉన్న చిన్నపాటి భిన్నాన్ని శాస్త్రోక్తంగా సవరించారు. తిరుమల జీయర్ స్వాముల సమక్షంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య తిరుమల ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కృష్ణశేషాచలదీక్షితులు, గోవిందరాజదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సాయంత్రం పునర్వసు నక్షత్రం పురస్కరించుకుని సహస్రదీపాలంకార సేవలో సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తి ఊరేగి భక్తులను కటాక్షించారు. సాదారణంగా మహాసంప్రోక్షణ కార్యక్రమం సమయంలో ఇలాంటి చిన్నచిన్న లోపాలు సరిదిద్దుతారు. 2018లో ఆలయంలో మహాసంప్రోక్షణ జరిగింది. మళ్ళీ 203వ సంవత్సరంలో జరగనుంది. ఈ కారణంగా ఐదు సంవత్సరాలకుపైగా సమయం ఉన్న కారణంగా అధికారులు, జీయర్ స్వాములు, ఆగమసలహాదారులు కమిటీ ఈ నిర్ణయంతో కార్యక్రమం చేపట్టారు.

## పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్

### - అన్నప్రసాద విరాళాలకు 'కియోస్క్'



**తిరుమల,నవంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం కార్యకలాపాల్లో భక్తులకు సౌలభ్యంగా నగదు లావాదేవీలకు బదులు డిజిటలైజేషన్ చేయడంలో భాగంగా అన్నప్రసాద విరాళాలకు "కియోస్క్"యంత్రం అందుబాటులో తెచ్చారు. ఈ యంత్రం ద్వారా కూడా దాతలైన భక్తులు తమ విరాళాలను ఒకరూపాయి నుండి 99,999 రూపాయల వరకు తమకు తోచిన మొత్తాన్ని కియోస్క్‌మిషన్‌లోని "క్యూఆర్ కోడ్‌ను "స్కాన్ చేసి యూపిఐ ద్వారా విరాళం ఇచ్చే అవకాశం కలిగింది. ఈ కియోస్క్ యంత్రాన్ని బుధవారం మధ్యాహ్నం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రారంభించారు. ఈ మిషన్ కెనరాబ్యాంకు టిటిడికి విరాళంగా అందించింది. టిటిడిని పూర్తిగా డిజిటలైజేషన్ చేయడంలో భాగంగా ఈ మిషన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అదనపు ఇఒ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కియోస్క్ యంత్రాలను ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపారు. ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు దాతలు విరివిగా విరాళాలిస్తున్న విషయం తెలిసిందే. కాగా సామాన్యభక్తులకు సౌలభ్యంగా తమకు వీలైనంత నగదు డిజిటలైజేషన్ ద్వారా విరాళం ఇచ్చే సదుపాయం కల్పించామని అదనపు ఇఒ చౌదరి చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒ రాజేంద్ర, కెనరా బ్యాంకు డిజిఎం రవీంద్ర అగర్వాల్, ఏజిఎం నాగరాజు, తిరుమల శాఖ మేనేజర్ రాఘవన్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# లోకాయుక్త, వక్ఫ్‌బోర్డు, హెచ్‌ఆర్సీ కార్యాలయాలను కర్నూలు నుంచి తరలించడం సరికాదు

## - ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి



**సచివాలయం,నవంబర్ 20,ప్రభాతవార్త :** శాసన మండలి సభ్యులు ఎం.వి.రామచంద్రారెడ్డి, టి.కల్పలతా రెడ్డి లు మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణలో కొత్త సంస్థలను తీసుకురావాలని గానీ ఉన్న సంస్థలు తీసుకుపోవడం కరెక్టు కాదన్నారు. హెల్త్ పై వాయిదా తీర్మానం ఇస్తే తర్వాత చర్చిస్తామని చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ మంచిది, 17మెడికల్ కళాశాల నిర్మాణంతో ఎన్నో ఉ వ యో గా లు ఉన్నాయి. కరోనా టైమ్‌లో వాలంటీర్లు అద్భు తంగా పని చేశారు. మిగిలిన కాంట్రాక్ట్ ఉద్యోగులను కూడా ఈ ప్రభుత్వం

వార్త

మానవాళిని నాశనం చేసే మహా ప్రళయం యుద్ధం, అది మతాన్ని, రాజ్యాన్ని, కుటుంబాలను నాశనం చేస్తుంది. అంతకంటే ఏ కీడయినా మేలే!

-మార్టిన్ లూథర్

# ఈ మోసాలు ఇంకెన్నాళ్లు?

కుల,మత, వర్గాలు, లింగ భేదాలు లేకుండా అందరికి సమానంగా వర్తించేవిధంగా శాసనాలతో మన పెద్దలు రాజ్యాంగాన్ని రూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని మన రాజ్యాంగ నిర్మాతలు భావించారు. కానీ అవి అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో, లేక దక్షిణల ప్రలోభాల్లోపడి చట్టాలను తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా కొందరుకరుడు కట్టిన నేరస్తులు చట్టంనుంచి తప్పించుకోగలుగుతున్నారు. అన్నింటికంటే మించి ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులుఎలాంటి ఇబ్బందులు లేకుండా బయటపడగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలను కోర్టుముందు నిలబెట్టి రుజువు చేయడంలో సంబంధిత అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా జరగకపోతే, మరికొన్ని సందర్భాల్లో ఆశ్చర్యకరంగా అధికారులే కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారుచేస్తున్నారు. ఇంకొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టులముందుకు రుజువులకు సర్వం సిద్ధం చేసినప్పుడు పాలకులే ఏకంగా మోకాలొడ్డుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిరాశనిస్పృహ పెంచుతున్నది. దీనికితోడు ఏనాడో తయారు చేసిన చట్టాలు, నిబంధనల్లో ఉన్న లొసుగులను నేరస్తులు ఉపయోగించుకోగలుగుతున్నారు. అందుకే ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసిని, ఐపిసిని మార్చాలనే పోలీసుల వాదన కూడా సమంజసమే. కానీ ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా త్రికరణశుద్ధిగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేద అని తేడా లేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలుపోలీసు స్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. కిందిస్థాయిలో పోలీసుల ప్రవర్తనలో మార్పులు తీసుకురావాలని గత రెండు,మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కొంత మేరకు ఫలితం కన్పిస్తున్నా ఆశించిన స్థాయిలో జరగలేదనే చెప్పొచ్చు. ఇందుకు కిందిస్థాయిలో అధికారులను నిందించేకంటే ఉన్నతస్థాయిలో ఉన్న అధికారుల్లోకొందరు రాజకీయ నాయకుల ఒత్తిడులకు తలొగ్గడం వల్లనే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయనే ఆరోపణలను తోసిపుచ్చలేం. అందుకే అధికశాతం కేసులు న్యాయస్థానాల్లో వీగిపోవడానికి ఇలాంటి కారణాలు ఎన్నో ఉన్నాయి. ఫలితంగా నేరస్తుల్లో భయభక్తులు రానురాను తగ్గిపోతున్నాయి. దేశంలో తెలుగురాష్ట్రాల్లో అనేక బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి లక్షలాది కుటుంబాల కష్టార్జితాన్ని కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం పాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి ఎందరో ఆత్మహత్యలుకూడా చేసుకున్నారు. ఇలాంటి ఆత్మహత్యలు ఇటీవల కాలంలో పెరిగిపోవడం ఆందోళన కలిగించేఅంశం. తెలుగు రాష్ట్రాల్లోనే గత దశాబ్దకాలంలో ఇరవైఐదు వేలకోట్ల రూపాయలకు పైగా ప్రజలను మోసంచేసి దోచుకున్నట్లు అధికారవర్గాలే వెల్లడిస్తున్నాయి. ఇందులో రికవరీ ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపై కూడా నిర్దిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. మరొకపక్క మోసపోయినవారుబాధితుల సంఘాలంటూ ఏర్పడిధర్నాలు, రాస్తారోకోలు, తదితర ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో కొందరు డబ్బు తిరిగిరాదనే నిరాశ నిస్పృహలతో బలవన్మరణాలకు కూడా పాల్పడుతున్నారు. తాజాగా తెలుగు రాష్ట్రాల్లోనే కాదు పొరుగునున్న తమిళనాడు, కర్ణాటకరాష్ట్రాల్లో గాడిద పాలతో సరికొత్త మోసానికి తెగించారు. వందలాది రైతులవద్ద నుంచి గాడిదల పేరుతో భారీఎత్తున డబ్బులు వసూలు చేశారు. గాడిదపాలు లీటరుకు పదహారువందల రూపాయల చొప్పున చెల్లిస్తామని ఒప్పందం చేసుకొని కొన్ని నెలలపాటు ఆ మేరకు చెల్లించారు. దీంతో ఒకరిని చూసి ఒకరు పోటీపడి గాడిదలను వారివద్దనే కొనుగోలు చేసి పాల విక్రయాలకు సిద్ధమయ్యారు. గత నెల రోజులుగా డబ్బులు ఇవ్వకపోవడం, చెక్కులిచ్చినా బౌన్స్ కావడంతో అనుమానం వచ్చి కొందరు రైతులు నిర్వహకులను నిలదీశారు. దీంతో తమ దగా బయటపడుతుందని నలుగురు నిర్వాహకులు అదృశ్యమయ్యారు. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పెద్దగా పట్టించుకోవడం లేదని బాధితులు హైద రాబాద్‌లో విలేకరుల సమావేశం పెట్టి వాపోయారు. దాదాపు వంద కోట్ల రూపాయలకుపైగా తమను ఈ గాడిదపాలు పేరుతో దగా చేశారని బోరుమంటున్నారు. ఇక ఉద్యోగాలు ఇప్పిస్తామని, నిరుద్యోగులను దగాచేసే కంపెనీలు ఎప్పటికప్పుడు పుట్టుకువస్తున్నాయి. వారివద్దనుండి డిపాజిట్ పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసుకోవడం, మూడు,నాలుగు నెలల పాటు జీతాలు ఇచ్చి ఆ తర్వాత బోర్డు తిప్పేస్తున్నారు. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన ఈ మోసగాళ్లల్లో రోజురోజుకు పెరుగుతున్నది. అందుకే ఒకరిని చూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసంచేస్తున్నారు. ఇక రియల్‌ఎస్టేట్ వ్యాపారంలో మోసంచేస్తున్న వారెందరో ఉన్నారు. ఒకే ప్లాట్‌ను ఇద్దరు, లేదా ముగ్గురికి అమ్ముతున్నారు. ఈ మోసాలు నిరాటంకంగా జరుగుతున్నాయి. వీటికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరంఉంది. ఏమైనా చట్టం అందరికి సమానమేనన్న మాటలు చెప్పడంకాదు. ఆచరణలోచూపాలి. అప్పుడే పాలకులు చెప్పే మాటలకు అర్థం పరమార్థం ఉంటుంది.

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.



లాస్కీ

నోరు తెరిచి శుంఠగా నిర్ధారించబడే కన్నా, నోరు మూసుకొని ఇతను శుంఠనేమో అన్న భావన ఇతరులకు కలిగించడం కొన్ని సమయాలలో మిన్న.



జేమ్స్ సింక్లేర్

# ఆదరణ కొరవడి అంతరించిపోతున్న భాషలు

**యునెస్కో ప్రకారం,భారతదేశంలోని 197భాషలు అంతరించిపోయే దశలో ఉన్నాయి. వాటిలో 81 ప్రమాదపుటంచున ఉండగా,111ఖచ్చితంగా అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయి. ఐదు ఇప్పటికే అంతరించిపోయాయి.ఒక భాష 10,000 కంటే తక్కువ మంది మాట్లాడినట్లయితే ఆ భాషను అంతరించిపోయే ప్రమాదం" ఉన్నభాషగా పరిగణిస్తుంది యునెస్కో. భారత దేశంలో 100కంటే ఎక్కువభాషలు ఈ కోవకు చెందడం గమనార్హం. భారత ప్రభుత్వం అస్సామీస్, బెంగాలీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒరియా, పాలి, ప్రాకృత్, సంస్కృతం, తమిళం తెలుగును సాంప్రదాయ భాషలుగా గుర్తించింది. ఇవి వాటి సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యత ఆధునిక భాషలు,సాహిత్యంపై వాటిప్రభావం కోసం అధ్యయనం చేయబడతాయి.**



యేచన్ చంద్రశేఖర్

భావ వ్యక్తీకరణకు మూలం భాష. భాషలేవీ మనుగడలో లేని ఆది మానవుల కాలంలో, వారు సౌంజ్ఞలు చేయడం, అగ్ని, పొగ రాజేయడం, తప్పెట్లపై దరువు వేయడం, నోటితో ధ్వనులు చేసి తమ ఆలోచనలు, భావాలను వ్యక్తపరిచేవారని అధ్యయనకారుల అభిప్రాయం. ప్రపంచంలో ఏర్పడిన మొట్టమొదటి భాషకు సంబంధించి ఖచ్చితమైన ఋజువులేవీ అందుబాటులో లేనప్పటికీ 50,000 నుండి 200,000 సం॥క్రితం భాష అభివృద్ధి చెంది ఉండవచ్చని నిపుణుల అభిప్రాయం. చరిత్రలో, వివిధ నాగరికతలు తమసొంత భాషలను అభివృద్ధి చేసుకున్న విషయం మనకు తెలిసిందే. కొన్ని దేశాలలో ఏకైక ఆధిపత్య భాష ఉండగా, మరికొన్ని అనేక భాషలకు నిలయంగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉనికిలో ఉన్న,ఉనికి కోల్పోయిన భాషలపై విస్తృత పరిశోధనలు చేస్తున్న అమెరికాకు చెందిన ఎథ్నోలాగ్ సంస్థ పరిశోధకుల ప్రకారం, ఫిబ్రవరి 2024 నాటికి ప్రపంచవ్యాప్తంగా ప్రజలు సుమారు 7,139 భాషలు మాట్లాడుతున్నప్పటికీ నానాటికీ వాటి సంఖ్య తగ్గుముఖం పడుతుండటంతో పాటు కొన్నిభాషలుపూర్తిగా అంతరించిపోయే పరిస్థితులు ఏర్పడడంపై భాషాప్రేమికులు సర్వత్రా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడైతే ప్రజలు తమ మాతృభాష పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తరువాతి తరాలకు బోధించడంలో అలసత్వం వహిస్తారో, అది తప్పనిసరిగా ఆ భాష అంతరించిపోవడానికి కారణమవుతుంది. 26 ఏప్రిల్ 2023 నాటికి సవరించబడిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం అధ్యయనం ప్రకారం పసిఫిక్ మహాసముద్రంలోని ఒకచిన్న ద్వీపంలోగల పపువా న్యూగినియా 850కి పైగా భాషలకు నిలయంగా ఉంటూ ప్రపంచంలోని అత్యధిక భాషలు గల దేశాల జాబితాలో మొదటి స్థానం ఆక్రమించుకుంది. ఈ దేశానికే పరిమితమైన అత్యధిక భాషలను ప్రస్తుతం కేవలం కొన్ని వందలు లేదా వేలమంది మాత్రమే మాట్లాడతారు. 17వేల ద్వీపాలతో ప్రపంచంలోనే అతిపెద్ద ద్వీపసమూహం ఇండోనేషియా. అధికారిక భాష బహాసా ఇండోనేషియా, జావానీస్,సుండానీస్‌తో పాటు 700కంటే ఎక్కువ భాషలతో 270 మిలియన్లకు పైగా జనాభా గల ఈ చిన్న దేశం రెండవ స్థానంలో ఉంది. 200 మిలియన్లకు పైగా జనాభాతో ఆఫ్రికా ఖండంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఉన్న నైజీరియా 500కంటే ఎక్కువ భాషలతో మూడవ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యధికులు మాట్లాడే భాషలు హౌసా,యోరుబా, ఇగ్బో. దాదాపు 1.42 మిలియన్ల జనాభాతో ఇటీవల చైనాను వెనక్కు నెట్టి ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం స్థానాన్ని కైవసం చేసుకున్న భారతదేశం 450 పైగాభాషలతో నాల్గవ స్థానంలో ఉంది. విభిన్న జాతులు, సంస్కృతులు,ఆచారవ్యవహారాలకు ఆలవాలమైన భారతదేశంలో జాతీయ అధికారిక భాషలుగా హిందీ,ఇంగ్లీష్ కొనసాగుతుండగా అత్యధికులు మాట్లాడే భాషలు హిందీ, బెంగాలీ,తెలుగు. హిందీ,బెంగాలీ భాషీయులు మాతృభాషకు ప్రాధాన్యతనిస్తూ మమకారం చాటుకుంటున్నప్పటికీ, తెలుగు వారు అత్యధికులు మాతృభాష పట్ల నిర్లిప్త వైఖరి ప్రదర్శిస్తూ తెలుగు భాషా ప్రాభవం క్షీణతకు కారణమవడం దురదృష్టకరం. ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా పిలవబడే అమెరికా, 364భాషలతో ఐదవ స్థానంలో ఉంది. యుఎస్ సెన్సస్ బ్యూరో ప్రకారం, అమెరికాలో అధిక సంఖ్యాకులు (239 మిలియన్లు) మాట్లాడే ఇంగ్లీష్ కాకుండా విస్తృతంగా మాట్లాడే ఇతర భాషలలో స్పానిష్, చైనీస్, తగలోగ్, వియత్నామీస్,అరబిక్ ఉన్నాయి. వీటితోపాటు నవాజో,యుపిక్, డకోటా, అపాచీ, కెరెస్,చెరోకీ వంటి స్థానిక ఉత్తరఅమెరికా భాషలను కూడా కొందరు మాట్లాడతారు. ఆ తరువాతఆరవ




స్థానంలో ఉన్న ఆస్ట్రేలియా, జాతీయ భాష ఇంగ్లీష్ అయినప్పటికీ అక్కడిప్రజలు అనేక దేశీయభాషలతో సహాదాదాపు 320 భాషలను మాట్లాడతారు. 2021 జనాభా లెక్కల ప్రకారం 72శాతం ప్రజలు ఇంట్లో ఇంగ్లీష్ మాత్రమే మాట్లాడతారు. ఆసియా ఖండంలోని శక్తివంతమైన దేశాలలో ఒకటైన చైనా 308 భాషలతో ఏడవ స్థానంలో ఉంది. స్థానికులతో పాటు అనేక జాతుల సమూహాలతో కూడిన మెక్సికో దాదాపు 304 భాషలతో ఎనిమిదవ స్థానంలోఉంది. దేశంలోని అత్యధికులు జాతీయ పాఠశాలల్లో బోధనా భాష అయిన స్పానిష్ మాట్లాడతారు. మధ్య ఆఫ్రికాలోగల కామెరూన్ 281కిపైగా భాషలతో వైవిధ్యమైన భాషల పరంగా తొమ్మిదవ స్థానంలో ఉంది. 240 భాషలతో వైవిధ్యమైన భాషలు గల దేశాల జాబితాలో బ్రెజిల్ పదవ స్థానంలో ఉంది. ఇక్కడ పోర్చుగీస్ అధికారిక భాష అయినప్పటికీ, అనేక స్థానిక భాషలు అభివృద్ధి చెందుతూ సాంస్కృతిక ప్రాభవానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయి. ఎథ్నోలాగ్ ప్రకారం, స్థానిక,మాతృభాషేతరులతో సహా ప్రపంచంలో అత్యధికంగా 1456 మిలియన్ల మంది ఇంగ్లీష్ మాట్లాడతారు. మధ్యయుగంలో ఇంగ్లాండ్‌లో ఉద్భవించి వ్యాపారం,పర్యాటక, సాంకేతిక, వైద్య,రంగం ఏదైనాకానీ అంతర్జాతీయ భాషగా పరిగణించబడుతున్న ఈ భాష ఇప్పుడు 67 దేశాలలో అధికారిక భాషగా కొనసాగుతోంది. 610 మిలియన్ల మంది మాట్లాడే హిందీ భారతదేశంలోని 22 అధికారిక భాషలలో ఒకటి. ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాలతో పాటు నేపాల్ జనాభాలో నాలుగింట ఒక వంతు మంది హిందీ మాట్లాడతారు. మొత్తం 559మిలియన్ల మందిని కాకుండా స్థానికంగా మాట్లాడేవారి సంఖ్యాపరంగాచూస్తే ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మాట్లాడే రెండవది, ఇంటర్నెట్‌లో ఎక్కువగా ఉపయోగించే మూడవ భాష స్పానిష్. స్పెయిన్ వలసరాజ్యాల విస్తరణ కారణంగా అమెరికా, ఆఫ్రికా, ఆసియాలకు విస్తరించడంతో ఈ భాషను ప్రపంచంలోని 21దేశాలలో మాట్లాడుతున్నారు. అంతేకాదు, ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో స్పానిష్ మాట్లాడే రెండవ దేశం అమెరికా! వలసరాజ్యాల విస్తరణతో ఫ్రెంచ్ కూడా నేడు ప్రపంచవ్యాప్తంగా 29 దేశాలలో 310 మిలియన్ల మంది ద్వారా మాట్లాడబడుతోంది. ఇది యునైటెడ్ నేషన్స్,యూరోపియన్ యూనియన్,యునెస్కో, హూ, న్యాటో మరిన్ని సంస్థల అధికారిక భాష లలో ఒకటి. బంగ్లాదేశ్ అధికారిక భాష బెంగాలీ. 273 మిలియన్ల మంది మాట్లాడే బెంగాలీ భాష, భారతదేశం, బర్మాలోని కొన్ని ప్రాంతాలలోకూడా మాట్లాడబడుతుంది. భూ భాగం ప్రకారం ప్రపంచంలోనే అతిపెద్ద దేశమైన రష్యారష్యన్‌భాష ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా మాట్లాడే భాషలలో ఒకటి. రష్యన్ కేవలం నాలుగు దేశాల అధికారిక భాష అయినప్పటికీ, ఇది 19దేశాలలో 255మిలియన్ల మంది ద్వారా విస్తృతంగా మాట్లాడబడుతుంది. పాకిస్థాన్‌లోని రెండు అధికారిక భాషలలో ఒకటైన ఉర్దూను భారతదేశంలోని కొన్ని ప్రాంతాలతో సహాప్రపంచవ్యాప్తంగా 232మిలియన్ల మంది మాట్లాడుతున్నారు. యునెస్కో ప్రకారం,భారతదేశంలోని 197భాషలు అంతరించిపోయే దశలోఉన్నాయి. వాటిలో 81 ప్రమాదపుటంచున ఉండగా,111ఖచ్చితంగా అంతరించిపోయే ప్రమాదంలోఉన్నాయి. ఐదు ఇప్పటికే అంతరించిపోయాయి. ఒక భాష 10,000 కంటే తక్కువ మంది మాట్లాడినట్లయితే ఆ భాషను అంతరించిపోయే ప్రమాదం" ఉన్నభాషగా పరిగణిస్తుంది యునెస్కో. భారతదేశంలో 100కంటే ఎక్కువభాషలు ఈ కోవకు చెందడం గమనార్హం. భారత ప్రభుత్వం అస్సామీస్, బెంగాలీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒరియా, పాలి, ప్రాకృత్,సంస్కృతం,తమిళం తెలుగును సాంప్రదాయ భాషలుగా గుర్తించింది. ఇవి వాటి సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యత ఆధునిక భాషలు, సాహిత్యంపై వాటిప్రభావం కోసం అధ్యయనం చేయబడతాయి. 2015లో సాహిత్య అకాడమీ వార్షిక సాహిత్య ఉత్సవంలో జరిగిన సమావేశంలో భారతదేశంలో లిపి ఉన్న భాషల కంటే లిపి లేని భాషలు ఎక్కువగా ఉన్నాయని, ఈ భాషలు అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయని కనుగొన్నారు. ●

# 'మరో నిశ్శబ్ద విపత్తు' ప్రమాదంలో జీవకోటి

బి. మధుపాళి

ప్రపంచ ఆంటీమైక్రోబియల్ నిరోధకత అవగాహన వారం" సందర్భంగా) అతి ప్రధానమైన 10 ప్రజారోగ్య సమస్యల్లో ఆంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్)" లేదా ఆంటీమైక్రోబియల్ నిరోధకత"ను ఒకటిగా గుర్తించడంతో 2005 నుంచి ఐరాస ప్రతి ఏటా 1824 నవంబర్ రోజుల్లో వరల్డ్ ఆంటీమైక్రోబియల్ అవేర్‌నెస్ వీక్ లేదా ప్రపంచ ఆంటీమైక్రోబియల్ అవగాహన వారం" పాటించుట ఆనవాయితీగా మారింది. బాక్టీరియా, వైరస్, ఫంగీ, పరాన్నజీవులు లాంటి సూక్ష్మజీవులు కలిగించే సాంక్రమిక వ్యాధులను త్వరగా, సమర్థవంతంగా నయం చేయడానికి ఆంటీమైక్రోబియల్ ఔషధాలను వాడుట అలవాటు అయ్యింది. కాలానుగుణంగా సూక్ష్మజీవుల్లో వస్తున్న మార్పులతో ఆంటీమైక్రోబియల్ డ్రగ్స్ పట్ల సూక్ష్మజీవులు నిరోధకతను పెంచుకొని, ఆ ఔషధాలకు రోగకారక సూక్ష్మజీవులు లొంగకుండా మొండికేయడంతో అంటువ్యాధుల చికిత్సలకు అవాంతరాలు ఏర్పడి ప్రాణాంతక స్థితులకు చేరడంతోపాటు మరో నిశ్శబ్ద విపత్తు" ఏర్పడుతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదకర విపత్తువల్ల ఏడాదికి 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోవడం, ఈ సంఖ్య 2050 వరకు 10 మిలియన్లకు చేరవచ్చని హెచ్చరిస్తున్నారు. ప్రపంచ ఏఎంఆర్ సమస్య ఆసియా, ఆఫ్రికా దేశాల్లోనే 90 శాతం వరకు విస్తరించిందని నిర్ధారణ అవుతున్నది. ఏఎంఆర్ పెరగడానికి ప్రధాన కారణాలుగా విచక్షణారహితంగా అధిక మోతాదులో ఆంటీమైక్రోబియల్ డ్రగ్స్ వాడడం, సురక్షిత కొరత, పారిశుద్ధం సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత లాంటి అవలక్షణాలతో మానవాళే కాకుండా జంతువులు, వ్యవసాయ పంటలు ప్రమాదంలో పడుతున్నాయి. 2015 మధ్య కాలంలో ఆంటీమైక్రోబియల్ డ్రగ్స్ వాడకం 65 శాతంవరకు పెరుగగా, 2030 నాటికి 200 శాతం పెరగవచ్చునిఅంచనా వేస్తున్నారు. అలాగే 201730న మధ్య జంతు చికిత్సలకు వాడే ఆంటీబయోటిక్స్ 12శాతం పెరగవచ్చనే అశుభవార్తలు వింటున్నాం. ప్రపంచ ఆంటీమైక్రోబియల్ అవగాహన వారం 2024 థీమ్‌గా ఎడ్యుకేట్, అడ్వకేట్, ఆక్ట్‌నౌ" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. ఏఎంఆర్ పట్ల అవగాహన కల్పించడానికి పౌరసమాజం, ప్రభుత్వ యంత్రాంగం, వెటర్నరీ విభాగం, రైతులు, ఫార్మసిస్టులు, విద్యావేత్తలు, యువజన సంఘాలు, సీనియర్ సిటిజెన్స్, వ్యవసాయ శాఖల సమన్వయంతో కృషి చేయాల్సి ఉంది. కరోనా విపత్తు సమయంలో అధికశాతం రోగులకు ఆంటీబయాటిక్ ఔషధాలను విచక్షణారహితంగా, అధిక మోతాదులో వాడడంతో నేడు దాని దుష్ప్రభావాలు నేడుతీవ్రరూపం దాల్చడం, తీవ్ర అనారోగ్యాలు కలగడంతో పాటు ప్రాణాలు సహితం పోవడం చూస్తున్నాం. గత ఎనిమిది దశాబ్దాలుగా ఆంటీమైక్రోబియల్ ఔషధాలను విరివిగా వాడి రోగాలను నయం చేసే ప్రయత్నాలు చేయడంతో ఆ డ్రగ్స్ పట్ల నిరోధకత పెరిగి వాటి ప్రభావం పూర్తిగా తగ్గడం గమనిస్తున్నాం. ఏఎంఆర్ ఫలితంగా సూక్ష్మజీవుల కారణంగా సాంక్రమిక వ్యాధులకు చికిత్స కష్టం అవుతున్నది. రానున్న రోజుల్లో ఆంటీబాక్టీరియల్, ఆంటీబయాటిక్, ఆంటీవైరల్, ఆంటీఫంగల్, ఆంటీపారాసైటిక్స్ లాంటి ఔషధాలు పని చేయకపోవడంతో, వ్యాధుల కట్టడి వైద్యులకు కష్టం కావడంతో మరో ప్రమాదకర సంక్షోభానికి లేదా విపత్తుకు తలుపులు తెరుచుకుంటున్నాయి. ఆంటీమైక్రోబియల్ డ్రగ్స్ పని చేయని యెడల రోగులు/జంతువులు/పంటలు కూడా ప్రభావితం కావడం, పలు సంబంధిత సమస్యలకు దారి తీస్తున్నాయి. వైద్యుల సలహాలు తీసుకోకుండా ఆంటీమైక్రోబియల్ డ్రగ్స్ వాడరాదు. ఆంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్‌ను అదుపు చేయడానికి చేతులు శుభ్రంగా కడుక్కోవడం, వ్యక్తిగత శుభ్రత పాటించడం, సురక్షిత నీరు తాగడం, పరిశుద్ధ ఆహారం తీసుకోవడం, టీకాలు తీసుకోవడం, పరిసరాల పరిశుభ్రత, వ్యాధిగ్రస్తులకు దూరంగా ఉండడం, సురక్షిత లైంగిక సంబంధాలు కలిగి ఉండడం లాంటి తగుజాగ్రత్తలు తీసుకోవాలి. ఏఎంఆర్ ప్రతికూల ప్రభావంతో ప్రజలు, పశుసంపద, మత్స్యసంపద, పాడి పరిశ్రమ, ఆక్వాకల్చర్, హార్టికల్చర్, పండ్ల తోటలు, పర్యావరణ వ్యవస్థలు దెబ్బతినే ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఆంటీమైక్రోబియల్ ఔషధాలను వైద్యులు సూచించినట్లుగా విచక్షణతో వాడడం,మోతాదు మించకపోవడం, ఇతర జాగ్రత్తలను తూచా తప్పకుండా పాటించడం వల్ల ఏఎంఆర్ అదుపు చేయబడి మానవాళి, జంతువులు, పంటల ఆరోగ్యాలు వర్ధిల్లుతాయి. ●

# ప్రజావాక్కు



### బిజెపి వైఖరి మారాలి

మనదేశంలో హిందువుల సంఖ్య ఎక్కువ. వారు వేసే ఓట్లతోనే ఏపార్టీ అయినా అధికారంలోకి రాగలుగుతుంది. ఇవి తెలిసే బిజెపి నాయకులు హిందువులను మచ్చిక చేసుకుంటూ తాము మాత్రమే హిందువులమని చెప్పుకుంటూ తమకు గిట్టని వారిని హిందు వ్యతిరేకులుగా ప్రచారం చేస్తున్నారు. ఈ విధంగా మతాన్ని ప్రజల సెంటిమెంటునిఉపయోగించుకునిఎన్నికలలో లబ్ధిపొందుతున్నారు. విభజించు, పాలించు సూత్రాన్ని పాటిస్తూ ప్రజలను రెచ్చగొడుతూ ప్రసంగాలు చేస్తున్నారు. వీరి మూలంగానే కొన్ని రాష్ట్రాలలో అల్లర్లు, అలజడులు జరుగుతూ శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి. ఇలాంటి ప్రచారంతో ప్రజలను ఎంతకాలం మభ్యపెట్టగలరు?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పెచ్చుమీరుతున్న ఉగ్రవాదం

ఉగ్రవాదం పెచ్చు మీరు తున్నప్పుడు మనుషులు రాక్షసులుగా మారతారు. అప్పుడు మానవ సంబంధాలు కూడా అడ్డురావు. గత నాలుగేళ్ళుగా మణిపూర్‌లో మారణహోమానికి అడ్డుఅపు లేకుండా పోతోంది. కుకీ మిలిటెంట్లు ఓ రెండేళ్ల పసిబాలునితో సహా ఆరుగురిని అపహరించి అతి దారుణంగా చంపివేశారు. బాలుడి తలను చేతులను అతి కిరాతకంగా నరికి వేశారు. ఇన్నేళ్ల నుండి ఇంత ఘోరాలు జరుగుతున్నా ప్రధాని మోడి మణిపూర్‌వైపు కన్నెత్తిచూడకపోవడం అనేక విమర్శలకు తావిస్తున్నది. పోనీ అక్కడ సంభవిస్తున్న అరాచక పరిణామాలను నివారించగలిగారా అంటే అదీలేదు. ఇప్పుడయినా ప్రధాని ఆ రాష్ట్రానికోసారి వెళ్లిపూర్తి పరిస్థితిని స్వయంగా ఆకళింపు చేసుకుని తిరిగి ఇలాంటి దుశ్చర్యలు జరగకుండాతగినచర్యలు తీసుకోవాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### చర్యలు తీసుకోవాలి

నాణ్యమైన వైద్యసేవలు అందించడంలో ప్రభుత్వ ఆస్పత్రులు వెనుకబడుతున్నాయి. ఎన్నో పేద, బడుగు, బలహీన కుటుంబాల ఉసురుపోసుకుంటున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులో ఉన్నప్పుడే ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారు. ఇక నైనా ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరుమెరుగుపర్చాలి. సరైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### శబ్దకాలుష్యంతో ఇబ్బందులు

బిజీ సెంటర్లలోనే కాక చిన్నచిన్న గల్లీల్లో కూడా మోటారు బైకులు చప్పుడు చేస్తూ చక్కర్లు కొడుతుంటాయి. ఫోర్‌వీలర్స్ వల్ల పొగధ్వని ఎక్కువ. సెల్‌ఫోన్లు అవసరం లేకపోయినా ఉపయోగిస్తున్న వారుఎందరో. తమసమయాన్ని ఇతరుల సమయాన్ని కూడా వృథా చేస్తూ ఎప్పుడు పడితే అప్పుడు ఎక్కడ పడితే అక్కడ ఎవరేం అనుకుంటె మాకేంటి అనుకుంటూ గంటలతరబడి ఛాటింగ్ ఇంట్లో పిల్లలు చదువుకునే సమయం, వృద్ధులు విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు ఇలా సంభాషణ చేస్తుంటారు. ఇక పెళ్లిళ్ల, పండుగసీజన్లలో బాండ్ మేళం పాటలతోపాటు టపాసులు బాగా చప్పుడు వచ్చే హైడ్రోజన్ బాంబులు కాల్చడం, ఇక క్రికెట్ మ్యాచ్‌లో ఇండియా గెలిచినా ఎన్నికల్లో ఏదైనా పార్టీకి చెందిన అభ్యర్థులు గెలిచినా పెద్ద సౌండ్‌తో జనాల చెవులు పేలిపోతుంటాయి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ఉపాధి అవకాశాలు కల్పించాలి

యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించాలి. చాలా మంది యువకుల దగ్గరటాలెంట్ ఉండి కూడా ఎలాంటి ఉపాధి అవకాశాలు లేని కారణంగా ఏమి చేయలేక వృథాగా కాలాన్ని గడిపివేస్తున్నారు. కార్పొరేట్ సంస్థలు సైతం యువకులను ఆదుకోవాలి. సాంకేతికంగా విజ్ఞానం ఉన్న వారిని కూడా సముచిత రీతిలో ఆదుకోవాలి. అలాగే ప్రైవేట్ సంస్థలు కూడా యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించుటకు చొరవ చూపాలి. యువకులు స్వయంగా అభివృద్ధిచెందడానికి వివిధ బ్యాంకులు కూడా సముచిత రీతిలో రుణాలు మంజూరు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ప్రభుత్వ హాస్టళ్లను సంస్కరించాలి

నిరుపేద విద్యార్థులకు ఉత్తమ విద్యతోపాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసింది. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయాలుగా మారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాల్లోనే నేటికీ వసతి గృహాలను కొనసాగిస్తున్నారు. ఎప్పుడు కూలుతాయోనని భయం గుప్పిట్లో విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు. మరికొన్ని చోట్ల అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల సరిపడా సిబ్బంది లేక పర్యవేక్షణ కొరవడింది.

-ఎమ్.నాగరాజు, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రజా సమస్యల పరిష్కార దిశగా పాలన సాధ్యమేనా?

తరిగోపుల నారాయణస్వామి

ప్రపంచ దేశాలలో కావచ్చు, మన దేశంలో కావచ్చు, లేదా దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఆయా రాజ్యాంగాలకు అనుగుణంగా పాలనను మనం చూస్తున్నాం, సాధారణంగా పాలకులు పాలన పట్ల మంచి ప్రభుత్వం అని వారంతుకు వారే మంచి సర్టిఫికెట్ ఇస్తూ ఉంటారు, కానీ ఆ సర్టిఫికెట్ ప్రజలు వివిధ వర్గాల వారు మేధోసంపత్తి ఉన్న వారు ఇవ్వాలి. మరి ఆయా రాష్ట్రాలు లేదా దేశాల్లో ఉన్న పాలనను ఈ వర్గాల వారు మంచి సర్టిఫికెట్ ఇవ్వాలి అంటే అనేక రంగాలను వాస్తవాలను అన్వేషించి విశ్లేషిస్తారు అందులో భాగంగా మనదేశంలో కావచ్చు లేదా మన రాష్ట్రంలో ఉన్న ఆయా రంగాలను ఒకసారి మనం మననం చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. అందులో ప్రధానంగా జీవన వ్యయం ముఖ్యంగా అన్నిరకాల ఆదాయం గల వారు జీవించగలిగే వాతావరణం ఉండాలి. తక్కువ ఆదా యం ఉన్నవారు సైతం సంపూర్ణ ఆరోగ్య శక్తి కొరకు ధరలు అందుబాటులో ఉండాలి. ఆదాయ,వ్యయాలు కనీసం సమ స్థితిలోనైనా ఉండాలి. బ్రతుకు తెరువు చాలా సంక్లిష్టంగా ఉండకుండా సరళంగా ఉండాలి. అప్పుడే అల్పాదాయ వర్గాలు సైతం సుఖసంతోషాలతో జీవిస్తారు. మరో ప్రధాన అంశం రైతులు వీరు వీరివృత్తిని ఇష్టపూర్వకంగా కొనసా గించే పరిస్థితిని పాలకులు ఇవ్వాలి. వీరి వృత్తిలో నష్టం వస్తే ప్రభుత్వం భరించేటట్లు విధానాలు ఉండాలి. కారణం నేటి ఆధునిక యుగంలో ఆకలి చావులు లేకుండా ఉండాలి. అంటే ఆహార ధాన్యాల కొరత ఉండకూడదు. రైతులు పం డించే పంటలకు మార్కెట్ సౌకర్యం గిట్టుబాటు ధరలు ఉండాలి. అదే సమయంలో రైతులు పండించే ధాన్యంలో 70 శాతం పైబడి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. అప్పుడే రైతుకు గిట్టుబాటు అవుతుంది. వినియోగదారునికి ధరా భారం కాకుండా ఉంటుంది. వ్యవసాయాన్ని పాలకులు వ్యాపార దృక్పథంతో కాకుండా ప్రభుత్వ రంగంలోనే ఉదార స్వభావంతో వ్యవహరించాలి. మరొక ప్రధాన అంశం నిరు ద్యోగం. ఎక్కడైతే నిరుద్యోగ శాతం తక్కువగా ఉంటుందో అక్కడ ప్రశాంత వాతావరణముంటుంది. నిరుద్యోగం లేకుండా ఉండాలి. అంటే ప్రతి ఒక్కరిలోనూ ఉపాధి నైపు ణ్యాలు నేర్పించాలి. ఈ ఉపాధి రంగం ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగంలో కూడా విరివిగా ఉండాలి. అలాగే స్వయం ఉపాధి రంగాన్ని ప్రోత్సహించాలి. ఎవరికి కూడా ఉచితంగా ఆదాయం కల్పించకుండా శ్రమతో కూడిన ఉపాధి కల్పించాలి. మరొక రంగం ఉద్యోగుల పనితీరు వీరి జీతభత్యాలు ద్రవోల్బణం అనుగుణంగా ఉండాలి. పనిచేయు ప్రాంతాలు ప్రశాంతంగా ఉండాలి. సమయానుకూలంగా ఉద్యోగులు పనితీరు కనిపిస్తేనే పాలనా రంగంలో వృద్ధి



కనిపిస్తుంది. జీతభత్యాలు సకాలంలో ఇవ్వాలి. తీవ్రమైన నిర్బంధాలతో పని చేయించకూడదు. బాసిజం ఉండకూడదు ఉద్యోగులకు ఇచ్చే జీతభత్యాలను ప్రభుత్వాలు అనవసర వ్యయమని భావించకూడదు. ప్రభుత్వంఅంటే ఉద్యోగులు కూడా భాగమే ప్రజలకు సేవ చేయడానికి ఉద్యోగులు తప్పనిసరి. మరొక ముఖ్యరంగం స్త్రీలు వీరు స్వేచ్ఛగా ఉన్నారు అంటే అక్కడ మంచి ప్రభుత్వం ఉన్నది అని లెక్క. వీరు నిర్భయంగా ఉంటూ ఆర్థిక రంగం వృద్ధిలో వీరి పాత్ర చాలా ముఖ్యం. కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలలో వీరికి అనేక అవకాశాలు కల్పించి ఆర్థిక రంగం వృద్ధిలో వీరిని భాగస్వామ్యం కల్పించవలెను. మరొక రంగం పరిశ్రమలు ఏ ప్రభుత్వమైతే పరిశ్రమలు విస్తారంగా అభివృద్ధి చేసి ప్రవేటు రంగంలో సైతం పరిశ్రమలను ప్రోత్సహించి అభివృద్ధి చేస్తారో అక్కడ ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయి. అలాగే మరొక రంగమైనటువంటి రవాణా సౌకర్యాలు అత్యవసరం. మంచి రవాణాసౌకర్యాలు సామూహిక రవాణా సౌకర్యాలు సులభంగా భద్రంగా ప్రయాణించే ఏర్పాటు ఉంటాయో అక్కడ ప్రజలు సురక్షితంగా సులభంగా జీవించగలుగుతారు. మరొక ముఖ్య అంశం స్వచ్ఛత ఆహ్లాదకర వాతావరణం శుభ్రతఉండేటట్లు ప్రోత్సహించాలి. నగరాలు, పట్టణాలు, గ్రామాల మధ్య పెద్దగా అంతరాలు లేకుండా చూడగలగాలి. ఈ మూడింటి మధ్య అనుసంధానం పెరగాలి. అక్కడ పరిపాలన బాగున్నట్టు లెక్క. అంతే కాకుండా ప్రజల ఆదాయంలో పొదుపుమంత్రం మర్చిపోకూడదు తక్కువ ఆదాయం ఉన్న ప్రజలలో సైతం కనీసం ఒక 20శాతం పొదుపు ఉండేటట్లు ప్రభుత్వాలు ప్రజలనుప్రోత్సహించాలి. వ్యాపారం కొందరు ఎక్కువ ఆదాయం గడిచేటట్లు మరి కొందరు నష్టపోయేటట్లు ఉండకూడదు. అలాంటి చోట మంచి పాలన ఉన్నట్లులెక్క. అలాగే విద్యాకేంద్రాలు మంచి విద్యను ఉపాధి కల్పించే విద్యా విధానం ఎక్కడ ఉంటుందో అక్కడ మంచి పాలన ఉన్నట్లు లెక్క. అలాగే పర్యాటకరంగం కూడా స్థానిక పర్యాటక రంగాన్ని ప్రోత్సహించాలి. స్థానికులకు ఉపాధి కల్పించాలి. పర్యాటకులను పెంచాలి మరీ ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలు కావచ్చు లేదా ప్రైవేట్ కార్యాలయాలు కావచ్చు. నిర్దిష్ట కాలవ్యవధిలో ప్రజల సమస్యలను ఎలాంటి వ్యయప్రాయాసాలు లేకుండా పని జరిగేటట్లు ఉండాలి. వీటిలో లంచంఅనే ఆలోచన ఉండకూడదు. మరొక అతి ప్రధానమైన అంశం వివక్ష. ఈవివక్ష కార్యాలయంలో కావచ్చు దేవాలయాలలో సాంస్కృతిక ప్రదేశాలలో మరి ఇతర ప్రదేశాల్లో సైతం ఉండకూడదు. వివక్ష లేని పాలనే అంతిమంగా మంచి పాలన ఉన్నట్లు. వివక్షలేకుండా, అభివృద్ధిఫలాలు అందరికీ సమంగా అందుతాయో అక్కడ మంచి పాలన, మంచి ప్రభుత్వం ఉన్నదని ప్రజలు వివిధ వర్గాల వారు, మేధో సంపత్తి వారు మంచి ప్రభుత్వమని కితాబు ఇస్తారు. పాలకులే మంచి ప్రభుత్వమని చెప్పుకున్నంత మాత్రాన అది మంచి ప్రభుత్వం కాదు. ●

## ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ కోసం స్థలాన్ని పరిశీలించిన జేసి

**పొదిలి, నవంబర్ 20, ప్రభాతవార్త**



పొదిలి పట్టణ శివారు ప్రాంతంలోని ఒంగోలు వెళ్ళే రహదారి ప్రక్కన ఎన్టీఆర్ టౌన్ షిప్ నిర్మాణం కోసం బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ స్థలాన్ని పరిశీలించారు. ఇటీవల ఆ ప్రాంతంలో ఒక వ్యక్తి 22 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారు. రెవిన్యూ అధికారులు సదరు స్తలాన్ని గుర్తించి స్వాదీన పర్చుకోవడం జరిగింది. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ నిర్మాణం కోసం ఆ స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట తహసిల్దార్ ఎంవి కృష్ణారెడ్డి, ఆర్ఐ, సర్వేయర్ గురవయ్య, విఆర్వోలు పాల్గన్నారు.

## ఎంపి మాగుంట పర్యటన

**ఒంగోలు టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త**

పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి గురువారం ఉదయం 8.00 గంటలకు స్థానిక రామ్‌నగర్‌లోని తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో వుంటారు. 11.00 గంటలకు ప్రకా శం భవనంలో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జరిగే ప్రపంచ మత్స్య కార దినోత్స వంలో పాల్గొంటారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో మార్పులు రావాలి

### - సర్పంచ్‌ల సంఘం అభ్యర్థన

**ఒంగోలు టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త**




స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ముగ్గురు పిల్లల అనర్హత రద్దు నేపథ్యంలో విద్యార్హత విషయంలో నిర్ణయం తీసుకోవాలని సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జి.వీరభద్రాచారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ప్రతినిధులుగా నిరక్షరాస్యులు ఉండటం వలన ఆశించిన ఫలితాలు లేవని, పేద కులాల వారిని బానిసలుగా చూస్తున్నారని, పదవతరగతి విద్యార్హత చేస్తే ప్రయోజనకరం అన్నారు. ముగ్గురు పిల్లల అనర్హత రద్దుతో స్థానిక ఎన్నికలలో పోటీ పెరుగుతుందని, చదువుకున్న వారితోనే గ్రామాభివృద్ధి సాధ్యమని ప్రభుత్వం అర్థం చేసుకోవాలన్నారు. విలేకరుల సమావేశంలో సంఘం ప్రతినిధులు రాము యాదవ్, మన్నం శ్రీనివాస్, రేవు రామకృష్ణ పాల్గొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌కై దరఖాస్తు చేసుకోవాలి

**ఒంగోలు టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త**

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇబిసి, మైనారిటీ విద్యార్థులు ఈ నెల 30వ తేదీ లోగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌కై దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.లక్ష్మానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. జ్ఞానభూమి వెబ్‌సైట్ లాగిన్‌లో విద్యార్థులు పేర్లు రిజిస్టర్ చేసుకునేలా ప్రిన్సిపాల్స్ చొరవ తీసుకోవాలని తెలిపారు. రెన్యువల్స్, నూతన ఉపకార వేతనాలకై దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు గ్రామ సచివాలయంలో విద్యా సహాయకుల లాగిన్ నందు ఫైవ్ స్టెప్ వెరిఫికేషన్ చేయించుకోవాలని తెలిపారు.

## సౌత్‌జోన్ కబడ్డీ పోటీలకు పేస్ విద్యార్థిని ఎంపిక

**ఒంగోలు టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త**



జెఎన్‌టియుకె యూనివర్శిటీ అంతర కళాశాలల కబడ్డీ పోటీలలో పేస్ ఇంజనీరింగ్ కళాశాల సిఎస్ఇ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని డి.కావేరి అద్భుత ప్రతిభ కనబరిచి అలగప్పా యూనివర్శిటీలో జరిగే సౌత్‌జోన్ కబడ్డీ పోటీలకు అర్హత సాధించినది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ విద్యార్థినికి రూ.5వేలు నగదు పారితోషికం అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డాక్టర్ జివికె మూర్తి, డీన్‌లు డాక్టర్ వీరాంజనేయులు, రూప, హెచ్‌ఓడి డాక్టర్ గిరిబాబు పాల్గొన్నారు.

## వీధికుక్కల నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం

### - నగర మేయర్ వెల్లడి

**ఒంగోలు టౌన్, ప్రభాతవార్త**



కొత్తమామిడిపాలెంలోని వర్మీ కంపోస్ట్ ప్రాంగణంలో వీధికుక్కలకు కుటుంబ నియ ంత్రణ ఆపరేషన్‌ల కార్యక్రమాన్ని నగర మేయర్ గంగాడ సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మీడియాతో మాట్లాడుతూ వీధికుక్కల నియంత్రణకై అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రేబిస్ వ్యాక్సిన్, జియో ట్యాగింగ్ సత్ఫలితాలు ఇస్తాయన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బేబీరాణి, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మనోహర్‌రెడ్డి, విపిసి డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, పశు వైద్యులతో పాటు హెల్ప్ ఫర్ యానిమల్, పీపుల్ ఫర్ యానిమల్, సేవ్ ది యానిమల్ సంస్థల ప్రతినిధులు సికందర్, విష్ణువర్ధన్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## అనాథ శిశువుకు జిజిహెచ్‌లో చికిత్స

**ఒంగోలు టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త**



సంతమాగులూరు-అద్దంకి రోడ్డు మార్గంలో వత్తేపురం బస్‌స్టాప్ సమీపంలో జొన్న పంటలో ఆడ శిశువు రోదిస్తుండటం గుర్తించిన కొందరు అంగన్‌వాడీ, పోలీస్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. గంటలవ్యవధిలో జన్మించినట్లుగా గుర్తించి స్థానిక పిహెచ్‌సిలో ప్రథమ చికిత్స అనంతరం జిల్లా బాలల సంరక్షణ అధికారి పర్యవేక్షణలో ఒంగోలు జిజిహెచ్‌కు తరలించారు. సిడబ్ల్యుసి సభ్యులు నీలిమ జిజిహెచ్‌లో శిశువుఆరోగ్య స్థితిగతులను వైద్యులనుఅడిగి తెలుసుకున్నారు

## ఈ నెల 24న కమ్మవారి కార్తీక వనభోజన మహోత్సవం

### - కమ్మ సంఘీయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయాలి

### - కమ్మసేవా సంఘం జిల్లా అధ్యక్షులు మండవ మురళీకృష్ణ

**ఒంగోలు టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త**

కార్తీక మసాని న్ పురస్కరించుకుని ప్రకాశం జిల్లా కమ్మవారిసేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం మహోత్స వ కార్యక్రమాన్ని ఈనెల 24న ఆదివారం నిర్వహిస్తున్నట్లు కమ్మసేవా సంఘం జిల్లా అధ్యక్షులు మండవ మురళీకృష్ణ తెలిపారు. ఒంగోలులోని కర్నూలు రోడ్డులో గల హోటల్ లాస్యగ్రాండ్‌లో వనమహోత్స వ ఏర్పాట్లపై విలేకరుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి కమ్మసేవా సంఘం కన్వీనర్ కాట్రగడ్డ రఘుపతి అధ్యక్షత వహించారు. సంఘం అధ్యక్షులు మండవ, సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో వనభోజన మహోత్స వ కార్యక్రమాన్ని 24న వెంకటరాజుపాలెం వద్దగల హైవేసిటీ వెంచర్‌లో కమ్మవనభోజన మహోత్స వ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు పదివేల మంది పైగా ఈ కార్యక్రమానికి హాజరవుతారని అన్నారు. ఒంగోలు నగరంతో పాటు పరిసర ప్రాంతాలు సుదీర్ఘ ప్రాంతాల నుంచి తరలివచ్చే కమ్మవారి కుటుంబీకుల కోసం రవాణా సౌకర్యాన్ని కూడా కల్పించడం జరిగిందని తెలిపారు. వనమహోత్స వ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలతో పాటు, ఆటలు పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి ఏర్పాటుచేయడం జరిగిందని వెల్లడించారు. నూతనంగా ఏర్పాటైన కమ్మసేవా సంఘం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కమ్మసేవాసంఘం ద్వారా సహాయ సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఆదివారం రోజున జరిగే వనభోజన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా కమ్మ సంఘీయులు అందరూ పాల్గొని కమ్మవారి ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్మవారి సేవాసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి ఆల హనుమంతరావు, కోశాధికారి గార్లపాటి శ్రీఇవాసరావు, గౌరవ అధ్యక్షులు సిహెచ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు




# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## సువాసిని పూజలో పాల్గొన్న మాజీ మంత్రి శిద్దా లక్ష్మీపద్మావతి

**దర్శి, నవంబర్ 20, ప్రభాతవార్త**

దర్శి పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సువాసిని పూజా కార్యక్రమంలో పాల్గొన్న అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు లక్ష్మి పద్మా వతి. ఈ పూజా కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు





అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బాల పూజ, కన్య పూజ, సువాసినిపూజ నిర్వహించారు. అనంతరం 135మంది సువాసునులకు సువాసిని పూజ నిర్వ హించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పుస్తక పఠనం వికాసాన్ని..విజ్ఞానాన్ని అందిస్తుంది

### - జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ

**ఒంగోలు, ప్రభాతవార్త**

పుస్తక పఠనం వికాసాన్ని, విజ్ఞానాన్ని అందిస్తుందని, చిన్నతనం నుంచే పఠనాశక్తి పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో అవసరమయ్యే జ్ఞాన సముపార్జనకు సరైన పునాది వేసుకోవచ్చని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల ముగింపు కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక పఠనంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే పుస్తకాలు చదివే అలవాటు వల్ల లక్ష్యాన్ని నిర్ధారించుకునే స్పృహ ఏర్పడుతుందని తద్వారా లక్ష్యాన్ని చేరుకునే పట్టుదల వస్తుందని స్పష్టం చేశారు. చినిగిన చొక్కానైనా తొడుక్కో గాని మంచి పుస్తకాన్ని కొనుక్కో అని ఆనాడు శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పడం జరిగిందని, పుస్తకానికి అంత విలువుందన్నారు. ఆనాటి పుస్తక పఠనం మధుర స్మృతులను జాయింట్ కలెక్టర్ పిల్లలకు వివరిస్తూ, పుస్తకాలను చదవడం మూలంగానే నేడు ఈ స్థాయికి చేరుకోగలిగానని పుస్తకాలు చదివిన వారు జ్ఞానంతో పాటు అన్ని రంగాల్లో మెరుగైన ప్రతిభను కనపరుస్తున్నారన్నారు. ఎంత చదివామన్నది కాదు, ఎంత అర్థం చేసుకున్నాం అనేది ముఖ్యమన్నారు. అర్థంలేని చదువు వ్యర్థం అని, విషయాన్ని అర్థం చేసుకుంటూ, ఆకళింపు చేసుకుంటూ చదువుకున్నప్పుడే చదువుకున్న దానికి సార్థకత కలుగుతుందన్నారు. పుస్తకాలు చదవడం అనేది సాహిత్య పరిచయానికో, కాలక్షేపానికో కాదని పుస్తక పఠనం వల్ల మానసిక పరిధి విస్తరిస్తుందన్నారు. టీనేజిలోనే తప్పనిసరిగా పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. మంచి పుస్తకాలు చదవడం మూలంగా మన జీవితంపై మంచి ప్రభావాన్ని తీసుకొస్తుందన్నారు. విశిష్ట వ్యక్తుల జీవిత చరిత్రలకు చెందిన బయోగ్రఫీలను చదవాలని సూచించారు. విద్య ఒక్కటే సమాజాభివృద్ధికి పెద్ద ఆయుధమని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భాగా చదివి విలువలు కలిగిన పౌరులుగా ఎదగాలని ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరిలో చదవాలనే కోరిక ఉండాలే గాని సమయం తప్పకుండా దొరుకుతుందన్నారు. పిల్లలపై ఒత్తిడి తేవద్దని, ఇతర పిల్లలతో పోల్చవద్దని, వారిని స్వేచ్ఛగా చదువుకోవడానికి పెరగడానికి, జీవించడానికి తల్లిదండ్రులు తోడ్పాటు అందించాలన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్,




వ్యాసరచన, వక్తృత్వ తదితర పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జాయింట్ కలెక్టర్ బహుమతులను అందజేశారు. తొలుత జాయింట్ కలెక్టర్ గ్రంథాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పుస్తక పఠనం చేస్తున్న వారితో జాయింట్ కలెక్టర్ ముచ్చటించారు. ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగితెలుసుకున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని పాఠకులు, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గ్రంథాలయ సంస్థ కార్యదర్శికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, విద్యార్థులు, ప్రజలు గ్రంథాలయ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసుపై ఏసిబి దాడి

### - 50వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసులో డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ కేఎస్ శ్రీనివాస ప్రసాద్ లక్ష 50 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఒంగోలు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఒంగోలు కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసులో డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ కేఎసన శ్రీనివాస ప్రసాద్ పని చేస్తున్నారు. ఫిర్యాది సీహెచ్ శ్రీధర్ ట్రేడ్ కంపెనీకి నోటీసు ఇచ్చి దానిపై పిర్యాదికి పెనాల్టీ వేసినందున ఆ పెనాల్టీ లేకుండా చేయుటకు డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ లక్షా యాభై వేలు రూపాయలు లంచం డిమాండ్ చేసి సదరు లంచం తీసుకుంటుండగా ఒంగోలు ఏసీబీ డీఎస్పీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అతని వద్ద నుంచి రూ.1.50లక్షలు లంచం డబ్బులు రికవరి చేశారు. ఏసీబీ డీఎస్పీ పి.రామచంద్రరావు, ఇన్‌స్పెక్టర్ శేషు, ఎస్సైలు జేబీఎన్ ప్రసాద్, షేక్ మస్తాన్ షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

## అసెంబ్లీలో రైతు పక్షాన ప్రశ్నించిన ఎమ్మెల్యే కందుల

**మార్కాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త**



శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అసెంబ్లీ సమావేశాలలో రైతుల పక్షాన ప్రశ్నించి మేలు చేసే సూచనను చేశారు. అసెంబ్లీ సమావేశాలలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే మార్కాపురం ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతమని వెనుకబడిన ప్రాంతాల్లో రైతు పిల్లలు ప్రోత్సా హం లేక చదువులో వెనుకబడిపోతున్నాని అన్నారు. రైతుల పిల్లలకు రెవెన్యూ విభాగం జారీ చేసే ఈబీసీ సర్టిపికేట్లు ఆంధ్రప్రదేశన అంతట ఐదు ఎకరాలకు పరిమితి చేయడంతో వెనుకబడిన ప్రాంతాల రైతుల పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులకు ప్రతి ఎకరాకు సంవత్స రానికి రూ.10వేలు మాత్రమే ఆదాయం వస్తుందని, అదే కృష్ణా డెల్టా గోదావరి జిల్లాలో ప్రతిఎకరాకు సంవత్స రానికి లక్ష రూపాయలు ఆదాయం వస్తుందని అన్ని ప్రాంతాలకు ఒకే నిబంధనతో వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచన చేసి ఈబీసీ సర్టిపికేట్ల జారీలో రైతులకు గరిష్ట పరిమితి రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలలో 10 ఎకరాలకు పెంచాలని కోరారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని, ఇది అమలుపరిచినట్లయితే రాష్ట్రంలోనే వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని, ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలించాలని అసెంబ్లీలో శాసనసభ్యులు కందుల విన్నవించారు.

## ఒంగోలు రియల్‌ఎస్టేట్‌కు మంచిరోజులు

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లో భూముల ధరలు స్థిరంగా పెరుగుతున్నాయి. వైసీపీ హయాంలో ఐదేళ్ల పాటు ధరలు పెరగకపోగా తగ్గిపోయాయి. దీంతో ప్రజలు చాలా సంపద కోల్పోయారు. అత్యవసర పరిస్థితుల్లో ఆస్తిని అమ్ముకోవాలన్నా వేచి చూశారు. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో వారి ఆస్తులకు మళ్లీ కొత్త విలువలు వచ్చాయి. ప్రకాశం జిల్లాలోనూ ఈ భూమ్ కనిపిస్తుంది. ముఖ్యంగా ఒంగోలు నగర పరిసరాల ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలకు ప్రస్తుతం డిమాండ్ పెరిగింది. అయితే ఒంగోలు రియల్ ఎస్టేట్ ను పట్టిపీడిస్తున్న సమస్య అక్రమ లేఅవుట్లు ఎకరా స్థలం తీసుకుని ఇష్ట మొచ్చినట్లుగా ప్లాట్లుగా మార్చేయడం రియల్‌ఎస్టేట్ వ్యాపారం అనుకుంటున్నారు. అలా కొనుగోలు చేసిన వారికి సమస్యలు వస్తున్నాయి. చట్టబద్ధంగా అన్ని అనుమతులు తీసుకున్న వెంచర్ల లో కాస్త రేటు ఎక్కువైనా సమస్య ఉండదు. కానీ గతంలో వైసీపీ నేతల తామే అధికారంలో ఉన్నామని, ఎలాంటి సమస్యలు రావని చాలా మందికి అనుమతులు లేని ప్లాట్లు అంటగట్టారు. అలాగే కబ్జాలు కూడా పెద్ద సమస్యగా మారింది. వాటన్నింటికి ప్రస్తుతం పరిష్కారం లభిస్తుంది. ఒంగోలు నగరం అనుకున్నంతగా విస్తరించడం లేదు. ఉపాధి అవకాశాలు పెరుగుతున్నా కాలనీలు విస్తరించడానికి సమయం పడుతుంది. అమరావతి రాజధాని కూడా కలిసివస్తుంది. అమరావతికి ఒంగోలుకి కాస్త దగ్గరగా ఉండటంతో పాటు రెండుగంటల్లో చేరుకునేలా మంచి హైవే కూడా ఉండటంతో క్రమంగా పెట్టుబడులు పెట్టేవారు పెరుగుతున్నారు. అమరావతి పనులు రూపొందుకున్న కొద్ది ఒంగోలు ప్రజల ఆస్తులు విలువకూడా అనూహ్యంగా పెరగనుంది. ఇప్పటికే ఒంగోలు పరిసరాల మండలాల్లో భూముల ధరలు ఆకాశానికి అం టాయి. ఒంగోలుతోపాటు మద్దిపాడు, మేదరమెట్ల, సంతనూతల పాడు, సింగరాయకొండ, పేర్నమిట్ట, చీమకుర్తి, దర్శి, పొదిలి, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, పామూరులలో విపరీతంగా వెంచర్లు వేసి అమ్మకాలు జోరందుకున్నాయి. పామూరులో అయితే ఒంగోలు ధర



పలుకుతున్నట్లు సమాచారం. రియల్‌ఎస్టేట్‌లో రానున్న రోజుల్లో కొత్త పెట్టు బడులు రానున్నాయి. ఈపాటికే ఒంగోలు పరిసర ప్రాంతాల్లో భూముల ధరలు ఆకాశాన్నంటు తున్నాయి. ఎక్కువ మంది వెంచర్లలో వేసిన ప్లాట్లు కొనుగోలు చేయడంతో పాటు అపార్టుమెంట్లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఒంగోలు నగరంలో కూడా అపార్టుమెంట్లు విచ్చల విడిగా పెరిగిపో యాయి. స్థలం కొనాలంటే కొనలేని పరిస్థితి నెలకొడంతో అపార్టుమెంట్లో డబల్ బెడ్‌రూమ్ గాని, త్రిబుల్ బెడ్ రూమ్ గాని తీసుకుంటే బ్యాంకులోన్ ఇస్తుంది. నెలనెల కట్టుకోవచ్చని చాలా మంది అదేప్లాన్ చేసుకుంటున్నారు. ఏదీ ఏమైనా అమరావతిలో భూములధరలు పెరడంతో దానిప్రభావం ఒంగోలు నగరపరిసర ప్రాంతాల్లో కూడా రేట్లుపెరిగి రియల్‌ఎస్టేట్ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలు విరాజిల్లుతుందన్నది ఎలాంటి సందేహం లేదు.

## ఆర్జీవీకి మళ్లీ పోలీసులు నోటీసు

### - 25న విచారణకు రండి

**మద్దిపాడు, ప్రభాతవార్త**



వివాదస్పద దర్శకుడు రామ్‌గోపాల్ వర్మకు మరోసారి నోటీసులు జారీ చేశారు. ప్రకాశం జిల్లా పోలీసులు ఈ నెల 25న ఒంగోలు రూరల్ పోలీసు స్టేషన్‌లో విచారణకు హాజరు కావాల్సిందిగా ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ నోటీసులు పంపించారు. దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ వాట్సప్ నెంబర్‌కు సంబంధిత నోటీసు పంపించారు సీఐ శ్రీకాంత్. కాగా ముందస్తు జారీ చేసిన నోటీసు ప్రకారం మంగళవారం(ఈనెల 19న) విచారణకు హాజరు కావాల్సి ఉండగా.. వారం రోజులు గడువు కోరారు. రామ్‌గోపాల్ వర్మ ఈ మేరకు నిన్న ఉదయం సీఐకి వాట్సప్ మెసేజ్ పెట్టిన విషయం విధితమే. ఇక ఆ తర్వాత వర్మ తరపు న్యాయవాదులు కూడా వచ్చి ఒంగోలు రూరల్ పోలీసులకు ఈ సమాచారాన్ని ఇచ్చారు. అయితే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి(ట్విట్టర్) ఎక్స్‌లో పోస్టు చేసిన కేసులో రామ్‌గోపాల్ వర్మ విచారణ ఎదుర్కొంటోన్న విషయం విధితమే. అయితే రామ్‌గోపాల్ వర్మ తనపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇక ఆర్జీవీ పిటిషన్‌పై సోమవారం రోజు విచారణ జరిపిన ఏపీ హైకోర్టు అరెస్టు నుంచి రక్షణ కల్పించాలంటూ వర్మ తరపు న్యాయవాది చేసిన అభ్యర్థనను తోసిపుచ్చింది. అరెస్టుపై ఆందోళన ఉంటే బెయిల్ పిటిషన్ వేసుకోవాలని స్పష్టం చేసింది. మంగళవారం విచారణకు హాజరు కావాలంటూ పోలీసులు నోటీసులు ఇచ్చారని, పిటిషన్ తరపు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మాజరు అయ్యేందుకు మరి కొంత సమయాన్ని ఇచ్చేలా పోలీసులను ఆదేశించాలని వర్మ తరపు న్యాయవాది అభ్యర్థించారు. ఇక సమయం పొడిగించాలనే అభ్యర్థనను పోలీసులు ముందు చేసుకోవాలని సూచించింది హైకోర్టు. ఇటువంటి అభ్యర్థన కోర్టు ముందు కాదని న్యాయమూర్తి స్పష్టం చేశారు. అయితే నిన్న విచారణకు డుమ్మా కొట్టిన ఆర్జీవి మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. ఒంగోలు పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆర్జీవీ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై రేపు హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

## గ్రంథాలయమే దేవాలయం : చైర్మన్ చిర్లంపర్ల

**మార్కాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త**



గ్రంథాలయం దేవాలయంతో సమానం అని గ్రంథాలయ నిర్మాణంలో తన కుటుంబం భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అన్నారు. శాఖ గ్రంథాలయంలో బుధవారం జరిగిన 57వ జాతీయ గ్రంథాలయవారోత్స వాలు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. తన తండ్రి చెంచయ్య మున్సిపల్ చైర్మన్ గాను, జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా పని చేశారని జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా ఆయన పని చేస్తున్న కాలంలో మార్కాపురం గ్రంథాలయ భవనం నిర్మాణం జరిగిందని నిర్మాణంలో కుటుంబం భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని అన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కోసం తన వంతు సమాయ సహకారాలు అందిస్తానని అన్నారు. మున్సిపల్ కమీషనర్ డీవీఎస్ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు అనునిత్యం గ్రంథాలయంలో కొంత సమయాన్ని కేటాయించేందుకు అలవాటు చేసుఉకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి తనకున్న అనుబంధాన్ని చిన్న నాటి స్మృతులను విద్యార్థులకు వివరించారు. త్వరలోనే గ్రంథాలయ పన్ను రూ.10లక్షలు సంస్థ నిధులకు జమ చేస్తానని తెలిపారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయ సభ్యుడిగా చేరి పుస్తక వనరులను వినియోగించుకోవాని విజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టు ఒరుగంటి మల్లిక్ అధ్యక్షత వమించగా విద్యావేత్త అన్నపురెడ్డి వీరారెడ్డి, ఆర్ సాంబశివరాజు, ఉపాధ్యాయులు లావణ్య, కొల్లి విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. వివిధ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి గ్రంథపాలకులు జీవీ శివారెడ్డి బహుమతులను ప్రధానం చేశారు.

## మోటారు సైకిల్ అదుపు తప్పి ఇద్దరికి గాయాలు

**మద్దిపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**

మోటారు సైకిల్ అదుపు తప్పి ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన బుధవారం హర్షిణి కళాశాల వద్ద జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మార్టూరుకు చెందిన సి.ప్రవీణ్ కుమార్ సింగరాయకొండ శుభ కార్యానికి హాజరై ద్విచక్ర వాహనంపై మార్టూరుకు బయలుదేరారు. ఏడు గుండ్లపాడు శ్రీహర్షిణి కాలేజీ వద్దకు వచ్చే సరికి ప్రైవేటు బస్సు ఒక్క సారిగా రావడంతో ప్రవీణ్ కుమార్ సడన్ బ్రేక్ కొట్టారు. దీంతో మోటారు సైకిల్ అదుపు తప్పి కింద పడ్డారు. ప్రవీణ్ కుమార్‌తో పాటు సంపత్ కుమార్‌కు గాయాలయ్యాయి. కుతగాత్రులను ఒంగోలు ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

## సీఎం చంద్రబాబునాయుడిని కలిసిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త**

కనిగిరిలో జరిగే అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం వినతిపత్రం అందజేశారు. కనిగిరిలో ట్రిబుల్ఐటీ కాలేజీ ఏర్పాటుకు సహకారం, కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల నియామకం చేపట్టాలని కోరారు. కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన కంగారు మదర్ కేర్ విధానం గురించి సీఎం చంద్రబాబుకి వివరించారు.సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబునాయుడు కేఎంసీ విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తొలి రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు కనిగిరిలో ఏర్పాటుపై సీఎం చంద్రబాబుకు ఉగ్ర కృతజ్ఞతలు తెలిపారు.

## గురవాజిపేట, వంగపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది



**కనిగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త**

కనిగిరి మండలం గురవాజిపేట, వంగపాడు గ్రామాల్లో బుధవారం రైతు సేవాకేంద్రపరిధిలో రైతులకు వ్యవసాయ , అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పంటలలో చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా, పొలం పిలుస్తోందికార్యక్రమం జరిగింది. వ్యవసాయాధికారి పి.జోష్ణదేవి మాట్లాడుతూ కంది, వరి, శనగ, మినుము, బొబ్బర పంటలలో వచ్చే పురుగులు, తెగుళ్ళ యాజమాన్యం గురించి వివరించారు. రైతులందరూ ఈ తెగులు గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రబీ సీజన్లో వేసే శనగ విత్తన శుద్ధి చేసుకోవాలని, దీని వలన శనగ పంటలో నేల ద్వారా వచ్చే తెగుళ్ళ నివారించగలమని తెలిపారు. వరి, పెసర, మినుము వంటి పంటలలో వచ్చే తెగుళ్లు, పురుగులను తెలిపి వాటి నివారణ చర్యలను తెలియజేశారు. మిరపలో తెగుళ్ళ యాజమాన్యం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఏ.మనీషా, షేక్ ఆసీఫా బేగం,రైతులు పాల్గొన్నారు.

## పొగాకు బదులు రైతులు అంతర్గత పంటలపై దృష్టి సారించాలి

### – కనిగిరి వ్యవసాయం సంచాలకులు వెంకటరమణ

**కనిగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త**

పొగాకు బదులు రైతులు అంతర్గత పంటలపై దృష్టి సారించాలని కనిగిరి వ్యవసాయ సంచాలకులు ఈ.వెంకటరమణ తెలిపారు. బుధవారం మండలంలోని మారెళ్ళ, తలకొండపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ అంతర్గత పంటలు శనగ, మిను, అలసంద తక్కువ కలిగిన పంటలను విత్తుకోవాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయాధికారి ప్రకాష్రావు మాట్లాడుతూ ప్రస్తుతం వరి, మినుము, కంది పంటలలో యాజమాన్య పద్ధతులు, చీడపురుగుల నివారణ సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. రైతులు సేంద్రియ ఎరువులు వాడినట్లయితే అధిక దిగుబడిని పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పుల్లయ్య, వీఏఏలు సాయి ప్రియ, కళ్యాణ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి లక్ష్యాలను పూర్తి చేయాలి

### – ఎంపీడీఓ హనుమంతరావు



**కనిగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త**

కనిగిరి మండల ఉపాధి హామీ సిబ్బంది కూలీలకు 100 శాతం పనులు కల్పిస్తూ లక్ష్యాలను చేరుకోవాలని ఎంపీడీఓ హనుమంతరావు అన్నారు. బుధవారం కనిగిరి ఉపాధి హామీ కార్యాలయంలో ఇన్ఛార్జ్ ఏపీవో షేక్ జహంగీర్ భాష ఆధ్వర్యంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ హనుమంతరావు, ఇన్ఛార్జ్ ఏపీవో జహంగీర్భాష మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో మెరుగైన వసతులు కల్పించాలని కోరారు. క్యాటిల్ షెడ్స్, సోక్ పిట్స్, పాంపాండ్స్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో కూలీలు వలసలు పోకుండా పనులు కల్పించి వారికి నైపుణ్యాత్మకమైన పనులు కల్పించాలన్నారు.

## కోనంకి రమణయ్యను పరామర్శించిన దద్దాల

**కనిగిరి, నవంబర్ 20, ప్రభాతవార్త**

కనిగిరి మండలం పునుగోడు పంచాయతీకి చెందిన కోనంకి రమణయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు కోల్పోయి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో బుధవారం కనిగిరి వైసీపీ ఇన్ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, సీనియర్ నాయకులు ఆదినారాయణరెడ్డి, లక్కిరెడ్డి హనుమారెడ్డి, పునుగోడు సర్పంచ్ తిమ్మయ్య, వెలిగండ్ల సీనియర్ నాయకులు వల్పాటి భాస్కర్రెడ్డి, గొట్లెల శ్రీను, కొండారెడ్డి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తివారి నిశ్చితార్ధ వేడుకల్లో పాల్గొన్న గొర్రెపాటి, దారపనేని



**పామూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి వెంకట రాజా ధర్మపత్ని బుజ్జమ్మ దంపతుల ఏకైక కుమారుడు గుత్తి అనిల్ కుమార్, కొత్తపల్లుల వాస్తవ్యులు సుంకరి రాంబాబు ధర్మపత్ని అంజలి దంపతుల కుమార్తె లక్ష్మీ యశ్వినిల నిశ్చితార్ధ వేడుకలు ఒంగోలు పట్టణంలోని విష్ణు ప్రియ కన్వెన్షన్ హాల్లో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్ధ వేడుకల్లో పలువురు ప్రముఖులు గొర్రెపాటి శ్రీనివాసరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ, కనిగిరి నియోజకవర్గ బీజేపీ ఇన్ఛార్జ్ కొండిశెట్టి వెంకటరమణయ్య, ఉప్పలపాటి హరిబాబు, సీఎస్పురం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బొల్లా నారాయణరెడ్డి, పామూరు మాజీ సర్పంచ్ కావలి వెంకట సుబ్బయ్య, పామూరు ఉప సర్పంచ్ యాదాల సాయికిరణ్, పోతురాజు వెంకటరత్నం, పాలపర్తి వెంకటేశ్వర్లు, గద్దె సుధాకర్ దంపతులు మేనమామ చలివేంద్రం సుబ్బారావు దంపతులు, తమ్ముడు పామూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుత్తి రమణయ్య దంపతులు, ఓగూరి నరసింహారావు, వరికూటి చిరంజీవి బ్రదర్స్, ఆళ్లగడ్డ నరసింహులు, డివిపాలెం చిన్న హజరత్, గుత్తివారి కుటుంబ సభ్యులు, సుంకరి వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## మతతత్వ పార్టీని అంతం చేయటమే కమ్యూనిస్టు లక్ష్యం

### – సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్



**పామూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**

మతతత్వ బీజేపీ పార్టీని ఇంటికి సాగనంపడమే కమ్యూనిస్టు లక్ష్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండ్ల వెంకటేశ్వర్లు నగర్ పేరుతో సీపీఎం 4వ మహాసభ పట్టణంలోని అమ్మ ఫంక్షన్ హాల్లో షేక్ ఖాదర్ భాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ రాష్ట్రం ప్రభుత్వాలు ఏర్పడి ప్రజలపై అధిక భారాలు మోపుతున్నారు. జాతీయ ఉపాధి పథకంలో కూలీలకు క్రమకు తగ్గ ఆదాయం రావడం లేదని అన్నారు. బీజేపీ ప్రభుత్వంలో ప్రభుత్వాస్తులను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తుందని ఆరోపించారు. సీపీఎం ఆధ్వర్యంలో రాబోవు రోజుల్లో ప్రజా పోరాటాలు చేయుటకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సీపీఎం సీనియర్ నాయకులు ఎస్కే మీరావలి ముందుగా జెండా ఆవిష్కరించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి కార్యదర్శి సయ్యద్ హనీఫ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల వెంకటేశ్వర్లు చిత్రపటానికి సీపీఎం నాయకులు విశ్రాంతి పూలమాల వేసి నివాళులర్పించారు.

## అసెంబ్లీలో మంచినీటి సమస్యపై గళమెత్తిన ఎమ్మెల్యే అశోక్రెడ్డి



**గిద్దలూరు, నవంబర్ 20 ,ప్రభాతవార్త**

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మంచినీటి సమస్యపై అసెంబ్లీలో గళమెత్తారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో దేశమంతటా స్వచ్ఛమైన నీరు అందించే జలజీవన్ మిషన్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి ఏ సమయానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తారని రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ను కోరారు. గిద్దలూరు నియోజకవర్గంలో నీటిఎద్దడి అధికంగా ఉందని జలజీవన్ మిషన్ ద్వారా గిద్దలూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రతి గృహానికి మంచినీరు అందించేందుకు సహకరించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ను అసెంబ్లీలో ఆయన కోరారు.

## కాణిపాక వరసిద్ధి వినాయకుడిని దర్శించుకున్న యారవ మిత్రబృందం



**పామూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**

మహిమాన్వితమైన కాణిపాక వరసిద్ధ వినాయకుడిని ప్రముఖ పారిశ్రామిక వేత్త, టీడీపీ యువనేత యారవ శ్రీనివాసులు బుధవారం ప్రాత:కాల సమయంలో దైవదర్శనం గావించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పామూరు మండల ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని సర్వవిఘ్నాలకు మూలమైన విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని యారవ శ్రీనివాసులు కోరారు. యారవ శ్రీనివాసులు వెంట టీడీపీ నాయకులు, 7వ వార్డు మెంబరు పిడుగు శ్రీనివాసులు, గుత్తి మహేష్, పాలపర్తి రమణయ్య, పోలు బాలగురవారెడ్డి తదితరులు పాల్గొని ఆ దేవదేవునికి ప్రత్యేక పూజలు గావించారు.

## మాలధారులకు బిక్ష ఏర్పాటు చేసిన డాక్టర్ గద్దె ఏడుకొండలు



**పామూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**

అయ్యప్పస్వామి దేవస్థానం నందు వివిధ మాలలు ధరించిన 600మంది స్వాములకు ప్రముఖ వైద్యులు గద్దె ఏడుకొండలు బుధవారం నాడు బిక్ష ఏర్పాట్లు గావించారు. తన కుమారుడు డాక్టర్ సాయి త్రినాథ్ జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 20వ తేదీన శాశ్విత అన్నదాన కార్యక్రమం కింద లక్ష నూటహేరు విరాళం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి దీక్షపరులు, శివస్వాములు, ఆంజనేయస్వాములు, వెంకటేశ్వరస్వాములకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బిక్ష వితరణ సందర్భంగా ఆలయ ప్రత్యేక ప్రధానార్చకులు చిమట పట్టాభి స్వామి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్దె వెంకటరత్నం జ్ఞాపకార్ధం కుమారుడు సాయి త్రినాథ్తో పాటు ఏడుకొండలు ధర్మపత్ని హైమావతి కుమారుడు ఉమేష్రత్నలకు ఆలయ మర్యాదలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంభాలరోశయ్య స్వామి, దుగ్గిరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి స్వామి, పేరం రఘునాధరెడ్డి, ఒగూరి ఏడుకొండలు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## పోటీల్లో ప్రతిభచూపిన స్పందన విద్యార్థులు



**రాచర్ల, నవంబర్ 20 ,ప్రభాతవార్త**

గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధరకాల పోటీలన్నింటిలో రాచర్ల స్పందన పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభచూపి విజేతలుగా నిలిచారు. రాచర్ల శాఖాగ్రంధాలయం ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంధాలయ వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహించగా అకాడమిక్ మరియు నాన్ అకాడమిక్ పోటీలను నిర్వహించారు. విద్యాసంస్థల విదార్థులు అన్ని కేటగిరీలలో బహుమతులు సాధించారని పాఠశాల డైరెక్టర్ సుధీర్ కుమార్ రెడ్డి తెలిపారు. క్విజ్ పోటీలో కె రిహానా, ఎస్ ప్రణీతబాబి, ఇ రిషిత, కె రేవంత్, వి నాగ సురేంద్రలు ప్రధమ బహుమతి, డిబేట్లో ప్రధమ బహుమతి షేక్ మొబీనా, తృతీయ బహుమతి ఎం మధు అచల, కబడ్డీ పోటీల్లో ఎస్ పి అజ్మల్, షేక్ ఇమ్రాన్, షేక్ ఇస్మాయిల్, షేక్ సమ్మద్లు, పాటల పోటీల్లో ఎస్ ప్రణీత బాబి ద్వితీయ బహుమతి, చిత్రలేఖనం పోటీల్లో ఎస్ ప్రణవి తృతీయ బహుమతి సాధించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు రాచర్ల గ్రంధాలయ నందు మండల ఉన్నతాధికారుల చేతులమీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.


## పంటమార్పిడితో తక్కువ పెట్టుబడితో అధికలాభాలు పొందవచ్చు



**రాచర్ల, నవంబర్ 20 ప్రభాతవార్త**

రైతులు పంటమార్పిడి చేపట్టడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయ శాఖాధికారి షేక్ అబ్దుల్ రఫిక్ అన్నారు. మండలంలోని చినగానిపల్లె, జెపి చెరువు గ్రామాల్లో బుధవారం ఆయన రైతులతో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వలన ఆరోగ్యం దెబ్బతినడంతోపాటు ట్రాన్స్ఫర్ ఆగిపోతే నష్టాలను చవిచూడాల్సి వస్తుందని పంటసాగుచేసే రైతులు ఆలోచించుకోవాలని సూచించారు. పొగాకు పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు అయిన కంది, పప్పుశనగ, మినుములు, తదితర పంటలు పండిస్తే తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని తద్వారా రైతులు కూడా ఆశించిన స్థాయిలో ఆనందంగా ఉంటారని అన్నారు. కాబట్టి ప్రతి రైతు తమ పంటలసాగులో పంటమార్పు తప్పక చేపట్టాలని ఆయన కోరారు. మొక్కజొన్న పండించే రైతులు కంపెనీవారి నుండి ఖచ్చితంగా అగ్రిమెర్ చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వాఆరా ప్రభుత్వం అందించే పధకాలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ గ్రామ సహాయకులు సిహెచ్ సాయిలక్ష్మీ, కె గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్లో పురుగులు



**గిద్దలూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలోని సంజీవరెడ్డి నగర్ ఎస్టి కాలనీలో ఓ కుటుంబానికి చేదు అనుభవం ఎదురైంది. సంజీవరెడ్డి నగర్ సమీపలోగల వాటర్ ప్లాంటు నుండి 2రోజుల క్రితం మినరల్ వాటర్ కొనుగోలు చేసిన ఆ కుటుంబ సభ్యులకు వాటర్లో పురుగులు కనిపించాయి. పురుగులను గమనించని కుటుంబ సభ్యులు 2రోజుల నుంచి ఆ నీటిని త్రాగినట్లు బుధవారం తెలిపారు. మినరల్ వాటర్ ప్లాంటు యజమానులు నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే వాటర్లో పురుగులు వస్తున్నాయని ఆరోపిస్తున్నారు. బబుల్ మినరల్ వాటర్ (20లీటర్లను) రూ.15 నుండి రూ.20లు వెచ్చించి కొనాల్సిన పరిస్థితి ఉందని వాటిలో కూడా పురుగులు రావడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా విచ్చలవిడిగా మంచినీటిని అమ్మకాలు జరిపి లాభాలుగడిస్తున్న వాటర్ ప్లాంట్లపై ఉక్కుపాదంమోపి ప్రజలకు స్వచ్ఛమైన మినరల్ వాటర్కు నిర్ణీత ధరను కేటాయించి విక్రయించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## చేయి చేయి కలుపుదాం బంగాలు బాల్యాన్ని సాధిద్దాం

### – యంఇవో పి.ఆంజనేయులు



**యర్రగొండపాలెం,నవంబర్20,ప్రభాతవార్త**

యర్రగొండపాలెం పట్టణంలోని కస్తూర్బి, ప్రభుత్వఉన్నత పాఠశాలలో బుధవారం బంగారు బాల్యం కార్యక్రమం నిర్వాహించడం జరిగిందని మండల విద్యాశాఖధికారి పి.ఆంజనేయులు తెలిపారు.పట్టణంలోని కస్తూర్బిబాలిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిదిగా యంఇవో హజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఈ రోజు చేయి చేయి కలుపుదాం బంగారు బాల్యం సాదిద్దం అనే నినాదాంతో విద్యార్థులతో బంగారు బాల్యంఅకృతి,మానవ హారంతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.పిల్లల హక్కులను ప్రోత్సహించడం,వారి విద్య,శ్రేయస్సుకి పాటుపడటంతోపాటు,పోషకాహారం,ఇంట్లో సురక్షితమైన వాతావరణం అందించడం వంటి భాద్యతలు తల్లి దండ్రులు తీసుకోవాలని అన్నారు.పేదరికం, నిరక్షరాస్యత,ఆరోగ్య సంరక్షణ, బాల కార్మికులుగా మారడం వంటి పిల్లలు ఎదర్కొంటున్న సవాళ్లపై ఆవగాన పెంచుతుంది అన్నారు.బాలలకు నాణ్యమైన విద్యను అందించాలని లింగ సమానత్వం సాధించి బాలకల సాధికారతను పెంపొందించాలని,బాల్యవివాహాలను నియంత్రిద్దామమని బాల్య వివాహాలను లేని య ర్రగొండపాలన్ని తీర్చిదిద్దాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కసూర్తిభ పాఠశాల ప్రిన్సిపాల్ తిరుమలదేవి,హెచ్ఎం రమాదేవి,యంఇవో 2 మల్లునాయక్,సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు మరియబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంభాపురం బాలత్రిపురసుందరిదేవి ఆలయంలో హుండీ చోరీ

### – రూ.20 వేలకు పైగా అపహరణ



**కొనకనమిట్ల, నవంబర్ 20, ప్రభాతవార్త**

మండలంలోని అంభాపురం బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలో హుండీని గుర్తు తెలియని దొంగలు పగలగొట్టి అందులో ఉన్న రూ.20వేలకు పైగా నగదును అపహరించుకు పోయారు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గుప్త నిధుల తవ్వకాల కోసం వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోని హుండీని పగలగొట్టి నిధులను అపహరించుకుని వెళ్లి ఉంటారని చెబుతున్నారు. కార్తీక మాసం సందర్భంగా దర్శనానికి వచ్చిన భక్తులు హుండీలో కానుకలు రూ.20వేలకు పైగా వేసి ఉండవచ్చని అంటున్నారు. గతంలో కూడా ఆలయంలో చోరీ జరిగినట్లు చెబుతున్నారు.

## రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

### – ఏవో జవహర్లాల్ నాయక్



**పెద్దదోర్నాల, నవంబర్ 20, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండలంలోని పెద్దబొమ్మలా పురం, చిన్నగుడిపాడు గ్రామాల్లో వ్యవసాయ శాఖఆధ్వర్యంలో బుధవారం పొలం పొలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.జవహర్లాల్ నాయక్ శనగ, మిరప, మినుము, జొన్న పంటలను సందర్శించడం జరిగింది. ప్రస్తుతం మినుము పంటలో ఆకు ముడత పురుగును గమణించడం జరిగింది. ఈ పురుగు ఆకుల అంచుల వెనుకకు ముడుచుకుని మెలికలు తిరిగి గిడస బారి మినుము పంటలో అకుముడత తెగులు రాలిపోతాయి. ఆకులు అడుగు భాగంలోని ఈనెలు రక్తపు ఎరుపు రంగును పోలిఉంటాయి. ఈ పురుగు నివారణకు ఏసీఫేట్ 1 జిమ్ లేదా పిప్రోనిల్ 2 ఎంఎల్, డయోమిథోట్ 2 ఎంఎల్ లేదా థయోమాక్సిమ్ 0.2 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే మిరపలో కొమ్మ ఎండు తెగులను గురించి వాడాల్సిన మందుల గురించి తెలియజేశారు. ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం కింద మినుము రూ.103లు, మొక్క జొన్న రూ.105, జొన్న రూ.60లు, ఎండు మిరప రూ.525, వరి రూ.215,శనగ రూ.368, ఎకరానికి రైతులు పంటలకు భీమా సీఎస్సీ సెంటర్ నందు నమోదు చేసుకోవాలని, నమోదుకు ఆఖరు తేదీ వచ్చే నెల 15వ తేదీ లోపు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోఏఈఓ చైతన్యకుమార్,వీహెచ్ఏ నీలానాయక్,వీఏఏ హరిజననాయక్,రైతులు పాల్గొన్నారు

## గ్రంధాలయాలకు వెళ్లి చదువుకొని జ్ఞానం పెంచుకోండి

### – ఎస్సై వి.మహేష్



**పెద్దదోర్నాల, నవంబర్ 20, ప్రభాతవార్త**

గ్రంధాలయాలకు వెళ్లి భాగా చదువుకుని జ్ఞానం పెంచుకోవాలని పెద్దదోర్నాల ఎస్సై వి.మహేష్ విద్యార్థులకు సూచించారు. గ్రంధపాలకుడు దొండేటి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు జరిగిన జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు బుధవారం ముగిశాయి. సందర్భంగా జరిగిన వివిధ ఆట, పాటల, వ్యాసరచన, సాంస్కృతిక మున్నగు పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎస్సై వి.మహేష్, సర్పంచ్ చిత్తూరు హారికలు బహుమతులు ప్రధానం చేశారు. ఎస్సై వి.మహేష్ మాట్లాడుతూ గ్రంధాలయాలలో జ్ఞాన సంపదతో కూడిన పుస్తకాలు ఉంటాయని, తమ రెగ్యులర్ చదువుతో పాటు సెలవు దినాలలో కూడా గ్రంధాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానం పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిత్తూరు హారిక, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్ సురేష్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ బాలకృష్ణ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సొంటి వెంకట నారాయణరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు, గ్రంధపాలకుడు సుబ్బారెడ్డి తదితరులు గ్రంధాలయాల వలన విద్యార్థులకు జరిగే ప్రయోజనాలు గురించి వివరించారు.

## సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలి



**బల్లికురవ, నవంబర్ 20, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ కార్యాలయంలో విధి నిర్వహణలో పాలుపంచుకునే సిబ్బంది సమయపాలనకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీఓ కుసుమకుమారి అన్నారు. బుధవారం మండలంలోని వల్లాపల్లి గ్రామంలో సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్న భోజన వివరాలు, విద్యార్థుల సంఖ్య, గర్భిణీ స్త్రీల యొక్క వివరాలు, వారికి అందజేస్తున్న పౌష్టికాహార కిట్లు అంశాలపై అంగన్వాడీ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె వెంట స్థానిక పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు



**హనుమంతునిపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**

హనుమంతునిపాడు గ్రంధాలయం నందు 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రంధపాలకుడు అహ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి రమణయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంధాలయాన్ని ఉపయోగించుకుని జ్ఞానాన్ని పెంచుకోవాలని గ్రంధాలయం విజ్ఞాన నిలయం అని, వాటిలోని పుస్తకాలను అందరూ తప్పనిసరిగా చదవాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడుతూ పుస్తక పఠనం ఎంతో విలువైందని, ప్రతి రోజు గ్రంధాలయానికి వెళ్లి పుస్తక పఠనం చేయాలని కోరారు. తదనంతరం 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరిగిన వ్యాసరచన, వకృత్వం, డ్రాయింగ్, రన్నింగ్, స్కిప్పింగ్, కుర్చీలాటల పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు పుస్తకాలు, సర్టిఫికేట్స్ అందజేశారు. విద్యార్థులు ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

### – ఎస్సై కే.మాధవరావు



**హనుమంతునిపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఎస్సై కే.మాధవరావు అన్నారు. మండల పరిధిలోని వేములపాడు, మహమ్మదాపురం పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాల నివారణలో యువత పాత్ర, డ్రగ్స్ వ్యతిరేక పనులు, మహిళలపై నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు సైబర్ నేరగాళ్ల భారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోన్లో ఎవరైనా బ్యాంకు ఖాతాల వివరాలు లేదా ఓటీపీ అడిగితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పవద్దన్నారు. అదే విధంగా ఫోన్ లేదా మెయిల్ ద్వారా వచ్చే వెబ్సైట్లను ఓపెన్ చేయవద్దని దీంతో సైబర్ నేరాలను మన ఫోన్లో కంప్యూటర్లు హ్యాక్ చేసి డేటా మొత్తం సేకరిస్తున్నారని అన్నారు. అదే విధంగా ప్రమాద పరిస్థితుల్లో దొంగలు అనుమానితులు ఆకస్మిక దాడి చేసినప్పుడు డయల్ 100 కు సమాచారం అందిస్తే వెంటనే పోలీసులు పది నిమిషాల్లో అక్కడికి చేరుకుని సహాయం అందిస్తారని అన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధన గురించి అవగాహన కలిగి ఉండాలని రహదారి నియమాలు పాటించే వాహనాలు నడపాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి కుటుంబాలనుఅనాధలు చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ



**రాచర్ల, నవంబర్ 20 ప్రభాతవార్త**

బాలల వారోత్సవాల సందర్భంగా రాచర్ల ఏబిఎన్ పాలెంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాద్యాయురాలు వసంత స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి వారికి బహుమతుల ప్రదానం కార్యక్రమం చేపట్టి ఆ కార్యక్రమానికి మండల ఎంఈఓలను ఆమె ఆహ్వానించి వారిచేతులమీదుగా విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేయించారు. కార్యక్రమం అనంతరం వారు విద్యార్థులను దీవించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంటల భీమా పథకంలో చేరండి

**దొనకొండ,నవంబర్ 20,ప్రభాతవార్త**




ప్రస్తుత రబీ సీజన్లో పంటలు సాగు చేసే రైతులందరు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో నిర్ణీత ప్రీమియం చెల్లించి సభ్యులుగా చేరాలని మండల వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీ నారాయణ తెలిపారు. బుధవారం రామాపురం,పడమర లక్ష్మీపురం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు పంటల భీమా పథకం గురించి వివరించారు. అనుకూల వాతావరణం పరిస్థితులలో రైతులు సాగు చేసిన పంట నష్టపోతే భీమా వర్తిస్తుందని కనుక ప్రభుత్వం నిర్ణయించిన నామా మాత్రపు ప్రీమియం చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు. పప్పు శనగ ,మినుములు ,జొన్న,ఎర్ర మిరప,మొక్కజొన్న పంటలకు భీమా కోసం డిసెంబర్ 15వ చివరి తేదీ వరి పంటకి డిసెంబర్ 31 వరకు చెల్లించవచ్చన్నారు. శనగ పంట గ్రామం యూనిట్‌గా వరి,జొన్న,ఎండు మిరప,మినుము పంటలని మండలం యూనిట్‌గా ,మొక్కజొన్న పంటని జిల్లా యూనిట్‌గా ప్రతిపాదించారన్నారు. రైతులు రబీ పంట కాలంలో సాగు చేసిన పంటలకు మాత్రమే ప్రీమియం చెల్లించాలని కోరారు. ప్రీమియం చెల్లించి పంటలను ఖచ్చితంగా ఈ పంటలో నమోదు చేయించుకోవాలని కోరారు. పంట సాగు చేయకుండా ప్రీమియం చెల్లిస్తే భీమా పథకం వర్తించదని తెలిపారు.భీమా ప్రీమియం చెల్లించిన పంటల వివరాల్ని రబీ సీజన్ చివర్లో ఈ పంట నమోదుతో సరిపోల్చుతారన్నారు.బ్యాంకులోలోన్ తీసుకున్న రైతుల అంగీకారంతో ప్రీమియం మినహాయిస్తారన్నారు. లోన్ తీసుకోకుండా సాగు చేసిన రైతులు మీ సేవా కేంద్రంలో ప్రీమియం చెల్లించాలని లేదా ఏ పంట సాగు చేస్తారో ఆ పంటకి నిర్ణయించిన ప్రీమియంని సంబంధిత కంపెనీ పేరున డిడి తీసి రైతు సేవా కేంద్రంలో అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల రైతులు ,గ్రామ వ్యవసాయ సహాయకులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# ఎనిమిది మంది పేకాట రాయుళ్ల అరెస్ట్

**సింగరాయకొండ,నవంబర్ 20,ప్రభాతవార్త**



మండలంలోని పాత సింగరాయకొండ గ్రామంలోని రైల్వేట్రాక్ సమీపంలో పేకాట నిర్వహిస్తున్నారన్న సమాచారంతో ఎస్సై బి.మహేంద్ర తన సిబ్బందితో పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు. ఈ శిబిరం వద్ద ఎనిమిది మంది పేకాట రాయుళ్ళను అదుపులోనికి తీసుకొని వారి వద్ద ఉన్న 9005 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచన్నుట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో పేకాట,కోడి పందెం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ దాడులలో ఏఎస్సై ,కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీల్లో సత్తా చాటిన శ్రీ విద్యానికేతన్



**సింగరాయకొండ,నవంబర్ 20,ప్రభాతవార్త**

బాలోత్సవాలు కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మూడు రకాలు పోటీలలో స్థానిక శ్రీ విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థినిలు జిల్లా స్థాయిలో సత్తా చాటారు. బుధవారం ఒంగోలులో జరిగిన జిల్లా స్తాయి పోటీలలో ప్రథమ స్థానం స్లోగన్స్ లో,ద్వితీయ స్థానం లోగో మేకింగ్ ,తృతీయ స్థానం ఎలాక్యూషన్‌లో విద్యార్థులు విజయం సాధించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం ,అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశభవితకు బాలల పురోగతి ప్రధానమని బాలబాలికలు వారి మధ్య అంతరాలను అసమానతలను అధిగమించి అన్నీ రంగాల్లో రాణించాలని అన్నారు. విద్యార్థులు వారి హక్కులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో బంగా రు బాల్యం ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్‌కుమార్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు ఉన్నారు కానీ కార్యకర్త లేదు

### - మరో కేంద్రంలో కార్యకర్త ఉంది కానీ చిన్నారులు లేరు

### - ఇదీ జేపిచెరువు అంగన్‌వాడీల పనితీరు

**రాచర్ల, నవంబర్ 20 ప్రభాతవార్త**






జేపిచెరువు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు అస్తవ్యస్తంగా ఉంది. ఒక అంగన్‌వాడీ కేంద్రంలో 10మంది చిన్నారులతోపాటు ఆయా ఉండగా మరో అంగన్ వాడీ కేంద్రంలో అంగన్ వాడీ కార్యకర్త ఉండి కానీ చిన్నారులు మాత్రం ఒకరు లేరు. అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ ఈ విధంగా ఉండగా ఐసిడిఎస్ సిడిపిఒ మరియు సూపర్‌వైజర్లు ఎక్కడ ఉన్నారో ఏం చేస్తున్నారో అసలు ఉన్నారో లేదో కూడా అర్థం కావడం లేదు. నిజంగా అధికారుల పర్యవేక్షణ సక్రమంగా తరచూ జరుగుతూ ఉంటే అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు ఇంత అధ్వాన్నంగా ఎందు కుంటుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఊరిచివర ఉన్న అంగన్ వాడీ కేంద్రంలో అక్కడ పనిచేస్తున్న కార్యకర్త కృష్ణవేణి దాదాపు 20రోజుల నుండి అంగన్‌వాడీ కేంద్రానికి రావడం లేదని తెలిసింది. ప్రస్తుతం చిన్నారుల బాధ్యత కేవలం అక్కడ పనిచేసే ఆయా చూస్తున్నట్లు పలువురు మహిళలు తెలిపారు. ఇక పౌష్టికాహార విషయం పంపిణీ ఎలా జరుగుతుందో ఎవరికి జరుగుతుందో ఎప్పుడు జరుగుతుందో అది అధికారులకే తేల్చాల్సి ఉంది. మరో అంగన్ వాడీ కేంద్రంలో కె రాజేశ్వరి అనే కార్యకర్త మాత్రమే ఉండగ చిన్నారులు మాత్రం వెతుకుదామన్నా కనిపించలేదు. పైగా ఒంటిగంటకు అంగన్ వాడీ కేంద్రానికి తాళంవేసి బయటకు వెళ్ళిపోయింది. ఓ వార్త ప్రతినిధి విలేకరి అటు సైడ్‌గా వెళ్తూ అంగన్‌వాడీ కేంద్రం ఎక్కడ, పిల్లలు ఎక్కడ అని ఆరాతీయగా అతని మాటలు విన్న ఆమె కేంద్రానికి చేరుకొని తాళం తీయడం ఆమెవంతయింది. చిన్నారుల గురించి అడిగితే ఇప్పుడే ఆయమ్మ బయటకు తీసుకెళ్ళిందని వస్తారని చెప్పడం జరిగింది. ఎక్కడికి వెళ్ళారు అని ఆరాతీస్తే అసలు చిన్నారులు వస్తేకదా ఎక్కడికి వెళ్ళింది అని చెప్పడానికి పలువురు గుసగుసలాడుకోవడం కనిపించింది. అంగన్‌వాడీ కేంద్రాల దుస్థితి ఇంత దారుణంగా ఉంటే సంబంధిత పర్యవేక్షణ అధికారులు ఏం చేస్తున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంగన్ వాడీ కేంద్రాల పనితీరు, కార్యకర్తల బాధ్యతారాహిత్యం వీటికి ప్రధాన కారణం అంగన్ వాడీ కేంద్రాలను ఉన్నతాధికారులు పర్యవేక్షణలోపమేనని అంగన్ వాడీ కార్యకర్తలు ఉన్నతాధికారులతో లోపాయికారి ఒప్పందం చేసుకొని ఈ విధంగా చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# ప్రభుత్వ రాయితీల కోసం ఆధార్ సీడింగ్ అవసరం

**కొండపి, నవంబర్ 20 ప్రభాతవార్త**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న రాయితీలకోసం గ్రామాలలో ఉండే వారు ఆధార్ సీడింగ్ తప్పనిసరిగా చేయించు కోవాల్సి ఉంటుందని దానికోసం గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఒంగోలు జెడ్‌పి సీఈఓ చిరంజీవి సూచించారు. బుధవారం మండల అభివృద్ధి కార్యాలయంలో నియోజకవర్గ ఎంపిడిఓలకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెడ్‌పి సీఈఓ మాట్లాడుతూ 15వ ఫైనాన్స్ నిధులకు సంబంధించి వివరాల గురించి వివరించడం జరిగింది. నాన్‌పేమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) సర్వే గురించి, బయోమెట్రిక్ ఎంతవరకు చేయించారు అన్ని విషయాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రతిఒక్కరు ప్రభుత్వ పథకాలు కావాలంటే ఎన్‌పిసిఐ సర్వే చేయించుకోవాలని అధికారులు ప్రజలకు వివరించాలని అన్నారు. ఇంటింటి సర్వే ఎంతవరకు పూర్తి జరిగింది, సచివాలయాల్లో ఉండే వెల్ఫేర్ వారానికి రెండు రోజులు దగ్గరలో ఉన్న స్కూల్ను విజిట్ చేసి అక్కడ టాయిలెట్స్ ఎలా ఉన్నాయో చూసుకోవాలని అన్నారు. సచివాలయంలో వచ్చే సర్వేను పోర్టల్ ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా కొండపి సిసి రోడ్లను పరిశీలించడం జరిగిందని తెలిపారు. అలాగే కొండపి ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ పరిశీలించారు. కార్యక్రమంలో ఆరుమండలాల ఎంపిడిఓలు పాల్గొన్నారు.

# డిజిటల్ గ్రంధాలయాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

**అద్దంకి , నవంబరు 20 ,ప్రభాతవార్త**



అద్దంకిశాఖాగ్రంధాలయంలో బుధవారం 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఈనెల 14 నుండి 20వ తేదిన ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భం గా వక్తలు మాట్లాడుతూ డిజిటల్ గ్రంధాలయాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు వివిధ పోటీల్లో గెలుపొందిన 100 మందికి బహుమతులు గ్రంధాలయ తరపున హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు డోలా పద్మావతి అందజేశారు. అద్దంకి బిఎస్‌పి అధికార ప్రతినిధి మందా జోసఫ్ గ్రంధాలయానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటమును బహుకరించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డు జిల్లా పరిశ్రమల శాఖ అధికారి తాళ్ళూరి పీటర్, శ్రీ ప్రకాశం బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి డోలా పద్మావతి, బాష్యం పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శాస్త్రి,రవీంద్రభారతి స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎల్‌వి మోహన్, సందిరెడ్డి శ్రీనివాసరావు, జ్యోతి చంద్రమౌళి, రిటైర్డు బ్యాంకు ఆఫీసర్ దివాకర్ దత్తు, ప్రముఖ కార్టూనిస్ట్ బాలు, గ్రంధపాలకుడు సిహెచ్ సుగుణరావు, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. జాతీయ గీతాలాపం, గ్రంధపాలకుని వందన సమర్పణతో కార్యక్రమం ముగిసినది.

# వరి,మొక్కజొన్న మరియు శనగ పంటలకు

## ప్రధానమంత్రి ఫసల్ భీమా చేయించుకోవాలి

**అద్దంకి , నవంబరు 20 ,ప్రభాతవార్త**




వరి, మొక్కజొన్న మరియు శనగ పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. బుధవారం మైలవరం, ఉప్పలపాడు గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయాధికారి మాట్లాడుతూ వరికి 126 రూపాయలు, మొక్కజొన్నకి 105 రూపాయలు, మరియు శనగ పంటకి 84 రూపాయలు ఎకరాకు చెల్లించాలని తెలిపారు. చెల్లింపు గడువు మొక్కజొన్నకి డిసెంబర్ 15వ తేది, వరికి డిసెంబర్ 31 చివరి తేది అని తెలిపారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. రైతులు అందరూ మద్దతు ధరకు అము ్మకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఎస్.దీప్తి, వ్యవసాయ సహాయకులు రఫీ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి హయాంలో రాష్ట్ర ప్రజలపై 20వేల కోట్ల భారం

### - 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత వైసీపిదే

### - మంత్రి గొట్టిపాటి విమర్శ

**అద్దంకి , నవంబరు 20 ,ప్రభాతవార్త**



2019 వరకు మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ వుందని, అనంతరం అధికారం చేపట్టినవైసిపి ప్రభుత్వం విధ్వంసకర నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని వేలకోట్ల రూపాయల నష్టాల్లోకి నెట్టేసిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శాసన మండలిలో బుధవారం సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ రాష్ట్రంలో ప్రస్తుతం విద్యుత్ రంగం ఎదుర్కుంటున్న సమస్యలను వివరించారు. వైసిపి ప్రభుత్వం ట్రూఅప్ చార్జీలను వేసి ఈఆర్సీకి పంపి, రెండు సంవత్సరాలు అలాగే ఉంచేశారని పెర్కొన్నారు. కేవలం వ్యక్తిగత కక్షలతో ఏడెనిమిది మెగావాట్ యూనిట్ల సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారని వెల్లడించారు. రాష్ట్రంలో ఈ విధంగా విద్యుత్ ఉత్పత్తిని నిలిపి చేయడమే కాకుండా, మరోపక్క పవర్ పర్చేజ్‌ల పేరుతో వైసిపి ప్రభుత్వ పెద్దల అనుయాయులకు వేలకోట్ల రూపాయలు దోచి పెట్టారని మంత్రి మండి పడ్డారు. విద్యుత్ రంగం విపత్కర పరిస్థితుల్లో వున్న నేపద్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై వున్న నమ్మకంతో విద్యుత్ రంగంలో 10లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు.

**కోర్టులనూ తప్పుదోవ పట్టించే విధంగా ...**

పవర్ పర్చేజ్‌ల పేరుతో ప్రజల నెత్తిన భారం వేసిన వైసిపి ప్రభుత్వం కోర్టులను కూడ తప్పుదోవ పట్టించే విధంగా చర్యలు చేపట్టిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. బిపిఎల్ ఎందుకు అమలు చేయాలేదని కోర్టు ప్రశ్నించినా కోర్టు వ్యాఖ్యలను గౌరవిస్తూన్నట్లు నటిస్తూనే లైన్లను బిజి పెట్టి ఉత్పత్తి అయ్యే పవర్‌ని కూడ తీసుకోకుండా విద్యుత్ రంగానికి నష్టాన్ని చేశారని మంత్రి వెల్లడించారు. ఇటువంటి వైసిపి ప్రభుత్వ చర్యలతో పెట్టుబడిదారులు రాష్ట్రానికి రావాలంటేనే భయపడే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. గత వైసిపి ప్రభుత్వంలోని సిఎం చర్యలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని వివరించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ గుర్తుచేశారు. గత సిఎం అనాలోచిన నిర్ణయాలతోను ప్రజలపై సుమారు 20వేల కోట్లకుపైగా విద్యుత్ భారం పడిందని వాపోయారు.

**24 గంటలూ నాణ్యమైన విద్యుత్ ...**

రాబోయే రోజుల్లో ప్రజలపై భారం పడకుండా కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. ఫీడర్ లెవల్లో నష్టాలు, రాకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్య పథకం ద్వారా ప్రజలకు 24గంటలు వ్యవసాయానికి 9గంటలు, నాణ్యమైన విద్యుత్‌ను అందించడానికి అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. డిస్కంలో మరింత మెరుగైన పద్ధతిలో విద్యుత్ ఉత్పత్తిని చేయిస్తామని చెప్పారు. అదే విధంగా ఎపి జెన్‌కో ద్వారా రెండు పంప్డ్ స్టోరెజ్ ప్రాజెక్టులతో 2,300మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఆయన స్పష్టంచేశారు. రాబోయే రోజుల్లో పెరిగే విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పిఎస్పిలు, సోలార్, విండ్, హైడ్రల్ వంటి విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు.

**15 వేల కోట్లతో సబ్‌స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, ట్రాన్స్‌మిషన్ లైన్లు ...**

అంతారాయం లేని నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించడానికి 15వేల కోట్లతో 71 సబ్ స్టేషన్ల్, ట్రాన్స్ ఫార్మర్లు, ట్రాన్స్ మిషన్ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. విద్యుత్ వినియోగం పెరిగినా ఇబ్బందులు లేకుండా ఇటువంటి ముందు జాగ్రత్త చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అదే విధంగా కొత్తగా పెట్టుబడులు పెట్టేవారిని ఆహ్వానిస్తున్నామని,రాష్ట్రంలో అభివృద్ధిలో పాలుపంచుకునే అందరినీ ప్రోత్సహిస్తామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# యాదవ కార్పోరేసన్ డైరెక్టర్ మురళీకృష్ణకు

## పుట్టవారిపాలెం టీడీపీ నేతల అభినందనలు

**అద్దంకి రూరల్ ,నవంబర్ 20 ,ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం ఘన విజయం సాదించడంలో కీలక భూమిక పోషించిన కార్యకర్తలకు నామినేటడ్ పదవుల పంపకాలలో భాగంగా పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం వాబనపాలెం గ్రామానికి చెందిన మీసాల మురళీకృష్ణ యాదవ్ కు యాదవ కార్పోరేసన్ డైరెక్టర్ పదవి రావడం పట్ల పుట్టవారిపాలెం టీడీపీ నేతల అభినందనలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ టీడీపీ పార్టీ కోసం కష్టపడిన వారికి న్యాయం చేయడంలో ముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడుకు ఎవ్వరూ సాటిరారన్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును కూడా వారు అభినందించారు. ఈ కారయక్రమంలో మండల సర్పంచుల సంఘ అధ్యక్షులు మరియు పుట్టవారిపాలెం గ్రామ సర్పంచ్ సన్నెబొయిన గరుబ్రహ్మం, మాజీ ఎంపపీ సన్నెబొయిన ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

## గిరిజన జాతుల అభివృద్దికి నడుం కట్టిన ఎంపీడీఓ జోయతిర్మయి

**అద్దంకి రూరల్ ,నవంబర్ 20 ,ప్రభాతవార్త**



ప్రభుత్వ ప్రాధాన్యతే తమ లక్ష్యమని సంతమాగులూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జ్యోతిర్మయి పేరొన్నారు. ప్రభుత్వం పిలుపు మేరకు సమాజంలో అత్యంత వెనుకబడిని కులాలైన గిరిజన జాతుల అభివృద్దే లక్ష్యంగా వారికి ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రాయితీలు , పథకాలు అందేలా చర్యలకు ఎంపీడీఓ శ్రీకారం చుట్టారు. ఏల్చూరు గ్రామంలో గిరిజన కుటుంబాలకు నేరుగా వెళ్లిన ఎంపీడీఓ జ్యోతిర్మయి వారితో మమేకమై మాట్లాడారు. గరిజన కుటుంబాలలో ప్రతి చిన్నారిని పాఠశాలకు పంపాలని వారికి కావలసి అన్నిరాల దృవీకరనలు తాము సిద్ధం చేస్తామని వారికి వివరించారు.రమారామి 50 మందికి పైగా వారి వ్యక్తిగత రికార్డులను సరిచేసి వారికి అన్ని ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యల చేపట్టారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కారయదర్శి పూర్ణచంద్రరావు ఉన్నారు.

# నేడు మిన్నెకల్లులో పర్యటించనున్న శృంగేరి పీఠం

## ఉత్తరాధికారి విధిశేఖర భారతి స్వామి

### - మహామాతృశ్రీ తంగిరాల అనంతలక్ష్మి

### కళ్యాణ మండపం ఆవరణలో అర్చక గృహ శంఖుస్థాపన

**అద్దంకి రూరల్ ,నవంబర్ 20, ప్రభాతవార్త**



అద్వైత పీఠాలలో అత్యంత ప్రశస్తమైన శ్రీ శృంగరి పీఠం ఉత్తరాధికారి విధిశేఖర బారతి స్వామి సంతమాగులూరు మడలం మిన్నెకల్లు గ్రామంలో గువారం పర్యటించనున్నట్లు మిన్నెకల్లు గ్రామంలోని మహామాతృశ్రీ తంగిరాల అనంత లక్ష్మిస్మారక కళ్యాణమండపం ఇన్‌చార్జి మరియు సంతమాగులూరు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ అద్యక్షులు బొల్లినేని రామక ృష్ణ తెలిపారు. మిన్నెకల్లు గ్రామంలో దాతలుసకూర్చిన 1.05 ఎకరాల వస్తీర్ణంలో రమారమి కోటిరూపాయల వ్యయంతో మహామాత ృశ్రీ తంగిరాల అనంత లక్ష్మి స్మారక కళ్యాణ మండపాన్ని బొల్లినేనిరామకృష్ణ పర్యవేక్షణలో నిర్మించారు. కళ్యాణ మండపం ఆవరనలో ఉన్న కాళీ ప్రదేశంలో రమారమి రు. 40 లక్షల వ్యయంతో నిర్మించనున్న అర్చక గ ృహ నిర్మాణ శంఖుస్థాపన శ్రీ శృంగరి పీఠం ఉత్తరాధికారి విధిశేఖర బారతి స్వామి చేతుల మీదుగా జరుగతుందన్నారు. పెద్దలు నిర్ణయించిన ముహూర్తం ప్రకారం ఉదయం 10 గంలకు శంఖుస్థాపన జరుగుతుందన్నారు. అనంతరం శ్రీ శృంగరి పీఠం ఉత్తరాధికారి విధిశేఖర బారతి స్వామి కళ్యాణ మండపంలో భక్తులకు తత్వబోదలు చేసి ఆశీర్వచనం ఇస్తారని రామకృష ్ణతెలిపారు. ఈ కార్యక్రమానికి బాపట్ల, పల్నాడు జిల్లాల సరిహద్దు గ్రామమైన మిన్నెకల్లు గ్రామంలో జరుగు ఈ మహ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీర్వచనాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బాల్యవివాహల నిషేదంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### - ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుష్మరాణి

### - వెల్లలచెరువు పాఠశాలలో కిశోర వికాసంపై అవగాహన

**అద్దంకి రూరల్ ,నవంబర్ 20, ప్రభాతవార్త**




బాల్యవివాహల నిషేదంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుష్మరాణి తెలిపారు. సంతమాగులూరు మండలం వెల్లలచెరువు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కిశోర వికాసంపై అవగాహన కార క్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహల వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. కిశోర బాలికల్లో కలిగే రక్తహీనత నివారణకు తీసుకోవలసి జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సుష్మారాణి, పాఠశాల ప్రదానోపాధ్యాఉలు వెంకటేవ్వరరావు, బోదన బోదనేతర సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు బాజి, జయసుద, విజయమ్మ, తలసి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**పుల్లలచెరువు, నవంబర్ 20, ప్రభాతవార్త**



సమాజంలో పెరుగుతున్న సైబర్‌నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూనే డయల్ -100పై అవగాహన కలిగి ఉండాలని పుల్లలచెరువు ఎస్సై సంపత్ కుమార్ విదార్థులకు సూచించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సహాయం పొందాల్సి వస్తే వెంటనే డయల్ -100కు కాల్ చేయాలని తెలిపారు. మండల కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం పుల్లలచెరువు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్‌ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్‌ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతదీ కూడా సెల్‌ఫోన్‌తోనే లింక్ ఉండడంతో మన సెల్‌ఫోన్ కూడా మన బాంక్ అకౌంట్, పాన్‌కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్‌ఫోన్ నెంబరు అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈమెయిల్, వాట్సప్‌ల ద్వాఆరా వచ్చే బ్లూకలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, ఫోక్సో కేసుల పర్యావసానాలు సిసి కెమెరాల ఉపయోగాలు, సైబర్ నేరాలు, జరుగుతున్న మోసాలపట్ల విద్యార్థులు తమ తల్లిదండ్రులకు నేరుగా తెలియపరచాలని ఎస్సై విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరాలపట్ల ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తుపదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాలపై యువత విద్యార్థులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకోరీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటిఎం, పిన్ నెంబరు, సివీవీ, బాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్‌నేరగాళ్ల భారీన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

# పుస్తకాలు చదవడం వలన జ్ఞానం పెరుగుతుంది


**రాచర్ల, నవంబర్ 20, ప్రభాతవార్త**



పుస్తకాలు చదవడం వలన జ్ఞానం పెరుగుతుందని మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి విద్యాశాఖ అధికారులు వి గిరిధర్‌శర్మ, ఏ శివకోటేశ్వరరావులు అన్నారు. గ్రంధాలయ వారోత్సవాల ముగింపురోజు సందర్భంగా రాచర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం గ్రంధపాలకులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహించగా వారు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంధాలయంలో దినపత్రికలు, వారపత్రికలు, పక్షపత్రికలు, మాస పత్రికలు వాటితోపాటు నవలలు, చిన్నపిల్లల కథల పుస్తకాలు, సైన్స్ విజ్ఞాన దైవాంశిక వివిధ పోటీ పరీక్షల పుస్తకాలు లభ్యమవుతాయని వాటిని చదవడం ద్వారా మంచి జ్ఞానం పెరుగుతుందని అన్నారు. కాబట్టి ప్రతి విద్యార్థి గ్రంధాలయాన్ని ప్రేమించాలని గ్రంధాలయానికి వెళ్ళి అక్కడ ఉన్న పుస్తకాలను చదివి తెలివితేటలు పెంచుకోవాలని తద్వారా భవిష్యత్తులో ఏమి సాధించాలో, ఎలా సాధించాలో నేర్చుకోవచ్చుని అన్నారు. కాబట్టి ప్రతి విద్యార్థి పుస్తకాలు చదవాలనే ఆలోచన కలిగి ఉండాలని అన్నారు. గత వారంరోజులుగా జరిగిన వారోత్సవ కార్యక్రమాల్లో వివిధ రకాల పోటీల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు వారు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి ఐ వెంకటేష్, పశువైద్యాధికారి బి.హరిబాబు, జెడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బిఎల్ రామానాయక్, వైద్యశాఖ ఆరోగ్య అధికారి ఎం ప్రసాదు, కమ్యూనిటీ హెల్త్ కేంద్రం అధికారి ఎన్ రామాంజనేయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విషయమై ఇప్పటి వరకు ఒక్క అధికారి కూడా పట్టించుకోలేదు


**గిద్దలూరు రూరల్, నవంబర్ 20, ప్రభాతవార్త**




గిద్దలూరు మండలంలోని అర్బన్ కాలనీ పవర్ సబ్‌స్టేషన్ రోడ్ మరియు కాలనీ లోపల కొన్ని రోడ్లు పూర్తిగా నిటిమయమై కనిపిస్తున్నాయి. కనీసం ప్రజలు నడవడానికి కానీ చిన్నారులు పాఠశాలలకు వెళ్ళేందుకు కానీ ఈరోడ్లపై వీలు లేకుండా పోయింది. అటువంటి పరిస్థితుల్లో మోటారు సైకిల్స్‌పై వెళ్ళేవారి పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. అర్బన్ కాలనీ ప్రజలు ఇంతగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ఇప్పటివరకు ఆరోడ్లను పరిశీలించేందుకు ఒక్క అధికారి సైతం అటుగా వచ్చిన దాఖలాలు లేవని ప్రజలు విమర్శిస్తున్నారు. అర్బన్‌కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారులు ఇప్పటికైనా అధికారులు రోడ్లను బాగుచేసి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి

**హనుమంతునిపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**



మండల పరిధిలోని మంగంపల్లి గ్రామంలో పరిశపోగు పౌలు కుమారుడు అశోక్ వివాహ వేడుకల్లో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట చీకటి వెంకట సుబ్బయ్య, మురాహరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్గి తెగులు నివారణ చర్యలు చేపట్టండి

**బల్లికురవ, నవంబర్ 20, ప్రభాతవార్త**



వాతావరణంలో వచ్చిన మార్పులు కారణంగా వరి పంటలో స్వల్పంగా అగ్గి తెలుగు లక్షణాలు కనిపిస్తున్నాయని దీని నివారణ కోసం రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారి కుమారి అన్నారు. మండలంలోని అంబడిపూడి, వల్లాపల్లి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె వరి పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. రాత్రులు చలి వతావరణం ఉంటున్నందున బీపీటీ 5204 రకంలో అక్కడక్కడ అగ్గి తెగులు మచ్చలుకనిపిస్తున్నాయని, దీని నివారణకు ట్రై సక్లోజోల్ 120 గ్రాములు పిచికారి చేసుకోవాలన్నారు. వరి కోతకు 40 రోజుల ముందు ఎటువంటి పురుగు మందు పిచికారి చేయకుండా ఉంటే వచ్చే ధాన్యంలో పురుగు మందుల అవశేషాలు ఉండే అవకాశం తక్కువ, కావున రైతులు అనవసరంగా ఎక్కువగా పురుగు మందులు పిచికారి చేయవద్దని కోరారు. రబీ పంటల భీమా, ఆర్ఎస్‌కేల ద్వారా ధాన్యం కొనుగోలు, రబీ ఈ పంట నమోదు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వంశీ, వీపిఏ ప్రవీణ్, శ్రీకాంత్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 108 సిబ్బంది రిలే నిరాహార దీక్షలు

**బల్లికురవ, నవంబర్ 20, ప్రభాతవార్త**



తమ డిమాండ్ల సాధనలో భాగంగా 108 సిబ్బంది రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తూ తమ నిరసనను తెలియజేస్తున్నారు. బుధవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయం వద్ద 108 ఉద్యోగులు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. 49వ జీవోను పునరుద్ధరించాలని, 108 వ్యవస్థను ప్రభుత్వమే నిర్వహించాలని, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో 108 సిబ్బందికి వెయిటేజ్ ఇవ్వాలని, 8గంటల పని విధానాన్ని అమలు చేయాలని. ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ నిరసన తెలియజేశారు. జిల్లా కార్యదర్శిహరిబాబు ఆధ్వర్యంలో జిల్లాలోని విధులలో లేని సిబ్బంది, కమిటీ సభ్యులు గీత దేవి, చందు, కిషోర్, కమలాకర్, రవి, నాగరాజు, కోటయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉపయోగాలను తెలియజేస్తూ విద్యార్థులు ర్యాలీ

**మార్టూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**



మార్టూరు మండలంలోని కొలలపూడి గ్రామంలో జడ్పీహెచ్ స్కూల్‌లోని విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయ పద్దతులు అలాగే వాటి యొక్క ఉపయోగాలు గురించి చెప్పడం జరిగింది. భవిష్యత్‌లో రసాయన వ్యవసాయ పద్దతుల వలన వచ్చే ఆరోగ్య సమస్యలు, వాతావరణ సమస్యల నుండి భూమిని కాపాడుకునేందుకు ప్రకృతి వ్యవసాయం అవసరం అని చెప్పారు. అలాగే విద్యార్థుల చేత గ్రామంలో ప్రకృతి వ్యవసాయ ఉపయోగాల గురించి ర్యాలీ చేపించారు. అలాగే విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయ, రసాయన వ్యవసాయానికి మధ్య బేధాన్ని రైతుల చేత వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌టీ రాజశేఖర్, హెల్త్ అండ్ న్యూట్రిషన్ శశికళ, వేల్యూ చైన్ చంద్రశేఖర్, ఐబీ తులసి, ఎంటీ శివశంకర్, యూనిట్ ఇన్‌ఛార్జ్ రహిమున్, ఐసీఆర్పీ నాగరత్నం, శ్రీనివాసరావు, రాజేశ్వరి, మోడల్ మేకర్ సాంబశివరావు, సీడీఐ వెంకటస్వామి, వీడియో ప్రొడ్యూషన్ దుర్గా ప్రసాద్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లక్ష్యంలేని చదువు వ్యర్థం - కమీషనర్ వెంకటదాస్

**గిద్దలూరు, నవంబర్ 20 ప్రభాతవార్త :**



ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఎంచుకొని దానికి అనుగుణంగా తమ చదువును సాగించాలని లక్ష్యంలేని చదువు వ్యర్థమని గిద్దలూరు నగర పంచాయితీ కమీషనర్ డి వెంకటదాస్ అన్నారు. గ్రంధాలయ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక శాఖ గ్రంధాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా గ్రంధాలయంలోని సరస్వతీదేవి విగ్రహానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మూడు లక్ష్యాలను ఎంచుకోవాలని జన్మనిచ్చిన తల్లిదండ్రులను మనకు దగ్గరకు తీసుకొని శిక్షణ ఇచ్చే విధంగా ఉండాలని, విద్యనేర్పించిన పాఠశాల, కళాశాలల్లో జరుగుతున్న కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా వెళ్ళగలగాలని, జనం పోటీపడే మన సంతకం తీసుకోవాలని ఈ మూడు లక్ష్యాలతో విద్యార్థులు చదువుకుంటే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలిపారు. గ్రంధాలయాలను క్రమం తప్పకుండా సందర్శించి పుస్తక పఠనం అలవరచుకోవాలని అన్నారు. వారోత్సవాల సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధపాలకురాలు ఎన్ఎం ప్రసన్నకుమారి, జనవిజ్ఞానవేదిక రాష్ట్ర నాయకులు పి సుబ్బారెడ్డి, విశ్రాంత ఉద్యోగసంఘం అధ్యక్షులు రవీంద్రరెడ్డి, పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ శివాపురం అంజనేయులు, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు గంజి వీరయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు బి రామిరెడ్డి, డి ముసలి రెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా గురువు బిఎస్ ఎన్ నారాయణ రెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వి నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మాలకార్పొరేషన్ చైర్మన్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న బెల్లంకొండ

**గిద్దలూరు, నవంబర్ 20 ప్రభాతవార్త :**



తాడేపల్లిలో ఏపి మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ లిమిటెడ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పెద్దపూడి విజయ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్చార్జి బెల్లంకొండ సాయిబాబు బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపూడి విజయ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. బెల్లంకొండ సాయిబాబు వెంట జిల్లా కార్యదర్శి లంకా నరసింహారావు, బేస్తవారిపేట మండల అధ్యక్షులు ముంతల మధుసూదన్ రెడ్డి, అలిశెట్టి వెంకటేశ్వర్లు, శంకర్ తదితరులు ఉన్నారు.

## ముగిసిన హజరత్ నాసర్‌వలి స్వామి గంధమహోత్సవ వేడుకలు

**పొదిలిటౌన్, నవంబర్ 20,ప్రభాతవార్త**



మండలంలోని మాదాలవారి పాలెం గ్రామంలో మంగళవారం ప్రారంభమైన హజరత్ నాసర్‌వలి స్వామి గంధమహోత్సవ వేడుకలు బుధవారంతో ముగిసినాయి.మతసామరస్యాని ప్రతీకగా జరుపుకొనే ఈ గంధమహోత్సవ వేడుకలతో మాదాలవారిపాలెం గ్రామం భక్తిపారవశ్యంలో మునిగిపోయింది. స్నేహితులు, బంధువుల రాకతో గ్రామంలో పండుగవాతావరణం నెలకొంది.మంగళవారం రాత్రి దర్గావద్ద కులమతాలకు అతీతంగా భక్తులు పోటెత్తారు.నాసర్‌వలి స్వామిని దర్శించుకొని కొబ్బరికాయలు కొట్టి తమ తమ మొక్కులు తీర్చుకున్నారు.భక్తుల వినోదార్థం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ,తెలుగుదేశం పార్టీల ఆధ్వర్యంలో మూడు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేసి వాటిపై వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఆయా కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి.టీడీపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు ,యువ నాయకులు కందుల విగ్నేష్‌రెడ్డి ప్రసంగించారు.అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు విద్యుత్ ప్రభలపై మాజీ ఎమ్మెల్యేలు అన్నా వెంకట రాంబాబు,ఉడుముల శ్రీనివాసరెడ్డిలు ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పొదిలి ఎస్ఐ వి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ వి వేమన తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.బుధవారం గ్రామస్తులు స్వామివారికి నైవేద్యం సమర్పించుకొనే వరకు ఉపవాసమున్నారు.మధ్యాహ్నం బంధువులను, స్నేహితులను ఆహ్వానించి ఆతిథ్యమిచ్చారు.దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమాల్లో మండల టిడిపి అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి,మీగడ ఈశ్వరరెడ్డి, దామిరెడ్డి అంజిరెడ్డి, తరిగోపుల వెంకటేశ్వరరెడ్డి, మీగడ చిన ఓబులరెడ్డి, షేక్ కాలేషా, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి,ఆనికాళ్ళ ఈశ్వరరెడ్డి, గుంటూరి పిచ్చిరెడ్డి, గుంటూరి శ్రీనివాసరెడ్డి, ఆనికాళ్ళ రాజారెడ్డి, గుంటూరి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దర్శి పట్టణ మంచినీటి స్కిమ్‌కు ప్రభుత్వం ప్రకటించిన అమృత పథకం రూ.121 కోట్లు మంజూరు చేయాలి

### - సీపీఎం దర్శి 7వ మహాసభ తీర్మానం

**దర్శి, నవంబర్ 20, ప్రభాతవార్త**




దర్శి నగర పంచాయతీ ఏర్పాటు చేసి 5 సంవత్సరాలు అయినా అభివృద్ధికి నోచుకోలేదని, అభివృద్ధికి నిధులు విడుదల చేయకుండా ఇంటి పన్నులు, అపరాధ రుసుములు, ఇతర పన్నులు నగర ప్రజలపై 3,4 రేట్లు పెంచడం జరిగిందని, దర్శి పట్టణం సమగ్రంగా అభివృద్ధికి రూ.300 కోట్లు నిధులు విడుదల చేయాలని సీపీఎం కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. సీపీఎం దర్శి 7వ మహాసభ 18 తీర్మాణాలను ఆమోదించిందని తెలిపారు. పట్టణ మంచినీటి స్కీమ్‌కి ప్రభుత్వం ప్రకటించిన రూ.121 కోట్లు విడుదల చేయాలని, కుళాయి కలెక్షన్స్ ఇవ్వాలని, కాటేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని, డ్రైవింగ్ స్కూల్‌కు నిధులు విడుదల చేయాలని, పారిశుధ్య కార్మికులను పెంచాలని, నడికుడి శ్రీ కాళహస్తి రైల్వే లైన్ నిర్మాణానికి రూ.500ల కోట్లు కేటాయించాలని కోరారు. రైతు బజారు నిర్మాణం పూర్తి చేయాలని, దొనకొండ పారిశ్రామిక వాడ తదితర సమస్యలను ప్రస్తావించారు.

**నూతన కమిటీ ఎన్నిక:**

కార్యదర్శిగా సందు వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులుగా తాండవ రంగారావు, కేవీ పిచ్చయ్య, ఉప్పు నారాయణ, ఈమని నాగేశ్వరరావు, టి.రమాదేవి, పొట్లూరి పుల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికలను సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, ఎం.రమేష్, వెల్లంపల్లి ఆంజనేయులు, పీఎఫ్ బాబు ఆధ్వర్యంలో పర్యవేక్షించి నిర్వహించారు.

## శింగన్నపాలెంలో పొలం పిలుస్తోంది

**ముండ్లమూరు, నవంబర్ 20, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని శింగన్నపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం ఏవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రస్తుత పంటల్లో వచ్చే తెగుళ్లు, సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి రవి వెంకన్నబాబు, పశుసంవర్ధకశాఖ వైద్యాధికారి విజయలక్ష్మి ఆయా శాఖల్లోని పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు బాల వెంకయ్య, ఎంపీఈఓ దయాసాగర్ పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యుల మీద దుష్ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**దర్శి, నవంబర్ 20, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు సోషల్ మీడియా లో టీడీపీ, జనసేన కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీద వారి కుటుంబ సభ్యుల మీద చేస్తున్న దుష్ప్రచారాన్ని వికృత చేష్టలపై చర్యలు తీసుకోవాలని దర్శి పోలీసు స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల వైసీపీ అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుమ్మిత అంజిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కేవీ రెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, కౌన్సిలర్స్ మేడగం మోహన్‌రెడ్డి, తుళ్లూరి బాబురావు, మోహన్‌బాబు, ఎంపీటీసీ బండి గోపాల్‌రెడ్డి, కుందురు నరసింహారెడ్డి, అంకాల నాగయ్య, రవి, మసున్ వలి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర విద్యా వికాసానికి తోడ్పడాలి

**దర్శి, నవంబర్ 20, ప్రభాతవార్త**



పాఠశాలలో విద్యార్థులు ఎలాంటి భయానికి, ఇత్తిళ్లకు, ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా చదువుకునే వాతావరణం ప్రభుత్వం కల్పిస్తుందని ప్రకాశం జిల్లా దళిత గిరిజన బడ్జెట్ జిల్లా చైర్మన్ గురజాల రాజేశ్వరరావు అన్నారు. దర్శి పట్టణంలోని సాయి నగర్ నందు దళిత బహుజన రిసోర్సు సెంటర్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతున్న బంగారు బాల్యం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పిల్లలకు బాల్యం మధుర స్మృతులను పొందుతూ పిల్లల ఆలోచన శక్తి, సృజనాత్మకను పెంచుకునే విధంగా తల్లిదండ్రులకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దళిత బహుజన రిసోర్సు సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ గుంటూరు నాగమణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డీబీఆర్‌సీ రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ బాల్య వివాహాల వలన సమాజంలో దురాచారానికి, దారిద్ర్యానికి ప్రతిరూపం, ఇది చదువు ఆట పాటలు గడపాల్సిన బాల్యాన్ని కష్టాల జీవితంలోకి తీసి పెడుతుందని అన్నారు. అనంతరం విద్యార్థుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. సార్డ్స్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ షేక్ ముత్తర్ అబ్బాస్, రిలయన్స్ ఫౌండేషన్ దర్శి మండల ఈడబ్ల్యూ ఆర్.విజయలక్ష్మి, ముండ్లమూరు కోఆర్డినేటర్ డేవిడ్, సుభాషిణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ వినతి

### - దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి

**దర్శి, నవంబర్ 20, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను నిన్న జిల్లా కలెక్టరేట్‌లో దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రాష్ట్ర అసంఘటిత కార్మికుల సంఘం చైర్మన్ కైపు వెంకటకృష్ణారెడ్డి జిల్లా కలెక్టర్‌కు దర్శి నియోజకవర్గంలోని సమస్యలను వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పునాది రాయేసిన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ సత్వర నిర్మాణానికి కృషి చేయాలని, అలాగే దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణానికి పూనుకోవాలని, నియోజకవర్గంలో అనేక గ్రామీణ రోడ్లు మోకాల్లోతు గుంతలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, వాటి మరమ్మతులకు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ నుండి అలాగే జిల్లా పరిషత్ నుండి నిధులు కేటాయించా లని, గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో వృధాగా పోతున్న ఆ నీటిని 20 కోట్లు ఖర్చు చేసి కాలువల ద్వారా తాళ్లూరు మండలానికి ముండ్లమూరు మండలానికి కాలువల ద్వారా సాగునీటి పొలాలకు నీళ్లు వచ్చే కార్యక్రమం చేయాలని, ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని, అనేక సమస్యలను కైపు వెంకటకృష్ణారెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందజేశారు.ఈ విషయాలన్ని నోట్ చేసుకున్న కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. నాతో పాటుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా, సంతనూతలపాడు సమన్వయకర్త జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కలవడం జరిగింది.

## జ్ఞాన సముపార్జనకు గ్రంధాలయాలు దోహదం

**దర్శి, నవంబర్ 20, ప్రభాతవార్త**



దర్శిలోని శాఖా గ్రంధాలయంలో 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా ఏడో రోజు చివరి రోజు బుధవారం వివిధ రకాల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథపాలకురాలు విజయకుమారి అధ్యక్షత వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం, డ్యాన్స్, క్విజ్, వకృత్వం, ముగ్గుల పోటీలు, కథల పోటీలు నిర్వహించారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జడ్పీహెచ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్కే కాలేషా వలి, ఏడీఎన్ న్యూస్ అధినేత జూపల్లి కోటేశ్వరరావు, అట్లూరి రామారావు, ఎస్టీటీ సంఘ సేవకులు జీవిరత్నంలు హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. జ్ఞాన సముపార్జనకు గ్రంధాలయాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీడీసీఎల్ బి.కోటయ్య, వై.పద్మావతి, చెంచులింగం, ఆర్.సుధాకర్, బోషణం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలి - ఎంపీడీఓ వి.జ్యోతి

**మద్దిపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**



విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ వి.జ్యోతి అన్నారు. బుధవారం బంగారు బాలోత్సవం కార్యక్రమం ముగింపు సందర్భంగా మండల కేంద్రమైన మద్దిపాడు కడియాల యానాదయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం మంచి మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఉందని విద్యార్థులు ఉన్నతంగా ఎదగడానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు. మరో ముఖ్య అతిధి తహశీల్దార్ సుజన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి వారికి మంచి భవిష్యత్తు కల్పిస్తున్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ముందుగా మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనం తదితర పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంపీడీఓ తహశీల్దార్, ఎంఈఓల చేతుల మీదుగా బహుమతులు అందించారు. అనంతరం పాఠశాల నుండి సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మానవ హారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంఈఓలు ఎంవీఆర్ ఆంజనేయులు, ఎం.శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్దిరెడ్డి కోటిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

**మద్దిపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**



మండలంలోని ఏడుగుండ్లపాడు శాఖ గ్రంధాలయంలో గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా జరిగిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రంధాలయ నిర్వహణ అధికారి రోహిణి బుధవారం బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం

**మద్దిపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**



మండల పరిధిలోని దొడ్డవరప్పాడు గ్రామ హరిజనవాడలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారి నామాలు(శంఖు, చక్రాలు) ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం మాజీ సర్పంచ్ గోరంట్ల చిరంజీవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమం నందు వేదపండితులు దివి శేషాచార్యులు మంత్రోచ్ఛరణలతో ప్రతిస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల వెంకటరావు, ఉప సర్పంచన ముళ్ళూరి మురళి, గోరంట్ల వెంకటేష్, తెలుగు యువత అధ్యక్షులు చుండూరి రఘురాం, మాజీ ఎంపీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, చుండూరి కిషోర్, మాజీ సర్పంచ్ బొమ్మల రామలింగం, పాటిబండ్ల సుబ్బారావు, వార్డు మెంబరు బొమ్మల శ్రీనివాసరావు, దాసరి శ్రీను, గాలి పేరయ్య, గాలి వెంకటేశ్వర్లు, గోవాడ సురేష్, ఎంపీటీసీ బొమ్మల దాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాంకింగ్ సర్వీసు కల్పించడమే లక్ష్యం

### - ఒంగోలు పోషల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ రాజు

**మద్దిపాడు, నవంబర్ 20, ప్రభాతవార్త**




ప్రతి ఒక్కరికి ఇండియన్ పోస్టు పేమెంట్ బ్యాంక్ సర్వీసులను అందించడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం తపాలా శాఖ అనుసంధానంగా ఇండియన్ పోస్టు పేమెంట్ బ్యాంకును ఏర్పాటు చేయడం జరిగిందని ఈ బ్యాంకు ద్వారా ప్రతి ఒక్కరికి అతి తక్కువ సర్వీసు ఛార్జీల తో బ్యాంకింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఒంగోలు పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ రాజ్ తెలిపారు. బుధవారం కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ పాత్ర భారతదేశంలో అతి ముఖ్యమైందని దేశంలో ఏ పోస్టు బ్యాంకు నుంచైనా డబ్బులు డ్రా చేసుకోవచ్చని అందుకు ఎటువంటి ఛార్జీలు వసూళ్లు చేయరని అన్నారు. ఇప్పటి వరకు దేశంలో రూ.1,50,000 పోస్టు ఆఫీసులో ఈ సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల క్రారం మనరాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ ఉండాలని ఆ బ్యాంక్ ఎకౌంట్ ఎన్పీసీఐ లింక్ చేసుకోవాలని ఉండాలని తెలపడం జరిగింది. ఎంపీడీఓ వి.జ్యోతి మాట్లాడుతూ పంచాయతీల వారీగా గ్రామ కార్యదర్శులు ఎన్పీసీఐ లింకు ఎంత వరకు చేశారు రివ్యూ చేశారు. అనంతరం ఆయా గ్రామ సచివాలయ పరిధిలో క్యాంపులు ఏర్పాటు చేసుకుని ప్రతి ఒక్కరూ ఎంపీసీఐ లింకులను చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయ పరిధిలో ఉన్న ఉద్యోగులు అందరూ కూడా దీనిపై దృష్టి సారించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట యువ పీఆర్‌డీ రఘుబాబు, ఏపీవో ధనుంజయ,టెక్నికల్ ఇంజనీర్ కిషోర్, పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సస్యరక్షణ చర్యలపై అవగాహన

**మార్కాపురం, నవంబర్ 20, ప్రభాతవార్త**




పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులకు మిరప పంటలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై ఉద్యానవన శాఖ హెచ్ఓ రమేష్ అవగాహన కల్పించారు. బుధవారం మండలంలోని బొందలపాడు మాల్యవంతుల పాడు గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించి పలు సూచనలు చేశారు. రబి సీజన్‌లో సాగు చేసిన మిరప పంటకు కూడా ప్రధాన మంత్రి ఫసల్ భీమా ఎకరాకు 525 రూపాయలు చెల్లించి పంటల భీమాలో రైతులు చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది రమణి నాగవేణి, వెటర్నరీ అసిస్టెంట్ రవళి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మల్లయ్య లింగం భవనంలో చర్చాగోష్టి

**ఒంగోలు టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త**

శాస్త్రీయ సామ్యవాద అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 24న ఉదయం 10 గంటలకు మల్లయ్య లింగం భవనంలో చర్చాగోష్టి సంక్షోభంలో పెట్టుబడిదారీ వ్యవస్థ-ఫాసిజం, సామ్యవాదం-ఒక పరిశీలన అంశంపై జరుగును. ప్రధాన వక్తగా ఎపి విద్యాపరిరక్షణ వేదిక కన్వీనర్ డి.రమేష్ పట్నాయక్ పాల్గొని ప్రసంగిస్తారు.

## పెన్షన్‌ల తొలగింపుపై డిప్యూటీ డైరెక్టర్‌కు ఫిర్యాదు

**ఒంగోలు టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త**



పెన్షన్‌ల తొలగింపుపై నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు కాలేషా విజయవాడలో దివ్యాంగుల సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అన్ని అర్హతలు ఉన్నా దివ్యాంగులకు పెన్షన్ అందడం లేదని, స్వంత ఇల్లు, కారు, సాగుభూమి, ఇన్‌కమ్‌ట్యాక్స్ రిటర్న్ సాకుతో పెన్షన్‌లు తొలగించారని వాపోయారు. మండల, జిల్లా అధికారులకు చెప్పుకున్నా స్పందన లేదని, దివ్యాంగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘ నేతలు వెంకటేశ్వరరావు, అమీన్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురం, బసిరెడ్డిపల్లిలో పొలం పిలుస్తోంది

**దర్శి, నవంబర్ 20, ప్రభాతవార్త**



మండలంలోని రామచంద్రాపురం, బసిరెడ్డిపాలెం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వమించారు. ఈ సందర్భంగా ఏవో రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రస్తుత పంటల్లో వచ్చే తెగుళ్లు, సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు పాతలవత్ కోటేశ్వరరావు నాయక్, బసిరెడ్డిపల్లి రైతు సేవ కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకులు చంద్రకాంత్, రైతులు పాల్గొన్నారు.

21-11Pg5f.qxd:21-11Pg5f.qxd 01/01/01 9:37 AM Page 1



# అక్రమ వలసదారులు వెనక్కి..




## కేంద్రాల ఏర్పాటుకు సాగుతున్న భూసేకరణ

**వాషింగ్టన్, నవంబర్ 20:** డొనాల్డ్ ట్రంప్ విజయంతో అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు అమెరికాలో ఏర్పాటు మొదలయ్యాయి. ఇప్పటికే టెక్సాస్‌లో ఇందుకోసం భారీగా భూసేకరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్‌కు ఆ రాష్ట్ర జనరల్ ల్యాండ్ కమిషనర్ డాన్ బకింగ్ హామ్ ఓ లేఖ రాశాడు. టెక్సాస్‌లో 1,402 ఎకరాల భూమిని అక్రమ వలసదారుల బహిష్కరణ కేంద్రాల ఏర్పాటుకు వాడుకోవచ్చని పేర్కొన్నారు. స్టార్ కౌంటీకి 35 మైళ్ల దూరంలో ఈ భూమి ఉందని వెల్లడించారు. దీని చుట్టూ 7,781 అడుగుల దుర్భేద్యమైన కంచెను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. దీంతోపాటు టెక్సాస్‌లో ఆపరేషన్ ఫ్లాట్ ల్యాండ్ పేరిట రియోగ్రాండ్ అనే ద్వీపంలో 170 ఎకరాలను సిద్ధం చేశామని కరుడుగట్టిన నేరగాళ్లను దేశ బహిష్కరణ చేసేందుకు ఈ భూమిని వాడుకోవచ్చని వెల్లడించారు. దీని సమీపంలో అంతర్జాతీయ విమానాశ్రయం, నది ఉన్నాయని తెలిపారు. హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ సహా ఇతర విభాగాలతో ఒప్పందం చేసుకొనేందుకు తమ కార్యాలయం సిద్ధంగా ఉందని తెలిపారు. సరిహద్దులు దాటి వచ్చిన నేరగాళ్ల కారణంగా ఎంతో మంది పిల్లలను కోల్పోయారన్నారు. టెక్సాస్ ల్యాండ్ కమిషనర్ అధీనంలో 1.30 కోట్ల ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అక్రమ వలసలను అడ్డుకొనేలా ఇప్పటికే రియో గ్రాండ్ ద్వీపం సమీపంలోని సముద్రంలో బోయూలతో అడ్డుకట్ట వేయాలని టెక్సాస్ గవర్నర్ జార్జ్ అబాట్ ప్రతిపాదించారు.

అక్రమ వలసదారుల దేశ బహిష్కరణ అంశం ట్రంప్ ఎన్నికల ప్రచారంలో ప్రధాన అస్త్రంగా వాడుకొన్నారు. విజయం తర్వాత కూడా తాను ఇచ్చిన హామీని అమలుచేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో సుమారు 1.1 కోట్లమంది అక్రమ వలసదారులు నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు. వీరిలో వేల మంది భారతీయులున్నారు. వీరిలో చాలా మందిని బైడెన్ ప్రభుత్వం ప్రత్యేక విమానాల్లో స్వదేశానికి చేర్చినా, ట్రంప్ మాత్రం తన వైఖరిని వెల్లడించలేదు.



# ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్

## వాయుకాలుష్యంతో ఢిల్లీ సర్కారు తాజా నిర్ణయం


**న్యూఢిల్లీ, నవంబరు 20:** దేశరాజధాని నగరం ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ క్షీణిస్తోంది. గాలి నాణ్యతా సూచీ 400కిపైగా నమోదు కొనసాగుతోంది. ఈ క్రమంలోప్రభుత్వం 50శాతం ఉద్యోగులు ఇంటినుంచే పనిచేయాలని ఆదేశించింది. కాలుష్య తీవ్రత పెరుగుతున్న క్రమంలో ఈనిర్ణయం అనివార్యం అయిందని పర్యావరణ మంత్రి గోపాల్‌రాయ్‌ప్రకటించారు. దేశ రాజధానిలో పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి ఢిల్లీప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇందులోభాగంగా 50శాతం ప్రభుత్వ ఉద్యోగులు ఇంటినుంచేపనిచేయాలని ఆదేశించింది. బుధవారం సచివాలయం అధికారులతో సమావేశం నిర్వహించిన తర్వాత మంత్రి తన నిర్ణయం ప్రకటించారు. ఢిల్లీలోని మున్సిపల్ కార్యాలయాలు ఉదయం 8.30 నుంచి సాయంత్రం ఐదు గంటలవరకూ, మిగిలిన ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు ఉదయం పదినుంచి సాయంత్రం 6.30 గంటలవరకూ పనిచేస్తాయని అన్నారు. ఇప్పటికే తొమ్మిదో తరగతివరకూ విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహిస్తున్నారు. వాయుకాలుష్యం పెరుగుతున్న క్రమంలో అక్కడిప్రజలు తీవ్రమైన కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నారు. ఈ ఉదయం గాలినాణ్యత సూచీ 422గా నమోదయింది.

చాలాప్రాంతాల్లో 500 మార్కుకూడా దాటింది. ఇప్పటికే పలు విమానాలు, రైళ్లరాక పోకలకు అంతరాయం ఏర్పడింది. దట్టమైన మంచు ప్రభావంతో ఉదయం పూట ఉత్తరాది రాష్ట్రాల్లో రోడ్డుప్రమాదాలు పెరుగుతున్నాయి. కాలుష్యం నేపథ్యంలోనే సుప్రీంకోర్టులోని ఏకేసులైనాసరే లాయర్లు వర్చువల్‌మోడ్‌లో పాల్గొని తమ వాదనలు వినిపించవచ్చని సిజెఐ జస్టిస్ సంజీవ ఖన్నా అన్నారు. వాయుకాలుష్యం అధిగమించేందుకు కృత్రిమ వర్షం కురిపించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గోపాల్‌రాయ్ కేంద్రాన్ని కోరిన సంగతి తెలిసిందే.

## ఉక్రెయిన్‌లోని అమెరికా రాయబార కార్యాలయం మూసివేత

**వాషింగ్టన్, నవంబర్ 20:** ఉక్రెయిన్‌లోని తమ రాయబార కార్యాలయాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు అమెరికా పేర్కొంది. కీవ్‌లోని తమ దౌత్య కార్యాలయంపై రష్యా బుధవారం భారీ వైమానిక దాడులకు పాల్పడే అవకాశం ఉందని తమకు సమాచారం వచ్చిందని అమెరికా వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే ఎంబసీని మూసివేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. నవంబరు 20న దాడి జరగబోతోందని తమకు కచ్చితమైన సమాచారం అందిందని వెల్లడించింది. రాయబార కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. ఎయిర్ అలర్ట్‌లు ప్రకటించగానే కీవ్‌లోని అమెరికా పౌరులు షెల్టర్లలోకి వెళ్లిపోవాలని కోరింది. రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముదురుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్యాపైకి దీర్ఘశ్రేణి క్షిపణుల ప్రయోగానికి ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతివ్వడంతో అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. దీంతో ఆగ్రహించిన రష్యా అధ్యక్షుడు పుతిన్ అణ్వాయుధాల వినియోగానికి అనుమతించే నిబంధనలను మరింత సరళతరంచేసే కీలక దస్త్రంపై సంతకం చేశారు. అణ్వాయుధాలు కలిగి ఉన్న దేశం సాయంతో ఏ దేశమైనా తమపై దాడి చేస్తే దాన్ని సంయుక్త దాడిగానే పరిగణిస్తామని అందులో పేర్కొన్నారు.

# భారత్‌నుంచే హసీనా రాజకీయాలు



## ఎన్నికల్లో పోటీచేస్తే మాకేంటి అభ్యంతరం?

### బంగ్లా తాత్కాలిక చీఫ్ మహ్మద్ యూనస్

**ఢాకా, నవంబరు 20:** దేశం వీడివెళ్లిన మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతూ అక్కడినుంచే రాజకీయాలు చేస్తున్నారని బంగ్లా ప్రభుత్వ తాత్కాలిక ముఖ్యసలహాదారు ముహ్మద్ యూనస్ ఆరోపించారు. ఎన్నికల్లో ఆమెపార్టీ అవామీ లీగ్ పోటీచేయాలనుకుంటే తమకు అభ్యంతరం లేదని అన్నారు. ఢాకాలోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ హసీనా మాత్రం ఆమెపై నమోదయిన కేసుల్లో విచారణకు హాజరుకావాల్సిందేనని అన్నారు. ప్రభుత్వం పాలన చేపట్టి 100 రోజులు పూర్తి అయిందని, హిందువులకు దేశంలో భద్రత, రక్షణ లేదన్న వాదన కేవలం ప్రచారం మాత్రమేనని ఆయన అన్నారు. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విమర్శలను కూడా ప్రస్తావించిన మీడియాకు ఆయన సమాధానం దాటవేసారు. భారత్‌తో సంబంధాలు, దేశంలోసంస్కరణలు తీసుకురావడంపై ఆయన సమగ్రంగా మాట్లాడారు. అవామిలీగ్ ఎన్నికల్లో పోటీపై ఆయన వ్యాఖ్యానిస్తూ తాను రాజకీయ నాయకుడినికాదని, ఏదో ఒక పార్టీని ఎంపిక చేసుకోడానికి రాజకీయ వేత్తలకే ఉంటుందని అన్నారు.

హిందూమైనార్టీలపై జరుగుతున్న దాడులు కేవలం ప్రచారం మాత్రమేనని భారత్‌తో ద్వైపాక్షికసంబంధాలు మరింత పటిష్టం చేసుకుంటామన్నారు. హసీనా భారత్‌లో ఉంటే తమకేమి నష్టం లేదని బంగ్లాదేశ్‌తో మాట్లాడటమే సమస్యలు వస్తాయని అన్నారు. ఆమె నిరంతరం బంగ్లాదేశీ ప్రజలతో మాట్లాడుతున్నారని, రాజకీయాలు అక్కడినుంచే చేస్తున్నారని అదే సమస్య అని అన్నారు. బంగ్లాదేశ్ వీధుల్లో నిరసనలుచేపట్టాలని, అమెరికా కొత్త అధ్యక్షుడు ట్రంప్ ఫోటోలున్న బ్యానర్లు ప్రదర్శించాలని చెపుతున్నారని పోలీసులు అడ్డగిస్తే బంగ్లాదేశ్ అమెరికాకు, ట్రంప్‌కు వ్యతిరేకం అన్న నినాదం ప్రచారంచేయాలని ఆమె కుట్రలో భాగమని యూనస్ అన్నారు. ఈ ధోరణులు దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యంచేసుకోవడమేనన్నారు. ఇపుడు హసీనాను తక్షణమే అప్పగించాలని తాము డిమాండ్ చేయడంలేదని, రెండుదేశాల మధ్యఉన్న ఒప్పందాలకు అనుగుణంగానే వెళతామన్నారు. న్యాయపరంగా చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. అయితే ఒప్పందాలను భారత్ ఉల్లంఘిస్తుందని తానుభావించడంలేదన్నారు. హసీనాను తమదేశంలోనే కొనసాగించాలని భారత్ భావిస్తే రెండుదేశాల సంబంధాలపై ప్రభావం పడుతుందన్నారు. తాము తాత్కాలిక ప్రభుత్వమే అయినప్పటికీ వచ్చేప్రభుత్వం కూడా భారత్ వైఖరి ఇలాగేఉంటే సమర్థించబోదని అన్నారు. భారత్‌తో మాసంబంధాలు యూరోపియన్ యూనియన్ తరహాలో ఉండాలని కోరుకుంటున్నామని స్వేఛ్ఛావాణిజ్యం, రాకపోకలుండాలనే తమ అభిలాష అని అన్నారు.

# కోడ్ ఉల్లంఘనలపై ఇసి వేటు

**న్యూఢిల్లీ, నవంబరు 20:** ఉత్తరప్రదేశ్ పోలీసులపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. ఎన్నికల నిబంధనలను అతిక్రమించారని వారిపై క్రమశిక్షణ వేటువేసింది. ఎక్కువమంది అధికారులను కూడా సస్పెండ్‌చేయాలని ఆదేశించింది. కాన్పూర్ పరిధిలోని సిసాము అసెంబ్లీ నియోజకవర్గంలో పోలీస్ అధికారులు నిబంధనలు అతిక్రమించడంపై ఎన్నికల అధికారుల నివేదిక మేరకు సిఇసి రాజీవ్‌కుమార్ జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలకు ఆదేశాలిచ్చారు. పోలింగ్ సజావుగా కొనసాగించడంలో వీరు విఫలం అయినట్లు సిఇసికి ఫిర్యాదులు అందాయి. అన్నిరకాల ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని సోషల్‌మీడియాలో వచ్చిన ఫిర్యాదులను కూడా పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. సమాజ్‌వాది అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్ ఓటర్లను పోలీసులు వేధిస్తున్న దృశ్యాలున్న విడియోలను పోస్టు చేయడంతో సిఇసి స్పందించారు.

చట్టవ్యతిరేకంగా పోలీసులు ఆధార్ ఐడిలు, వోటర్ కార్డులను తనిఖీచేయడంపై ఆయన ఫిర్యాదులుచేసారు. కాన్పూర్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్లు మొత్తంగా ఈ చర్యల్లో ఉన్నందున వారిని సస్పెండ్‌చేసినట్లు తెలిపారు. బుర్ఖాలు ధరించిన పురుషులు కొందరు ఓట్లకు వస్తే వారిని అడ్డగించారని బుర్ఖాలో వచ్చినవారిని తనిఖీచేయకపోతే బోగస్ ఓట్లు ఎక్కువపడతాయని, అందువల్లనే నిష్పాక్షిక ఎన్నికకోసం తనిఖీలు చేసినట్లు బిజెపికి చెందిన అఖిలేష్‌కుమార్ అవస్థి సిఇకు లేఖరాసారు. మొత్తం తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉదయం ఏడు గంటలకే పోలింగ్‌ప్రారంభం అయింది.

కతేహారి, కర్హాల్, మీరాపూర్, ఫుజియాబాద్‌లలో కూడా సజావుగానే ఓటింగ్ జరుగుతోంది. కుందర్కిలో కూడా ఎలాంటి ఘర్షణలు లేవని అధికారులు ప్రకటించారు.



## కోర్టు ఆవరణలోనే లాయర్‌కు కత్తిపోట్లు

### నిందితుడి లొంగుబాటు

**చెన్నై, నవంబరు 20:** తమిళనాడులోని హోసూరు ఉమ్మడి న్యాయస్థానాల ఆవరణల్లో 39 ఏళ్ల వ్యక్తి ఒక జూనియర్ న్యాయవాదిపై కత్తితో దాడిచేసాడు. హోసూర్‌కు చెందిన లాయర్ కన్నన్ జూనియర్ న్యాయవాదిగా సీనియర్ సత్యనారాయణన్ వద్ద పనిచేస్తు న్నాడు. 39 ఏళ్ల ఆనంద్‌కుమార్‌తో హోసూర్‌లో ఆతనికి వివాదాలున్నాయి. ఈకేసులోనే బుధవారం మధ్యాహ్నం ఆనంద్‌కుమార్ కన్నన్‌ను కోర్టు ఆవరణలోనే కత్తితో పొడిచాడు. హోసూర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికితరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. హోసూరు జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఆనంద్‌కుమార్ లొంగిపోయాడని పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. నిందితుడితో న్యాయవాదికి పాత వివాదాలున్నాయని, అందువల్లనే నిందితుడు ఈఘాతుకానికి పాల్పడినట్లు హోసూరు పోలీసులు తెలిపారు.

# జాయింట్ చెక్‌పోస్టుపై ఆత్మాహుతి దాడి

## 12 మంది సెక్యూరిటీ సిబ్బంది, ఆరుగురు ఉగ్రవాదులు మృతి

**పెషావర్, నవంబరు 20:** పాకిస్థాన్‌లోని పెషావర్‌లో ఆత్మాహుతి బాంబు దాడుల్లో ఆరుగురు ఉగ్రవాదులు 12 మంది భద్రతా సిబ్బంది చనిపోయారు. పేలుడు సామగ్రి అమర్చిన వాహనాన్ని ఆత్మాహుతి బాంబర్ ఒకజాయింట్ చెక్‌పోస్టులోనికి దూసుకు పోనీయడంతో ఈ ఘోరం జరిగింది. ఖైబర్ ఫక్తూన్‌క్వా ప్రావిన్స్‌లో ఈ ఘాతుకానికి ఉగ్రవాదులు పాల్పడినట్లుఆర్మీ ప్రకటించింది. బన్ను జిల్లాలోని మలిఖేల్ ప్రాంతంలోని జాయింట్ చెక్‌పోస్టుపై దాడికి ఉగ్రవాదులు కుట్రలుపన్నారని, అనుకున్నట్లుగానే మందుపాతరలున్న వాహనాన్ని నడుపుతూ ఆర్మీ చెక్‌పోస్టులోకి దూసుకువచ్చారని ఈభారీ పేలుడులో అక్కడ ఉన్న 12 మంది సెక్యూరిటీ సిబ్బంది చనిపోయారన్నారు. ఈ పేలుడుధాటికి అక్కడే ఉన్న ఒక గోడ కూలిపోవడంతోపాటు పరిసరాల్లో ఉన్న మౌలికవసతులను కూడా దెబ్బతీసింది. ఇద్దరు సైనికులు అక్కడే చనిపోగా మరో పదిమంది చికిత్సకు తరలిస్తుండగా చనిపోయారు. వెనువెంటనే ప్రతిఘటి స్తూజరిపిన కాల్పుల్లో ఆరుగురు చనిపోయారు. బెలూచిస్తాన్, ఖైబర్ ఫక్తూన్‌క్వా ప్రాదేశికాల్లో ఇటీవలికాలంలో ఉగ్రవాదం పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది మొదటి త్రైమాసికంలోనే ఉగ్రవాదం 90శాతం పెరిగిందని మేధావుల సంస్థ ఒకటి ప్రకటించింది.

బెలూచిస్తాన్‌లో మొదలయిన జాయింట్ ఆపరేషన్లే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ప్రధాని షెహబాజ్ షరీఫ్‌మాట్లాడుతూ ఉన్నతస్థాయి కమిటీలో ఈనిర్ణయం తీసుకున్నామని, అనేక మంది మంత్రులు, ముఖ్యమంత్రులు, ఆర్మీ చీఫ్‌జనరల్ సయ్యద్‌ఆసిమ్‌మునీర్, సీనియర్ అధికారులు సమక్షంలో ఈ నిర్ణయం జరిగిందని, జాయింట్ ఆపరేషన్‌ను నిర్వీర్యంచేయాలనే ఉగ్రమూకలు ఈ దాడిచేసారన్నారు.



## ఆధార్ ధ్రువీకరణ, వెరిఫికేషన్‌ల ద్వారా తొలగిపోయిన 5.8 కోట్ల నకిలీ రేషన్‌కార్డులు : వెల్లడించిన కేంద్రం

**న్యూఢిల్లీ, నవంబరు 20:** డిజిటలైజేషన్‌వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థలో భారీ స్థాయిలో మార్పులు వచ్చాయని, తద్వారా ఆహార భద్రతలో ప్రపంచానికే బెంచ్ మార్కును నెలకొల్పి నట్లయిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ వ్యవస్థ ద్వారా దేశంలో మొత్తంగా 80.6 కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతుండగా ఆధార్ దృవీకరణ, ఈకెవైసీ వెరిఫికేషన్‌ల ద్వారా 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డులు తొలగిపోయాయని పేర్కొంది. కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ ప్రకారం ఇప్పటివరకు 20.4 కోట్ల రేషన్ కార్డుల డిజిటలీకరణ పూర్తయింది. దేశవ్యాప్తంగా 5.33 లక్షల చౌకధరల దుకాణాలకు ఈపోస్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. వీటి సాయంతో 99.8 శాతం కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేయగా, 98.7 శాతం లబ్ధిదారుల ధ్రువీకరణ పూర్తయింది. మరోవైపు ఈకెవైసీ ప్రక్రియతో ఇప్పటివరకు 64 శాతం లబ్ధిదారుల వెరిఫికేషన్ పూర్తయింది. ఆహార పదార్థాల సరఫరా విషంలోనూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పకడ్బందీగా వ్యవహరిస్తోందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సరకు రవాణాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్‌ను రైల్వేలతో అనుసంధానించామని తెలిపింది. ఇక వన్ నేషన్ వన్ రేషన్ కార్డు పథకంలో లబ్ధిదారులు దేశంలో ఎక్కడైనా సరుకులు తీసుకునే అవకాశం కలిగిందని తెలిపింది.



## ఏడుజిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలు నిలిపివేత

**ఇంఫాల్, నవంబరు 20:** రాష్ట్రంలో నెలకొన్న హింసాత్మక వాతావరణం దృష్ట్యా మొత్తం ఏడు జిల్లాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. రోజురోజుకూ హింస పెరుగుతున్నందున కఠిన చర్యలు తప్పవని 16నుంచి బంద్ అయిన ఇంటర్నెట్‌సేవలను మరో మూడురోజులపాటు నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. సంఘవ్యతిరేక శక్తులు ఇంటర్నెట్ సాయంతో విద్వేషాలు ప్రచారంచేసి శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తున్నట్లు తెలిపారు. ఇంపాల్ వెస్ట్, ఇంపాల్ ఈస్ట్, కాక్చింగ్, బిష్ణుపూర్, తౌబమాల్, చురచాంద్‌పూర్, కాంగ్‌పోక్పి ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోతాయని వెల్లడించారు. బ్రాడ్‌బాండ్‌తోపాటు మొబైల్ ఇంటర్నెట్ సేవలనుకూడా రాష్ట్ర యంత్రాంగం సస్పెండ్ చేసింది. అయితే హెల్త్‌కేర్‌సేవలు, విద్యాసంస్థలు ఇతర కార్యాలయాల్లో నెట్‌సేవలు స్తంభించడంతో వీటికి బ్రాడ్‌బాండ్ సేవలను పునరుద్ధరించింది. తాత్కాలిక ఉపశమనం కింద ఉదయం ఐదునుంచి పదిగంటలవరకూ కర్ఫ్యూను సడలించింది.

మణిపూర్‌లో ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్లు దగ్ధంచేసి ధ్వంసంచేయడం, లూటీలకు పాల్పడటంతో ప్రభుత్వం అనివార్యమైన చర్యలు చేపట్టింది. కర్ఫ్యూ సడలింపుల వేళల్లో బారులు తీరిన క్యూలు పెట్రోలు పంపులవద్ద కనిపించాయి. నిత్యావసర వస్తువుల కొనుగోలు కేంద్రాలవద్ద కూడా క్యూలలో నిలుచుని ఉన్న ప్రజలు కనిపించారు. విద్యాసంస్థలు మూసివేసారు. ఆర్మీ, పారామిలిటరీ, పోలీసులు కీలకప్రాంతాల్లో మొహరించారు.

## పెళ్లికి నిరాకరించిందని టీచర్ హత్య

**చెన్నై, నవంబరు 20:** తమిళనాడులో ఘోరం జరిగింది. తంజావూర్‌జిల్లాలో 26 ఏళ్ల స్కూల్ టీచర్ రమణి హత్యకు గురయింది. 30 ఏళ్ల మదన్ అనేవ్యక్తి ఆమెను హతమార్చాడు. వివరాల్లోకివెళితే మల్లీపట్టణం ప్రభుత్వ స్కూలులో రమణి టీచర్‌గాపనిచేస్తోంది. ఇటీవలే రమణి మదన్ కుటుంబసభ్యులు పెళ్లికోసం చర్చలు జరిపారు. కానీ పెళ్లిప్రతిపాదనలను రమణి నిరాకరించింది. దీనితో ఆవేశానికి గురయిన మదన్ ఆమెపై అటాక్‌చేసినట్లు పోలీసులు తెలిపారు. వ్యక్తిగత కక్షతోనే మదన్ దాడి చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడిని అరెస్టుచేసిన పోలీసులు ఆతడిని ప్రశ్నిస్తున్నారు. మెడపై తీవ్ర గాయాలయిన రమణిని ఆసుపత్రికి తరలించారు. కానీ ఆమెమార్గమధ్యంలోనే ప్రాణాలు విడిచింది. పెళ్లికి రమణి నిరాకరించడంతో ఆమె స్కూలుకు వెళ్లిన మదన్‌తన చేతుల్లో ఉన్న పదునైన ఆయుధంతో మెడపై దాడిచేసాడు.

# సంచిలో చుట్టిపడేసిన దళితయువతి మృతదేహం



## బిజెపి, సమాజ్‌వాది పార్టీలమధ్య-చిచ్చు

**లక్నో, నవంబరు 20:** రాష్ట్రంలోని కర్హాల్ నియోజకవర్గంలో సంచిలో చుట్టిపడేసిన ఒకదళిత యువతి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఉప ఎన్నిక సమయంలో ఈయువతి మృతి ఇపుడు బిజెపి, సమాజ్‌వాది పార్టీలమధ్యచిచ్చు రేపింది. యువతి తండ్రి ఫిర్యాదుమేరకు పోలీసులు కేసునమోదుచేసి ప్రశాంత్‌యాదవ్, మోహన్ కథేరియా అనే ఇద్దరునాయకులను అరెస్టుచేసారు. వీరిద్దరే తన కుమార్తెను హత్యచేసారని ఆమె బిజెపికి ఓటు వేయాలనుకుంటే వీరంతా వచ్చి సైకిల్‌కు వేయాలని ఒత్తిడిచేసారని, ఆమె వేయనని చెప్పిందని బిజెపి వల్లనే తనకు పిఎం ఆవాస్‌యోజనలో ఇల్లు వచ్చిందని అందుకు తాను బిజెపికే ఓటువేస్తానని చెప్పడం ఈ నేతలకు నచ్చలేదని అందుకే తన కుమార్తెను హత్యచేసారన్నారు. ఈ యువతి మృతి ఉప ఎన్నికల పుణ్యమా అని బిజెపి, సమాజ్‌వాది పార్టీలమధ్యఅగ్గిరాజుకుంది. సమాజ్‌వాది పార్టీ నాయకుడు ప్రశాంత్‌యాదవ్ ఆతడి అనుయాయులు దారుణంగా ఒక దళిత బిడ్డను హత్యచేసారని, సైకిల్‌కు ఓటువేయలేదనే హత్యయు పాల్పడినట్లు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు భూపేంద్ర చౌదరి వెల్లడించారు.

సీనియర్ సమాజ్‌వాది పార్టీ నాయకులు,పార్టీ కర్హాల్ అభ్యర్థి తేజ్‌ప్రతాప్ యాదవ్‌లు మాట్లాడుతూ ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరగాలని ఎక్స్‌లో పోస్టుపెట్టారు. నిందితులు ఎవరైనా సరే కఠిన శిక్ష పడాల్సిందేనని అన్నారు. యుపిలో తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాలకు నేడు ఉప ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ఈ హత్య వివాదం రెండుపార్టీల్లో తీవ్రస్థాయి విమర్శలకు తావిచ్చింది. సిట్టింగ్ ఎమ్మెల్యేలు లోక్‌సభకు ఎన్నిక కావడం,మాజీ సీఎం అఖిలేష్‌యాదవ్ కర్హాల్ నియోజకవర్గంనుంచి గతంలో ఎన్నికయి తర్వాత లోక్‌సభకు కన్నౌజ్‌నుంచి ఎన్నికవడం జరిగింది. తాజాగా జరిగిన ఈ హత్యోదంతం ఇపుడు కర్హాలోనేకావడంతో బిజెపికి అస్త్రం లభించినట్లయింది. ఓటర్లను పోలింగ్ బూత్‌లకు రాకుండా ఓటర్లు అడ్డుకుంటున్నారని సమాజ్‌వాదినేత అఖిలేష్ యాదవ్ విమర్శిస్తూవచ్చారు. అయితే బిజెపి కూడా ఇందుకుప్రతిగా నియోజకవర్గంలో ఓటమి భయంతోనే ఈవిమర్శలుచేస్తోందని ఆరోపించింది.

# ఎగ్జిట్‌పోల్స్ చర్చల్లో పాల్గొనని కాంగ్రెస్



**ముంబయి, నవంబరు 20:** మహారాష్ట్ర, జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఇప్పటికే మహారాష్ట్రలో 45 శాతానికి పైగా ఓటింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. నేటి సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడనున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎగ్జిట్ పోల్స్ చర్చల్లో తాము పాల్గొడంలేదంటూ పార్టీ సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. 288 నియోజకవర్గాలున్న మహారాష్ట్రలో ఒకే విడతలో నేడు పోలింగ్ కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటిగంట వరకు 45.53 శాతం పోలింగ్ నమోదైంది.

మరోవైపు, జార్ఖండ్‌లో 61.47 శాతం ఓటింగ్ జరిగింది. ఓటు హక్కును వినియోగించుకునేందుకుసినీ, క్రీడా సెలబ్రిటీలు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, బాలీవుడ్ ప్రముఖులు అక్షయ్‌కుమార్, రితేష్ దేశ్‌ముఖ్, జెనీలియా, సైఫ్‌అలీఖాన్, కరీనా కపూర్, రకుల్‌ప్రీత్‌సింగ్ దంపతులు, సంగీత దర్శకుడు శంకర్ మహ దేవన్, నటి ట్వింకిల్ ఖన్నా, శ్రద్ధాకపూర్ సహా పలువురు ప్రముఖులు ఓటు వేశారు. ఓటు హక్కును కచ్చితంగా వినియోగించుకోవడం అందరి బాధ్యత అంటూ స్ఫూర్తి నింపారు. కాగా కాసేపట్లో పోలింగ్ పూర్తయి ఎగ్జిట్ పోల్స్ విడుదల కానున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ చర్చల్లో పాల్గొనడం లేదని తెలుస్తోంది.

21-11pg6exHMNWJQEP.qxd:21-11pg6exHMNWJQEP.qxd 01/01/01 9:31 AM Page 1



# ముఖ్యమంత్రితో బత్తుల భేటీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 20, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో పలు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కలిశారు. సీఎంతో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో పలు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో చరి ్చంచినట్లు తెలిపారు. ముఖ్యంగా రాజానగరం నియోజకవర్గంలో త్రాగునీరు, సాగునీరు, పురుషోత్తపట్నం భూముల నష్ట పరిహారం, కోరుకొండ భూముల రిజిస్ట్రేషన్ సమస్యలు, డిగ్రీ మరియు పాలిటెక్నిక్ కాలేజీ ఆవశ్యకత, హాస్పిటళ్ల అభివృద్ధి, కొత్త హాస్పిటల్ నిర్మాణాలు, రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం, ఇలా పలు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టుతో కూడిన వినతి పత్రాన్ని అందించానన్నారు.

పనులు త్వరితగతిన పూర్తి చేద్దామని హామీ ఇచ్చారని వివరించారు. అలాగే రాజానగరంలో ఉన్న సమస్యలపై సభ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేసు ్తన్న పనితీరుపై సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

నియోజకవర్గంలో ఇసుక అక్రమాలకు పాల్పడుతున్నట్లు వార్తలు వసు ్తన్నాయని



ఇసుకలో అక్రమాలకు పాల్పడిన వారిని ఎవరైనా ఏ పార్టీ వారైనా ఉపేక్షించేది లేదని తెలిపినట్లు తెలిపారు.

# మాల యువతకు వివిధ పథకాలతో ప్రోత్సాహం : డా. పెదపూడి విజయ్ కుమార్

**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ ఛైర్మన్‌గా డా. పెదపూడి విజయ్ కుమార్, నియమితులయ్యారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ ఛైర్మన్ గా డా. పెదపూడి విజయ్ కుమార్ బుధవారం తాడేపల్లి లోని షెడ్యూల్ కులాల కార్పొరేషన్ ఆఫీసు లో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ..గతం ప్రభుత్వం మాలల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిందని, కూటమి ప్రభుత్వం వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని మాల కార్పొరేషన్ ఛైర్మన్ గా అవకాశం కల్పించిన ఉప ముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర పెద్దలకు నా నమస్కారాలు తెలియజేస్తున్నానన్నారు. గత ఐదు సంవత్సరాలు పాటు సంక్షేమ రంగాన్ని తుంగలో తొక్కడంతో పాటు ఎంతో నిర్లక్ష్యానికి గత ప్రభుత్వం గురిచేసిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మాల యువత అభివృద్ధికి అందించాల్సిన పథకాలను కూడా ఇవ్వకుండా మళ్లింపు చేశారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి ఎంతో నిబద్ధతతో కార్పొరేషన్ ద్వారా అందించాల్సిన పథకాలు అందించేందుకు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. అందువల్లే ప్రతి కార్పొరేషన్ కు కూడా పాలక మండళ్ల నియామకాలు చేస్తున్నారన్నారు. మాల యువతను సంక్షేమ, అభివృద్ధి రంగాల్లో భాగస్వాములను చేసేందుకు ఛైర్మన్ గా తన వంతు సహకారం అందిస్తానన్నారు. కూటమి ప్రభుత్వం రూ. 18,000 కోట్లకు పైగా సంక్షేమ రంగానికి బడ్జెట్ లో కేటాయింపులు చేశారని, రూ. 340 కోట్లు రాయితీలకు కేటాయింపు చేశారన్నారు.. మాలల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో అనుకూలంగా ఉందని మాల యువతకు కార్పొరేషన్ ద్వారా అనేక పథకాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాసనసభ్యులు ఏలూరి సాంభశివరావు, అశోక్ రెడ్డి, విజయ్ కుమార్, గిడ్డి సత్యనారాయణ, ఉగ్ర నరసింహా రెడ్డి, ఏపీ మారిటోరియం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఏపీ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ శివ దత్తు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ వీసీ మరియు జనరల్ మేనేజర్ కే. కృష్ణ వేణి, గుంటూరు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ప్రేమ కుమారి, ఈవో ఎన్. మంగారావు, నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్‌పై మహాకుట్ర.. హోంమంత్రికి కోటంరెడ్డి లేఖ..

**విజయవాడ నవంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా హయాంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకుజరిగిన మహాకుట్రపై సమగ్ర విచారణ జరిపించాలంటూ హోంమంత్రి వంగలపూడి అనితకు తెదేపా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి లేఖ రాశారు. చంద్రబాబుపై గత ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి దుర్మార్గంగా 53 రోజులు జైలులో పెట్టిందని ఆ లేఖలో పేర్కొన్నారు. చంద్రబాబు లాంటి హై ప్రొఫైల్ వ్యక్తిపై అక్రమ కేసులు పెట్టడం ఒక వ్యక్తి మీద జరిగిన దాడి కాదని వ్యవస్థ మీద జరిగినట్లుగా భావిస్తున్నట్లు విశ్రాంత ఐఏఎస్ అధికారి పీవీ రమేశ్ తెలిపిన విషయాన్ని కోటంరెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. తన వాంగ్మూలాన్ని ఫ్యాబ్రికేట్ చేశారని ఏకకాలంలో ప్రభుత్వ విభాగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ఫైళ్లు మాయమయ్యాయని ఆయన చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. దీనివెనక అప్పటి సీఎంవో పెద్దల మద్దతు ఉంటేనే అది సాధ్యమవుతుందని పీవీ రమేశ్ పేర్కొనడం, ఆ అంశంపై విచారణ జరిపించాలన్నారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు మరికొన్ని ప్రత్యేక రైళ్లు!

**గుంతకల్లు రైల్వే,నవంబరు 20,ప్రభాతవార్త** శబరిమల వెళ్ళే అయ్యప్ప స్వాముల వారి భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల నుంచి మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మౌలాలి నుంచి కొల్లాం ప్రత్యేక రైళ్లు : మౌలాలి నుంచి కొల్లాం వెళ్లే నంబరు 07143 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 22,29వ తేదీల్లో శుక్రవారం ఉదయం 11.30గంటలకు మౌలాలి నుంచి బయలుదేరి శనివారం సాయంత్రం 7.00 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి మౌలాలి వెళ్లే నంబరు 07144 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24న ఆదివారం తెల్లవారుజామున 2.30 గంటలకు కొల్లాం నుంచి బయలుదేరి సోమవారం ఉదయం 10.00గంటలకు మౌలాలి చేరుకుంటుంది. మార్గమధ్యలో చర్లపల్లి, భువనగిరి, జనగామ, ఖాజీపేట్, వరం గల్లు, మహబూబాబాద్, డోర్నకల్,ఖమ్మం, విజయవాడ, తెనాలి,బాపట్ల, చీరాల,ఒంగోలు, నెలూ ్లరు, గూడూరు,రేణిగుంట, కాల్పాడి, జోలార్ పేట్,సేలం,ఈరోడ్,తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం, ఎట్టుమనూర్,కొట్టయాం,చెంగనచేరి,తిరువళ్ల,చెంగనూరు,కన్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి. మౌలాలి నుంచి కొల్లం వెళ్లే నంబరు 07141 ప్రత్యేక రైలు ఈ నెల 23,30వ తేదీ ల్లో ప్రతి శనివారం మధ్యాహ్నం 2.45గంటలకు మౌలాలి నుంచి బయలుదేరే మరో సర్వీసు ఆదివారం రాత్రి 10.30గంటలకు కొల్లం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లం నుంచి మౌలాలి వెళ్లే నంబరు 07142 ప్రత్యేక రైలు ఈ నెల 25న సోమవారం తెల్లవారు జామున 2.30 గంటలకు కొల్లం నుంచి బయలుదేరి మంగళవారం మధ్యాహ్నం 1గంటకు మౌలాలి చేరుకుంటుంది. మార్గమధ్యలో సికింద్రాబాద్, బేగంపేట, లింగం పల్లి, వికారాబాద్, తాండూరు, సేరం, యాద్గిర్, క్రిష్ణా, రాయచూర్, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, గుత్తి, ఎర్రగుంట్ల ,కడప,రాజంపేట, రేణిగుంట,కాట్పాడి, జోలార్‌పేట్,సేలం,ఈరోడ్,తిరుప్పూర్,కోయంబత్తూరు,పోదనూరు,పాలాట్,త్రిశూర్,అలువ,ఎరాన్నకులం,కొట్టయాం,చెంగనచేరి,తిరువళ్ల, చెంగనూరు,కన్యాకులం స్టేషన్లలో నిలుస్తాయి.

# దుర్గమ్మసేవలో శ్రీశైల దేవస్థానం స్వామీజి

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 20, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారిని బుధవారం శ్రీశైల దేవస్థానం శ్రీమత్ శ్రీశైల జగద్గురు శ్రీ 1008 డా చెన్న సిద్దారాం పండితారాధ్య శివాచార్య మహాస్వామీజీ దర్శించుకున్నారు. ముందుగా ఆయన దుర్గమ్మ ఆలయానికి వచ్చినపుడు ఇఓ కెఎస్ రామారావు నేతృత్వంలో పండితులు వేదమంత్ర పఠనాలతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దుర్గమ్మను దర్శించుకున్న అనంతరం ఆయన కళావేదికపై నుండి భక్తులకు అనుగ్రహభాషణం చేశారు. స్వామీజికి ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మవారి శేషవస్త్రం అందించారు. ఆలయ పండితులు స్వామీజికి వేదస్వస్తి పలికారు.

**- వేదోక్తంగా కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా బుధవారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చున్నారు. అలాగే నెలరోజులకు గాను నవాత్ర లింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**- ఈనెల 29న శ్రీ మల్లేశ్వరునికి అన్నాభిషేకం:** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్లకు ఈనెల 29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అదేరోజు సాయంత్రం ప్రదోష హారతుల అనంతరం భక్తులకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ప్రాంగణంలో 500 మంది భక్తులకు అన్నదానం నిర్వ హిస్తామన్నారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు కార్తీకమాస ఉత్సవాలకు పూర్ణాహుతితో స్వస్తి పలుకుతామన్నారు.

**- దుర్గమ్మవారికి కూచిపూడి నృత్యనీరాజనం:** దుర్గమ్మ వారికి బుధవారం హైదరాబాద్‌కు చెందిన శ్రీ సాయి సన్నిధి కూచిపూడి డాన్స్ అకాడమి నాట్యాచార్యులు రాధిక శ్రీనివాస్ నేతృత్వంలో శిష్యబృందం తనమయిశ్రీ, కృతి, తన్వి, ఉష, అవంతిక, వేదమహి, యశశ్రీ, కనిష్క, ప్రజ్వల, దీక్షిత, వాత్సల్య, హర్షిణి, చైత్ర, వర్ధనరితు శ్రిగ్ధ, అధితి, మౌతిక, దీక్ష లు వినాయకకవుతం, కామాక్షి స్తుతి, ఆనంద నర్తన, లింగాష్టకం, అంబా శాంభవి, శివాష్టకం, నటేశా కవుతం, పూజానృత్యం, అయిగిరి నందిని, కవుత్వం, భజమానస, సరస్వతి స్తుతి లకు కూచిపూడి నృత్య నీరజనమర్పించి భక్తుల మన్ననలందుకున్నారు.



మంత్రి గుమ్మడి సంధ్యారాణికి దుర్గమ్మచిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను సేకరిస్తున్నాం: ఆర్థిక మంత్రి పయ్యావులకేశవ్

**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను సేకరిస్తున్నామని శాసనమండలిలో ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. వైకాంగ్రెస్ పార్టీ సభ్యులు తూమాటి మాధవరావు, రమేష్ యాదవ్, పి వరాహ వెంకటసూర్య నారాయణరాజు క్వశ్చన్ అవర్‌లో భాగంగా అడిగిన ప్రశ్నకు ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానం చెప్పారు. 2014 నుంచి 2024 వరకు 1,81,208 ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. వీటిల్లో గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శుల పోస్టులు 1,18,359 ఉన్నాయని చెప్పారు. సాధారణ పోస్టులను గత టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ఎక్కువగా భర్తీ చేయలేదన్నారు. అన్ని శాఖల్లో 50 శాతం వరకు ఖాళీలున్న విషయం వాస్తవమేనని మాధవరావు అడిగిన అనుబంధ ప్రశ్నకు చెప్పారు. టిడ్కో గృహాల కోసం 201924 మధ్య రాష్ట్ర ప్రభుత్వం రూ.3,175.61 కోట్లు రుణంగా తీసుకుందని టిడిపి సభ్యులు తిరుమల నాయుడు, దువ్వారపు రామారావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ సమాధానం చెప్పారు. గత ప్రభుత్వం టిడ్కో లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేసిందని చెప్పారు. లబ్ధిదారుల సమస్యలను త్వరలోనే పరిష్కరించేలా ముందుకెళ్తున్నామని వెల్లడించారు. కడప మాజీ



ఆర్‌జెడి రాఘవరెడ్డిపై అవినీతి, ఆరోపణలొచ్చిన విషయం వాస్తవమేనని భూమిరెడ్డి రామ్ గోపాల్‌రెడ్డి, దువ్వారపు రామారావు, తిరుమల నాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి నారా లోకేష్ చెప్పారు. 45 రోజులుగా విచారణ పూర్తిచేసి చర్యలు తీసుకుంటామన్నారు.

# చంద్రబాబుతోనే బిసిల అభ్యున్నతి: మంత్రి సవిత

**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబుతోనే వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి సాధ్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను బుధవారం నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమించినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ తో పాటు బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లతానని తెలిపారు. నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులైన రుద్రకోటి సదాశివం ను మంత్రి సవిత అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత అయిదేళ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం నుంచి సహకారం లేకపోవడంతో, బీసీలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారన్నారు. నా ఎస్సీలు...నా ఎస్టీలు...నా బీసీలు...అంటూ జగన్ అన్ని వర్గాల వారిని పట్టించుకోవడం మానేశారన్నారు. బీసీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. కార్పొరేషన్ నిధులను దారిపట్టించి, బీసీలకు స్వయం ఉపాధికి సబ్సిడీ రుణాలు అందించలేదన్నారు. కుల వృత్తుల వారికి పనిముట్లు అందజేసే ఆదరణ వంటి పథకాన్ని నిలిపేశారన్నారు. వాటితో పాటు 201419లో నాటి చంద్రబాబు ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి అమలు చేసిన పథకాలన్నింటినీ జగన్ రద్దు చేశారన్నారు. మరోసారి చంద్రబాబు అధికారంలోకి రావడంతో, బీసీలకు పూర్వవైభవం వచ్చిందన్నారు. ప్రస్తుత బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు రూ.39 వేల కోట్లు కేటాయించారన్నారు. కార్పొరేషన్ ద్వారా నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందజేసే పథకాలను అర్హులకు అందేలా కృషిచేయాలని నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్



ఛైర్మన్ రుద్రకోట సదాశింకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు.

అనంతరం మంత్రి సవితను నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తిశ్రద్ధలతో బిల్వార్చన, కుంకుమార్చన

**శ్రీకాళహస్తి,నవంబర్ 20 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగాప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తి శ్రద్ధలతో స్వామి వారికి ఇష్టమైన బిల్వ పత్రాలతో బిల్వార్చన, అమ్మవారికి ప్రీతిపాత్రమైన కుంకుమతో కుంకుమార్చన కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయి. బుధవారం ఆలయంలోని అలంకార మండపంలో శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాలను ఆలయ పౌరోహితులు, అధికారులు,అర్చకులు శ్రీకారం చుట్టారు. ఉదయం అలంకార మండపం వేద పండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ పౌరోహితలు అర్ధగిరి స్వామి మంత్రాలను పఠిస్తుండగా ఆలయ పూజారి డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ అచ్చితా గురుకుల్ వారి సహచరులు పూజలు నిర్వహించారు.1వ కాలాభిషేకం అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు చక్కగా ఆలంకరించారు. వేద మంత్రాలతో కాకినాడకు చెందిన కుంకుమ దాతలు జోగి పోలయ్య కుటుంబ సభ్యులు హాజరు కాగా పూజలు నిర్వహించారు.ప్రతి ఏడాది కుంకుమార్చనకు వారు 400 కిలోల మేలైన నాణ్యమైన కుంకుమను బహూకరించటం ఆనవాయితీ.ఈ నెల 20 నుంచి 30 వరకు ఈ కార్యక్రమాల్ని నిర్వహించ నున్నట్లు ఆలయాధికారులు వివరించారు. కార్యక్రమాల్ని డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్‌ల పర్య వేక్షణలో కార్య క్రమాలు నిర్వహించారు. కొందరు భక్తుల సౌకర్యార్థం ఆన్‌లైన్‌లో కూడా పూజలు జరుపుకొని తీర్థ ప్రసాదాలు తీసుకునే అవకాశం కల్పించినట్లు ఆలయాధికారులు తెలిపారు.కాగా ఆలయంలో నిర్వహించే పూజల్లో పాల్గొనే వారు రూ.200ల టిక్కెట్లు చెల్లించి పూజలు చేసుకోవచ్చునని వివరించారు.



# ఉద్దేశ పూర్వకంగానే ఎంఎన్‌సి మద్యం కంపెనీలను తరిమేశారు: మంత్రి కొల్లు రవీంద్ర..



విజయవాడ నవంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి : స్వార్థ ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం మద్యం విధానాన్ని మార్చేసిందని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా ఎంఎన్‌సీ మద్యం కంపెనీలను రాష్ట్రం నుంచి తరిమేసిందన్నారు. అసెంబ్లీలో నూతన మద్యం విధానంపై చర్చలో భాగంగా మంత్రి మాట్లాడుతూ వైకాపా విధానాలపై విమర్శలు గుప్పించారు.నాసిరకం మద్యం తాగి అనేకమంది అనారోగ్యంపాలయ్యారు. నాసిరకం మద్యంతో కిడ్నీ కాలేయం సంబంధిత జబ్బులు పెరిగాయి. మద్యం తయారు చేసే 26 కొత్త కంపెనీలు తీసుకొచ్చారు. మద్యం విషయంలో వైకాపా పాలకులు వ్యవస్థీకృత దోపిడీ చేశారు. ఆన్‌లైన్ పేమెంట్స్ లేకుండా వ్యవస్థను నాశనం చేశారు. పరిపాలన చేతకాక ఆఖరికి బాండ్లు కూడా తాకట్టు పెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం విధానాన్ని తీసుకొచ్చాం. ఆరు రాష్ట్రాల్లో అద్యయనం చేసి మద్యం పాలసీ తెచ్చాం.

మేం వచ్చాక మద్యం విషయంలో పారదర్శకంగా పని చేశాం. దుకాణాల దరఖాస్తు ఫీజు కిందే రూ.1800 కోట్లు వచ్చింది. 12 ప్రీమియం మద్యం దుకాణాలు ఏర్పాటు చేయాలని సబ్‌కమిటీ సిఫార్సు చేసింది. రూ.99కే నాణ్యమైన మద్యం ఇస్తున్నాం. పలు చోట్ల డీఅడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం అని కొల్లు రవీంద్ర తెలిపారు.

# 25 యేళ్ల ఆదాయాన్ని ఒకేసారి వైఎస్సార్సీ ప్రభుత్వం కాజేసింది : మంత్రి పయ్యావుల..

**విజయవాడ నవంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** టిడ్కోలో గత ప్రభుత్వం లబ్దిదారులకు రూ.25 వేలు తిరిగి ఇస్తామని గొప్పలు చెప్పిందని మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. ఇళ్ల లబ్దిదారులకు గత ప్రభుత్వం బకాయిల జాబితా పెరుగుతూనే పోయిందని చెప్పారు. లెక్కా పక్కా లేకుండా తమకు అనువైన బిల్లులే పేర్కొంటూ వచ్చారన్నారు. ఆర్థిక మంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత బకాయిలు రూ.7 వేల కోట్లు మాత్రమే అని అధికారులు చెప్పారు. మేం లెక్కలు చూస్తే రూ.114000 కోట్లుగా తేలింది. సీఏజీకి ఇచ్చిన లెక్కల ప్రకారం ప్రభుత్వ అప్పులు రూ.438278 కోట్లు, పబ్లిక్ అకౌంట్ లయబిలిటీస్ రూ.80914 కోట్లు కార్పొరేషన్ అప్పులు రూ.248677 కోట్లు పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్ బకాయిలు రూ.36 వేల కోట్లు రెండు కార్పొరేషన్లు ఏర్పాటే చేసి శాసనసభ పర్యవేక్షణ లేకుండా డబ్బు ఖర్చు పెట్టారు. తర్వాత మూడోదిగా ఏపీ స్టేట్ ఫైనాన్షియల్ సీర్వసెస్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. దీని పనేంటంటే రాష్ట్రంలో డబ్బులు ఎక్కడ ఉన్నాయో చూడటం. దీని ద్వారా రాష్ట్రంలోని డబ్బును మళ్లించారు. రాబోయే 25 ఏళ్ల ఆదాయాన్ని ఒకేసారి వైకాపా ప్రభుత్వం కాజేసింది అని పయ్యావుల కేశవ్ మండిపడ్డారు.

# లంచం తీసుకున్నాడన్న ఆరోపణతో రాజమహేంద్రవరం టూటౌన్ సిఐ దుర్గారావు సస్పెన్షన్

**రాజమహేంద్రవరం, నవంబర్ 20, ప్రభాతవార్త:** ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు ఉన్నతాధికారి భూవివాదంలో లంచావతారం మెత్తి లక్షల రూపాయలు కాజేయడంతో తనకు అన్యాయం జరిగిందని ఏసిబి అధికారులను ఆశ్రయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చి ఆ పోలీసు ఉన్నతాధికారిపై వేటు పడింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. గుడివాడ రెండో పట్టణ సిఐగా దుర్గారావు 2022లో విధులు నిర్వర్తిసు ్తన్నప్పుడు భూవివాదంపై ఫిర్యాదు అందగా రెండు వర్గాలకు సంబంధించి రూ.30 లక్షలకు వివాదాన్ని పరిష్కరించడంలో తీసుకున్నారని, ఆ సమయంలో సొమ్ము ఇచ్చిన వారికి అనుకూలంగా ఉండి ఫిర్యాదుదారు నుంచి కొన్ని డాక్యుమెంట్లను బలవంతంగా తీసుకుని వ్యతిరేక వర్గానికి ఇచ్చారని ఆరోపణ.ఆ డాక్యుమెంట్లు వెనక్కి ఇప్పించాలని ఫిర్యాదుదారు సిఐని కోరగా డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో ఆ బాధితుడు ఏసిబిని ఆశ్రయించడం, దర్యాప్తులో నేరం తేలడంతో సిఐపై క్రిమినల్ కేసు పెట్టి సస్పెండ్‌కు సిఫార్స్ చేశారని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ తెలిపారు.

# కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం

**విజయవాడ,నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు కోసం ప్రక్రియ ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా గళంలో ఇచ్చిన హామీ మేరకు హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు సర్కార్ (తిశి బ్నిక్ర) పేర్కొంది. ఈ మేరకు సీఎం కార్యాలయం నుంచి న్యాయశాఖకు వచ్చిన లేఖతో ప్రక్రియను న్యాయశాఖ మొదలుపెట్టింది. బెంచ్ ఏర్పాటుకు సంబంధించి హైకోర్ట్ రిజిస్ట్రార్ జనరల్‌కు న్యాయశాఖ కార్యదర్శి సునీత లేఖ రాశారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలు కర్నూల్, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుంచి హైకోర్ట్‌లో దాఖలైన కేసులు వివరాలు ఇవ్వాలని న్యాయశాఖ కార్యదర్శి కోరారు. బెంచ్ ఏర్పాటు చేయాలంటే ఈ నాలుగు జిల్లాల నుంచి 1/3 కేసులు ఉండాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర మొత్తం జనాభాలో 4.95 కోట్లు ఉండగా అందులో రాయలసీమలో రీజియన్‌లో 1.59 కోట్ల మంది ఉన్నారని అధికారులు పేర్కొన్నారు.

# వైఎస్సార్సీ చెత్తపై పన్ను వేసింది కానీ చెత్త మాత్రం తీయించలేదు: ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,.నవంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసిందని, అయితే చెత్తను మాత్రం ఎత్తలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. తాము చెత్త పన్నును రద్దు చేశామని... చెత్తను తీయిస్తున్నామని చెప్పారు.

అమరావతి కొనసాగి ఉంటే రాష్ట్రానికి ఆదాయం వచ్చేదని అన్నారు. అమరావతికి పూర్వవైభవం తీసుకొస్తామని చెప్పారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రోడ్లపై గుంతలు పూడ్చడానికి రూ. 860 కోట్లు విడుదల చేశామని సీఎం తెలిపారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లను తయారుచేస్తామని చెప్పారు.

రూ. 75 వేల కోట్లతో రాష్ట్రంలో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని తెలిపారు. రూ. 30 నుంచి 40 వేల కోట్ల పనులు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు. అమరావతి రైల్వే లైన్ కు కేంద్రం సహకరించిందని తెలిపారు. ఎన్టీపీసీ, జెన్ కో జాయింట్ వెంచర్ తో విశాఖలో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నారని చంద్రబాబు చెప్పారు. రూ. 65 వేల కోట్ల పెట్టుబడులతో రిలయన్స్ బయోగ్యాస్ రాబోతోందని తెలిపారు. ఈ బయోగ్యాస్ తో రెండున్నర లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందని చెప్పారు. పరిశ్రమల కోసం 25 పాలసీలు తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పటికే మెగా డీఎస్సీ ప్రకటించామని చెప్పారు. గంజాయి, డ్రగ్స్ వల్లే రాష్ట్రంలో దారుణాలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నేరాలు చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని... దోషులకు శిక్ష విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇప్పటికే 101 అన్న క్యాంటీన్లు ఉన్నాయని...

భవిష్యత్తులో మరిన్ని క్యాంటీన్లను ప్రారంభిస్తామని చంద్రబాబు చెప్పారు. బుక్ చేసుకున్న వారందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇస్తున్నామని తెలిపారు.

విజయవాడ వరదల సమయంలో రూ. 500 కోట్ల విరాళాలు వచ్చాయని... తమ ప్రభుత్వంపై నమ్మకంతో దాతలు పెద్ద మొత్తంలో విరాళాలు ఇచ్చారని చెప్పారు.

21-11P□g7exHMNWJQE.qxd:21-11P□g7exHMNWJQE.qxd 01/01/01 9:28 AM Page 1





ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న వెంకటేష్ చౌహాన్, శరత్‌నాయక్, మాజీమంత్రి రవీంద్రనాయక్ తదితరులు

# అమాయక లంబాడాలను బలిపశువు చేయొద్దు

## బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై గిరిజన సంఘాల మండిపాటు

**హైదరాబాద్ నవంబరు 20,ప్రభాతవార్త:** లగచర్ల ఘటనలో బిఆర్ఎస్ పార్టీ అమాయక లంబాడా ప్రజలను బలి పశువులను చేస్తుందని పలువురు గిరిజన సంఘం నాయకులు ఆరోపించారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గిరిజన శక్తి తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటేష్ చౌహన్, రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్, మాజీ ఎంపీ రవీందర్ నాయక్‌లతో పాటు వివిధ గిరిజన సంఘాలనాయకులు పాల్గొని మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గ లగచర్ల పరిసర గ్రామాలకు సంబంధించిన భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూసేకరణ చేసే ప్రక్రియను గత కొంతకాలంగా చేపట్టిందని అన్నారు. ఈక్రమంలో నవంబర్ 11న టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తన అనుచరులతో కలిసిఒక పథకం ప్రకారం జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులపై దాడులు చేయడం జరిగిందని ఆరోపించారు. గ్రామాలకు సంబంధం లేని వాళ్ళు భూమి లేని వాళ్ల ఈ ఘటనలో ముఖ్యపాత్ర పోషించడం జరిగిందని తెలిపారు. దీనికి పూర్తి బాధ్యత టిఆర్ఎస్ పార్టీ దేనని వెంటనే దీనిపై విచారణ జరిపించాలన్నారు.

బిఆర్ ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల తోనే అధికారులపై దాడులు జరిగాయని వెంటనే అతనిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంజయ్య నాయక్. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ నాయక్. గిరిజన శక్తి వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ సింగ్ నాయక్. గిరిజన శక్తి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ నాయక్. ఓయూ గిరిజన శక్తి అధ్యక్షులు హనుమంతు నాయక్. మహేష్. అమర్ సింగ్ నాయక్ గిరిజన శక్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గాంధీభవన్‌లో ఉపముఖ్యమంత్రి భట్టితో ముఖాముఖి

**హైదరాబాద్, నవంబరు 20,ప్రభాతవార్త:** మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం ఉదయం 11గంటలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గాంధీభవన్‌కు వస్తున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజల సమస్యలను విని ఏదైనా విన్నపాలు ఉంటే స్వీకరిస్తారు. అనంతరం మధ్యాహ్నం 3గంటలకు జరిగే టిపిసిసి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొంటారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ అధ్యక్ష తన విస్తృత స్థాయి సమావేశం జరగుతుంది. ఈ సమావేశంకు ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పిఎసి పిఇసి, అనుబంధసంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొంటారు.

# దక్షిణాన పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యతనివ్వండి

## గోవాలో జరిగిన పార్లమెంట్ స్థాయి సంఘం సమావేశంలో చామల కిరణ్

**హైదరాబాద్, నవంబరు 20,ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో పేదల ఇళ్ళనిర్మాణంకు ప్రాధాన్యత ఇవ్వాలని అంతేకాదు పట్టణాలలో మౌలిక వసుతులు కల్పించేందుకు అత్యధిక నిధులు కేటాయించాలని ఎంపి చామలకిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.పార్లమెంట్ స్థాయిసంఘం కమిటి క్షేత్ర స్థాయి సందర్శనలో భాగంగా బుధవారం గోవాను సందర్శించారు. చైర్మన్ మాగుంట శ్రీనివాసులు రెడ్డి నేతృత్వంలో గృహనిర్మాణం పట్టణ వ్యవహారాల స్థాయి సంఘం సమావేశం జరిగింది. దక్షిణ భారతదేశంలో మౌలిక వసతుల కల్పనకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే ఇక్కడి నగరాలు ఎకనామిక్ గ్రోత్ ఇంజన్స్‌గా మారుతాయని చామల ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో డెడికేటెడ్ కమిషన్ బహిరంగ విచారణ

## త్వరలోనే మిగిలిన జిల్లాల్లో పర్యటనలు పూర్తి చేస్తాం: చైర్మన్ వెంకటేశ్వరరావు



బుధవారం వివిధ పార్టీల నుంచి వినతులను స్వీకరిస్తున్న కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ బహిరంగ విచారణను కొనసాగిస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కేటాయించేందుకు సమగ్రమైన నివేదిక ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నామని డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర రావు తెలిపారు. బుధవారం డెడికేటెడ్ కమిషన్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నుంచి, బీసీ సంఘాలు, బీసీ మేధావుల నుంచి వినతిపత్రాలు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మీడియా సమావేశంలో డెడికేటెడ్ కమిషన్ కార్యదర్శి బడుగు సైదులు, ఎంబీసీ కార్పొరేషన్ సీఈవో అలోక్ కుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ బృందం ఇప్పటివరకు ఐదు ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి అక్కడి ప్రజలు, స్వచ్ఛంధ సంస్థలు, బీసీ కుల సంఘాలు, మేధావుల నుంచి సమాచారం తీసుకున్నామని చెప్పారు. నేడు(గురువారం) వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకి సంబంధించిన బహిరంగ విచారణ నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి లోని వారంతా తమ అభ్యర్థనలను కమిషన్‌కి అందించవచ్చని ఛైర్మన్ సూచించారు. జిల్లాలో ప్రజలనుంచి అనూహ్యమైన స్పందన వస్తుందని, త్వరలో మిగిలిన జిల్లాల్లోనూ పర్యటించి వివరాలు తెలుసుకుంటామని చైర్మన్ వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. తాము ఊహించిన దాని కన్నా ఎక్కువగా వినతిపత్రాలు వస్తున్నాయన్నారు. కుల గణన పూర్తి వివరాలు వచ్చిన తర్వాత .. వాటన్నింటిని పరిగణనలోకి తీసుకుని బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల కోసం ఎలాంటి న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా నివేదికను అందించే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. బుధవారం బిజెపి బీసీ సెల్ నాయకులు, వివిధ కుల సంఘాల నేతలు కమిషన్ ను కలిసి వినతి పత్రాలు అందించారని చెప్పారు. రాష్ట్రంలోని బీసీ జనాభా లెక్కల ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలని కోరారు.

# డిసెంబరు9 నుంచి ఓపెన్ స్కూలింగ్ వృత్తివిద్యా కోర్సు పరీక్షలు

## పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించిన ఎన్ఐవోఎస్

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్(ఎన్ఐవోఎస్) ద్వారా కొనసాగుతున్న విద్యార్థులకి డిసెంబర్-2024 వృత్తి విద్యా కోర్సుల పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. డిసెంబర్ 9 నుంచి 20 వరకు జరుగుతాయని ఎన్ఐవోఎస్ ప్రాంతీయ సంచాలకులు పరమ్ ప్రీత్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకి హాజరయ్యే వారు ఎన్ఐవోఎస్ అధికారిక వెబ్‌సైట్ ఎన్ఐవోఎస్.ఏసీ.ఇన్ నుంచి పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. పరీక్షార్థులు తమ పరీక్షా కేంద్రాలకు నిర్ణయించిన తేదిలు మరియు సమయాలకు హాజరు కావల్సి ఉంటుందని ప్రకటనలో స్పష్టం చేశారు. మరిన్ని వివరాల కోసం సందేహాల నివృత్తికి ఎన్ఐవోఎస్ అధికారిక హెల్ప్‌లైన్ 040-24752859, 040-24750712లో సంప్రదించాలని సూచించారు.

# క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్ల 1:2 జాబితా విడుదల

## 27 నుంచి 29 వరకు సర్టిఫికేషన్ వెరిఫికేషన్

## ట్రిబ్ చైర్మన్ బడుగు సైదులు

**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డు(టీఆర్ఈఐఆర్‌బీ) ద్వారా నిర్వహించిన పరీక్షల్లో క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్ల 1ః2 జాబితాను బుధవారం విడుదల చేశారు. 1!2 జాబితాలో ఉన్న అభ్యర్థులకి ఈ నెల 27 నుంచి 29 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ సమయంలో మెరిట్ అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో హాజరు కావాలి ట్రిబ్ చైర్మన్ బడుగు సైదులు బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. గురుకులాల్లో క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్ల పోస్టుల భర్తీ కోసం 1ః 2 జాబితా విడుదల చేశామని ట్రిబ్ చైర్మన్ బడుగు సైదులుఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27 నుంచి 29 వరకు మాసాబ్‌ట్యాంక్ లో ఉన్న డీఎస్ఎస్ భవన్ లో జరిగే సర్టిఫికేషన్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలని ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ట్రిబ్ వెబ్‌సైట్‌లో ఫలితాలు చెక్ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు నమోదు చేసుకున్న ఫోన్ నెంబర్లకు మెసెజ్‌లు పంపి స్తామన్నారు.

# గాంధీ, నెహ్రూ త్యాగాల చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

## టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

### దేశం ఐక్యంగా నిలబెట్టేందుకు రాహుల్‌తో పాటు సేవాదళ్ చేస్తున్న కృషి శ్లాఘనీయం : ఏఐసిసి ఇంచార్జ్ దీపాదాస్

### గుజరాతీలు దేశాన్ని లూటీ చేస్తున్నారు : సేవాదళ్ జాతీయ అధ్యక్షుడు లాల్‌జి దేశాయి

### గాంధీభవన్‌లో సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలు



బుధవారం గాంధీభవన్‌లో జరిగిన సేవాదళ్ శతాబ్ది ఉత్సవంలో మాట్లాడుతున్న మహేష్‌కుమార్ గౌడ్,ఎఐసిసి ఇంచార్జి దీపాదాస్

**హైదరాబాద్, నవంబరు 20,ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ,నెహ్రూలు దేశంకోం చేసిన త్యాగాల చరిత్రను బిజెపి వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నదని,ఈ రాజకీయ కుట్రను తిప్పిగొట్టాల్సిన బాధ్యత కాంగ్రెస్‌శ్రేణులపై ఉందని ముఖ్యంగా సేవాదళ్ కార్యకర్తలు నాయకులు నడుం కట్టాలని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహే ష్‌కుమార్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలలో భాగాంగా తెలంగాణ సేవాదాళ్ అధ్యక్షుడు జితేందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా అఖిల భారత సేవాదళ్ అధ్యక్షుడు లాల్‌జి దేశాయ్, ఎంపి అనిల్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు కేశవ రావు,మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమం తరావు, మధుయాష్కి, ఆర్యవైశ్య చైర్మన్ కల్వల సుజాత, హాజరైన ఈ సమావేశంలో మహేష్ కుమార్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రిని చేయాలనే లక్ష్యంతో సేవాదళ్ కార్యక్రమాలు ఉండాలని ఆయన కోరారు. రాహుల్‌గాంధీ దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు పాదయాత్ర చేశారని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్‌పార్టీలో అనుబంధ సంఘాలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని ఆయన అన్నారు. సేవాదల్ కాంగ్రెస్ పార్టీలో చాలా ముఖ్యమైన భూమిక పోషించింది అని అన్నారు. తెలంగాణలో అనుబంధ సంఘాల చైర్మన్‌లకు కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చి గౌరవించామని ఆయన తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్యకర్తల కృషి ఫలితంగా ఏర్పడిందని ఆయన అన్నారు. మీ కష్టాలకు తగ్గ ఫలితాలు ఉంటాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సిఎం రేవంత్‌రెడ్డి ,డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క నిత్యం ప్రజల్లో ఉంటూ సేవలు అందిస్తున్నారు. రైతులందరికి రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయడానికి 18వేల కోట్లు ప్రభుత్వం వ్యయం చేసిందని అన్నారు.

పదేళ్ళలో కేసిఆర్ ప్రభుత్వం చేయలేని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో చేసింది అంతేకాదు 50వేల ఉద్యోగాలు నియామకం చేసినఘనత తెలిపారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ దేశం ఐక్యం చేసేందుకు రాహుల్ గాంధీ భారత్‌జోడ్ యాత్ర నిర్వహిం చారు. ఆ సమయంలో సేవదళ్ చేసిన సేవ శ్లాఘనీయమైందని దీప అన్నారు. సేవాదళ్ బాధ్యత చాలా గొప్పది నెహ్రూ అధ్యక్షులుగా మొదలైన సేవాదళ్ ప్రస్థానం అనేక గొప్ప కార్యక్ర మాలను చేసిందని ఆమె గుర్తుచేసుకు న్నారు. కాంగ్రెస్‌లో పనిచేసేవారికి తప్పకుండా గౌరవం దక్కుతుందని ఆయన అన్నారు. కరోనాసమ యంలో సేవాదళ్ అద్భుతమైన సేవ చేసిందని ఆమె గుర్తుచేశారు. సేవాదళ్ వందసంవత్సరాల ఉత్సవాలలో జాతీయ అధ్యక్షుడు లాల్‌జి దేశాయి మాట్లాడుతూ గుజరాతీలు దేశాన్ని లూటీ చేస్తున్నారని ఆరోపించారు. మోడీని,అమిత్‌షాను గద్దెదించాలని వారు ఈ దేశానికి శనిలా పట్టుకు న్నారని అన్నారు. మాజీ ఎంపి మధుయాష్ఠీ మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్‌కు ధీటుగా సేవాదళ్ పటిష్ఠంగా ఉందని లౌకికభావాలు వ్యాప్తిచేయడంతోపాటు ప్రజల్లోశాస్త్రీయ విజ్ఞానం పెంచడానికి నిరంతరం పనిచేస్తున్నదని ఆయన తెలిపారు. వచ్చే ఐదేండ్లు కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి సేవాదళ్ మరింత పనిచేయాలని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో సేవాదళ్ కార్యకలాపాలు తగ్గిపోయాయని ఆయన అన్నారు.

రాజ్యసభసభ్యుడు అనిల్ యాదవ్ మాట్లాడుతూ సేవాదళ్ లేనిదే కాంగ్రెస్ లేదని ఆయన అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమపథకాలు ఎన్నో కొత్తవి ఆవిష్కరించారని వాటిని ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాలని ఆయన సేవదళంకు హితవు చెప్పారు. వి.హనుమంతరావు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ సేవాదళ్ నుంచి తన ప్రస్థానం మొదలు పెట్టి ప్రధాన మంత్రిగా ఎదిగారని ఆయన తెలిపారు. గ్రామ స్థాయిలో కూడా కష్టాలలో ఉన్న వారికి సేవ చేయాలి అని అన్నారు.

# జాతీయ రహదారుల నిర్మాణంలో వేగం పెంచండి

### ఖమ్మం-దేవరపల్లి రోడ్డు 2025 మేకు పూర్తి చేయాలి

### మర్రిచెట్టు తొలగింపుపై అటవీశాఖ అనుమతులు తీసుకోండి

### ఎన్‌హెచ్‌ఏ అధికారులతో సమీక్ష జరిపిన ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకరెడ్డి



బుధవారం అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఆర్‌అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్,నవంబరు20,ప్రభాతవార్త:** జాతీయ రహదారులను గత ప్రభుత్వం పదేళ్ళు పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, అభివృద్ధి కుంటుపడి ప్రజలు దినదినగండంగా ప్రమాదాలతో సావాసం చేస్తూ ఆ రోడ్లపై ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదనవ్యక్తం చేశారు.బుధవారం బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో జాతీయ రహదారులపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ మంత్రి అధికారులు గతాన్ని పక్కనపెట్టి జాతీయ రహదారి నిర్మాణ పనులను పరుగులు పెట్టించాలని ఆదేశించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికి జాతీయ రహదారుల నిర్మాణాలను ఆపొద్దని ఆయన సూచించారు. రోడ్ల విస్తరణలో చిన్న సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని మీకు 24గంటలు అందుబాటులో ఉంటానని అధికారులకు చెప్పారు. రోడ్డు విస్తరణలో మర్రిచెట్లు తొలగించేంప్పుడు అటవీశాఖ అనుమతులు తీసుకోవాలని మంత్రి సూచించారు. విజయవాడ నాగ్‌పూర్ సెక్షన్ (ఎన్.హెచ్.163జీ) నాలుగు వరుసలుగా నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ రహదారికి సంబంధించి 8 ప్యాకేజీలు అవార్డు అయ్యాయని ఎందుకు ఆలస్యం అవుతుందని మంత్రి అధికారులను ప్రశ్నించారు. దీనికికి ఎన్.హెచ్.ఏ.ఐ ఆర్ఓ శివశంకర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగేశ్వర్ రావుస్పందిస్తూ 300 కిలోమీటర్లున్న ఈ రహదారిని మెగా ఇంజనీరింగ్ సంస్థ నిర్మిస్తున్నదని తెలిపారు. భూసేకరణలో ఎదురవుతున్న ఇబ్బందుల దృష్ట్యా, నిర్మాణ సంస్థ పనులు చేయడంలో జాప్యం జరుగుతుందని వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. భూసేకరణకు ఇబ్బందులు లేనిచోట వెంటనే పనులు మొదలు పెట్టడానికి మెగా ఇంజనీరింగ్ సంస్థకు చెపుతానని కొమటిరెడ్డి ఎన్‌హెచ్ అధికారులకు తెలిపారు. త్వరలోనే మంచిర్యాల, వరంగల్, ఖమ్మం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి భూసేకరణను వేగవంతం చేసేలా చర్యలు చేపడతామని మంత్రి ఎన్‌హెచ్ ఏ అధికారులకు హామీ ఇచ్చారు. బ్రౌన్‌ఫీల్డ్ రోడ్డు రెండు వరసల నుంచి నాలుగువరసలకు విస్తరిస్తున్న హైదరాబాద్ - డిండి (ఎన్.హెచ్. 765) కి సంబంధించి 85 కిలోమీటర్లున్న రహదారి పనుల అలైన్‌మెంట్ పై ఒకటి రెండు రోజుల్లో ముఖ్యమంత్రి సమావేశం ఏర్పాటు చేసి తుది నిర్ణయం తీసు కొంటామని చెప్పారు. వెంటనే డీపీఆర్ సిద్ధం చేసి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కొమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. నాలుగు వరుసలుగా విస్తరిస్తున్న ఖమ్మం- దేవరపల్లి (ఎన్.హెచ్. 365జీజీ) గ్రీన్ ఫీల్డ్ రహదారి నాణ్యత ప్రమాణాలను ప్రతీరోజు పరీక్షించాలని ఏదైనా నాణ్యతాలోపం ఉంటే సంబంధిత సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి అధికారుకు సూచించారు. 2025 మే లేదా జూన్ కల్లా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లక్ష్యం పెట్టారు. 6 వరుసలుగా నిర్మిస్తున్న కర్నూల్ - రాయచూర్ (ఎన్.హెచ్ 150సీ) గ్రీన్ ఫీల్డ్ రహదారి రెండు ప్యాకేజీలుగా పనులు జరుగుతున్నాయని, ఇందులో ఒక ప్యాకేజీ 38 కిలోమీటర్లు మరో ప్యాకేజీ 38 కిలోమీటర్లుగా ఉన్నాయని అధికారులు మంత్రికి రోడ్డు ప్రస్తుత పరిస్థితి వివరించారు. మొదటి ప్యాకేజీ పనులు వచ్చే యేడాది మేజూన్ కల్లా పూర్తవుతాయని, రెండవ ప్యాకేజీలో టన్నెల్స్ వంటి నిర్మాణాలు ఉన్నందున 2025 డిసెంబర్ కల్లా పూర్తవుతాయని మంత్రి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. హైదరాబాద్ మన్నెగూడ జాతీయ రహదారి కొంత బ్రౌన్ ఫీల్డ్, మరికొంత గ్రీన్ ఫీల్డ్ గా 45 కిలోమీటర్ల పొడవుతో నిర్మిస్తున్నమని అధికారులు తెలిపారు. హైదరాబాద్ - మన్నెగూడ (ఎన్.హెచ్163) రహదారి పనులు అవార్డు కావడంతో 15 రోజుల క్రితం పనులు ప్రారంభమైనాయని అధికారులు తెలిపారు. ఈ రహదారిపై అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాలుగువరసల రోడ్డు నిర్మాణం పనులను మరింత స్పీడప్ చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.హైదరాబాద్ - నాగ్ పూర్ (ఎన్.హెచ్ 44) కు సంబంధించిన పనుల పురోగతిపై అధికారులను మంత్రి ప్రశ్నించారు. 17 కిలోమీటర్లు, 10 కిలోమీటర్లున్న రెండు ప్యాకేజీల గురించి మరియు హైదరాబాద్ బెంగళూర్ (ఎన్.హెచ్ 44) జాతీయ రహదారి పరిధిలో 12 కిలోమీటర్లున్న మూడో ప్యాకేజీ పనులు ఎక్కడి వరకు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. అయితే, రోడ్ వైడెనింగ్, ఫ్లైఓవర్ల నిర్మాణాల్లో భూసేకరణ ప్రధాన అడ్డంకిగా మారిందని అధికారులు మంత్రి దృష్టికి తెచ్చారు. మంత్రి స్పందిస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి భూసేకరణకు ఉన్న అడ్డంకులపై చర్చించి సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరిస్తున్న ఈ రహదారులు హైదరాబాద్ రాకపోకలు సాగించే ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందుల నుంచి తక్షణ ఉపశమనం కలిగిస్తాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. హైదరాబాద్ - విజయవాడ (ఎన్.హెచ్65) పై బ్లాక్ స్పాట్ల పనులు జరుగుతున్నాయని, వాటిని పూర్తి చేయడానికి ఇంకా రెండు సంవత్సరాల కాలపరిమితి ఉందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, రోజు పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగి ప్రయాణికులు ప్రాణాలు పోగట్టుకుం టున్నారని కాలపరిమితివంటి అంశాల గురించి ఆలోచించకుండా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

# కాంగ్రెస్‌వి విజయోత్సవాలు కాదు..వంచనోత్సవాలు

### మోడీ పేరు కూడా ఉచ్ఛరించే అర్హత రేవంత్ రెడ్డికిలేదు: బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబరు20:** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అన్ని విధాలుగా మోసం చేసిందని బిజెఎల్పీనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరో పించారు. కాంగ్రెస్‌వి ప్రజా పాలన విజయోత్సవాలు కాదు.. ప్రజా వంచన ఉత్సవాలు అని వ్యాఖ్యానించారు.ఒక అసమర్థుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తే రాష్ట్రం ఏ రకంగా దివాళా తీస్తుందో పాలన అస్తవ్యస్తంగా మారుతుందో... రేవంత్ రెడ్డిని ఒక ఉదాహరణగా చెప్పొచ్చు నంటూ దుయ్యబట్టారు. బుధవారం బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజలకు ఇచ్చిన హామీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటీ నెరవేర్చలేదు ప్రజలకు చెప్పుకునేది ఏమీ లేదు. అందుకనే కాంగ్రెస్ విజయోత్సవాల సభలో.. రేవంత్ రెడ్డి ఏదోరకంగా ప్రతిపక్షాలపై దాడి చేయాలనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోదీపై, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై అభాండాలతో విరుచుకుపడ్డారని తప్పుపట్టారు. దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసి, భారత్‌ను ప్రపంచంలో ఐదవ ఆర్థిక శక్తిగా నిలబెట్టేందుకు మోదీ అహర్నిశలు కృషి చేశారు. చేస్తున్నారు. అసలు నరేంద్ర మోదీ పేరు కూడా ఉచ్చరించే అర్హత రేవంత్ రెడ్డికి లేదన్నారు.కిషన్ రెడ్డిని మోదీ బానిస అంటూ విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి... అసలు ఆయన ఎవరికి బానిసో గుర్తుతెచ్చుకోవాలన్నారు.రేవంత్ రెడ్డి... అదే సభలో సోనియా గాంధీ కాళ్లు కడిగి నెత్తిమీద పోసుకుంటానని వ్యాఖ్యానించాడు.ఆయన ముఖ్యమంత్రి పదవి ఎప్పుడు ఊడిపోతుందో తెలియదు కాబట్టే.. సోనియా గాంధీ కాళ్లు కడిగి ప్రసన్నం చేసుకుంటున్నడు అని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సోనియా గాంధీని బలిదేవత అని సంబోధించి, ఈరోజు తన పదవిని కాపడుకోవడం కోసం సోనియా కాళ్లు కడిగి నెత్తిమీద పోసుకుంటానని వ్యాఖ్యానిస్తున్నరంటే ఎంతకు దిగజారారో తెలుస్తున్నదన్నారు. అప్పటి యూపీఏ ప్రభుత్వం అనాలోచితంగా రూపొందించిన ఏపీ పునర్విభజన బిల్లును ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు నష్టం జరగకుండా రూపొందించి ఉండాల్సిందని మాత్రమే ప్రధాని మోదీ మాట్లాడారు తప్పితే.. తెలంగాణ రాష్ట్రానికి వ్యతిరేకంగా ఏనాడూ మాట్లాడలేదన్నారు. పునర్విభజన చట్టం విషయంలో బిజెపి గురించి ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడటం సరికాదని హెచ్చరిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలల పాలనలో ప్రజలకు ఏం చేశారో, ఏం సాధించారో ప్రజలకు తెలియజేయాలన్నారు.యువత, రైతులు, మహిళలు, నిరుద్యోగులు.. ఇలా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా, రేవంత్ రెడ్డి ఏ మొహం పెట్టుకుని విజయోత్సవాలు జరుపుకుంటున్నట్లు? అని ప్రశ్నించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టి.. ఎగవేతల ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పేరుతెచ్చుకున్నారు.ముఖ్యమంత్రి కాగానే మొదటి సంతకం 6 గ్యారంటీలపై పెట్టి, చట్టబద్ధత కల్పిస్తామని రేవంత్ రెడ్డి చెప్పిండు. బాండ్ పేపర్ తో ప్రజల్లోకి వెళ్లిండు.అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అవుతున్నప్పటికీ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించని రేవంత్ రెడ్డి అసమర్థ సీఎం కాదా?మోసపూరిత హామీలతో ప్రజలను మోసగించామని చెప్పి ఈ విజయోత్సవాలు జరుపుకుంటున్నారా? అని ప్రశ్నించారు. రేవంత్ సొంత నియోజకవర్గంలో ఫార్మాసిటీ పేరుతో గిరిజన బిడ్డలు, రైతుల భూములు గుంజుకోవడానికి చేస్తున్న అరాచకాలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నరు.రాష్ట్రాన్ని మరింత అప్పులపాల్జేశారు.ఇదేనా మార్పు అంటే?ఆయా శాఖలవారీగా నెరవేర్చిన హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. దీనిపై ఎక్కడ చర్చిం చేందుకైనా రెడీ.11 నెలల్లో రూ.75 వేల కోట్ల అప్పులు తీసుకొచ్చినందుకు కాంగ్రెస్ విజయో త్సవాలు జరుపుకునేది..? చెరువుల పరిరక్షణ పేరుతో హైడ్రాతో గ్రేటర్ హైద రాబాద్ పరిధిలో ఇండ్లను కూలగొట్టినందుకేనా కాంగ్రెస్ విజ యోత్సవాలు జరుపుకుం టున్నది?మూసీ సుందరీకరణ పేరుతో పేద ప్రజలు, దళితులు కట్టుకున్న ఇండ్లు కూల్చినందుకా..?మూసీ సుందరీకరణ పేరుతో లక్షా 50వేల కోట్లకు అంచనాలు పెంచి, మీ ఆస్థాన గుత్తేదారుల జేబులు నింపేదుకేనా విజయోత్సవాలు చేసుకుంటున్నది..? అని ప్రశ్నించారు.విపక్ష ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోచేర్చుకుని చట్టాలకు తూట్లు పొడుస్తున్నందుకాకాంగ్రెస్ విజయోత్సవాలు జరుపుకుంటున్నది..? అని ప్రశ్నించారు.

# ప్రైవేటు ఇంటర్, డిగ్రీ కళాశాల సమస్యల పట్ల సానుకూలంగా ఉన్నాం

### కళాశాలల యజమానుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్, నవంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రైవేటు డిగ్రీ, ఇంటర్ కళాశాలలకు సంబంధించిన వివిధ సమస్యల పట్ల ఈ ప్రభుత్వానికి అవగాహన ఉందని.. వారి సమస్యలపట్ల సానుకూలంగా స్పందిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డితోపాటు.. ప్రైవేటు కళాశాలల యజమానుల సంఘం సభ్యులతో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. కళాశాలల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. రాష్ట్రంలో గడిచిన రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతోపాటు.. బకాయిల గురించి ఎన్ని సార్లు మంత్రులు, అధికార్ల చుట్టూ తిరిగినా, ముఖ్యమంత్రి గారిని ఎన్ని సార్లు కలుద్దాం అని ప్రయత్నించినా కనీసం సమయం ఇవ్వక పోవడం, మంత్రులు అధికారులు, ముఖ్యమంత్రి విద్యా సంస్థల సమస్యను కనీసం వినే ప్రయత్నం కూడా చేయకపోవడం, ఫీజు బకాయిలు ఒక్క రూపాయి కూడా విడుదల కాకపోవడంతో కళాశాలలు గత 4,5 నెలలు గా జీతాలు ఇవ్వలేని, భవనాల అద్దె చెల్లించలేని, వడ్డీల భారంతో , కొత్త అప్పులు పుట్టలేని పరిస్థితుల్లో కళాశాలలు నడపడం భారం అయిందని యాజమాన్యాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో సుమారు 7 లక్షల మంది డిగ్రీ, పీజీ విద్యార్థులు నష్ట పోకుండా ఇన్నిరోజులు నెట్టుకు వచ్చామని కానీ ఇక తమ వల్ల కావడం లేదని పేర్కొంటూ యాజమన్యాలు ఈ నెల 19 నుంచి నివరధిక బంద్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే.

## చైనా మాస్టర్స్ సూపర్ బ్యాడ్మింటన్‌లో..
# అనుపమ సంచలనం



**ఢిల్లీ:** చైనా మాస్టర్స్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నీ తొలి రౌండ్‌లో భారత్ యువ షట్లర్ అనుపమ ఉపాధ్యాయ సంచలనం సృష్టించింది. ప్రపంచ 15వ ర్యాంకర్, సీనియర్‌ను మట్టి కరిపించింది. చైనాలోని షెన్‌జెన్‌లో జరిగిన మాస్టర్స్ సూపర్ టోర్నమెంట్‌లో జరిగిన మహిళల సింగిల్స్ మొదటి రౌండ్‌లో 19 ఏళ్ల అనుపమ 21-17, 8-21, 22-20తో ప్రపంచ 15వ ర్యాంకర్, అమెరికాకు చెందిన బీవెన్ జెంగ్‌ను ఓడించింది. 48 నిముషాల పాటు హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో అమె అరంభం నుండే దూకుడు ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో మొదటి గేమ్‌లో 11-3తో అధిక్యం సాధించింది. తర్వాత జెంగ్ కోలుకున్నా అప్పటికే అధిక్యంలో ఉన్న అనుపమ అ గేమ్‌ను సొంతం చేసుకుంది. కానీ రెండో గేమ్‌లో పుంజుకుంది. నిర్ణయాత్మక మూడో గేమ్ ఒక దశలో ఇరువురు 20-20తో సమంగా నిలిచినప్పటికీ జెంగ్ చేసిన తప్పిదాలతను స్వినియోగం చేసుకున్న భారత్ షట్లర్ మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. కాగా మిక్స్‌డ్ డబుల్స్‌లో భార్యాభర్తల జంట సుమిత్‌రెడ్డి-సికిరెడ్డి 23-21, 17-21, 21-17తో అమెరికాకు చెందిన ప్రెస్లీ స్మిత్, జెన్నీ ద్వయాన్ని ఓడించి ప్రిక్వార్టర్‌కు చేరింది. ఇక పురుషుల సింగిల్స్‌లో ప్రియన్షు రాజావత్, మహిళల సింగిల్స్‌లో అకర్షి కశ్యప్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు.

# వరల్డ్ నంబర్ 1 హార్ధిక్ పాండ్యా

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజా ర్యాంకింగ్స్‌లో టీమిండియా స్టార్ క్రికెటర్ హార్ధిక్ పాండ్యా సత్తా చాటాడు. టీ20 పురుషుల ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం సంపాదించాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో టీ20 సిరీస్‌లో ఆలౌ రౌండ్ ప్రతిభతో ఆకట్టు కున్న హార్ధిక్‌నప్రపంచ నెంబర్ 1గా అవతరించాడు. ఈ మేరకు ఈ ర్యాకింగ్స్‌ను బుధవారం ఐసీసీ విడుదల చేసింది. ఈ ర్యాంకింగ్స్‌లో రెండు స్థానాలు ఎగబాకిన హార్ధిక్ అగ్ర పీఠం కైవసం చేసుకున్నాడు. ఈ క్రమంలో నేపాల్‌కు చెందిన దీపేంద్ర సింగ్ ఐరీ, ఇంగ్లండ్ విధ్వంసకర వీరుడు లియామ్ లివింగ్‌స్టోన్‌ను హార్ధిక్ అధిగమించాడు. మరోవైపు టీమిండియా యువ సంచలనం, సెంచరీల విరుడు తిలక్‌వ వర్మ ఏకంగా 69 స్థానాలు ఎగబాకి టీ20 మెన్స్ బ్యాటర్స్ ర్యాకింగ్స్‌లో 3వ ర్యాంకు సాధించడం విశేషం. అదే విధంగా మరో శతకాల ప్లేయర్ సంజు శాంసన్ కూడా 17 స్తానాలు జంప్ చేసి 22వ ర్యాంకుకు చేరుకున్నాడు. ఐసీసీ మెన్స్ ఆల్ రౌండర్ల ర్యాంక్‌లో టాప్ 5లో 244 రేటింగ్ పాయింట్లతో హార్ధిక్ పాండ్యా (భారత్) అగ్రస్థానంలో ఉండగా, 231 పాయింట్లతో దీపేంద్ర సింగ్ ఐరీ (నేపాల్) 2వ, 230 పాయింట్లతో లియామ్ లివింగ్‌స్టన్ (ఇంగ్లండ్), 209 పాయింట్లతో మార్కస్ స్లోయినిస్ (ఆస్ట్రేలియా), 209 పాయింట్లతో వనిందు హాసరంగ (శ్రీలంక) ఉన్నారు. అలాగే బ్యాటర్ల జాబితాలో 855 పాయింట్లతో ట్రవిస్ హెడ్ (ఆస్ట్రేలియా), 828 పాయింట్లతో ఫిల్ సాల్ట్ (ఇంగ్లండ్), 806 పాయింట్లతో తిలక్ వర్మ (భారత్), 788 పాయింట్లతో సూర్యకుమార్ యాదవ్ (భారత్), 742 పాయింట్లతో బాబర్ అజం (పాకిస్థాన్) వరుసగా టాప్ 5 స్థానాల్లో ఉన్నారు.








## మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో..
# స్మృతి కళ్లు చెదిరే రన్నింగ్ క్యాచ్

**ఢిల్లీ:** మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో టిమిండియా స్టార్ ప్లేయర్ స్మృతి మంధన కళ్లు చెదిరే రన్నింగ్ క్యాచ్ పట్టుకుంది. డబ్ల్యూబీబీఎల్‌లో ఆడిలైడ్ స్ట్రయికర్స్‌కు ఆడే మంధన పెర్త్ స్కార్చర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అదిరిపోయే ఫీల్డింగ్ విన్యాసాన్ని ప్రదర్శించింది. ఈ మ్యాచ్‌లో స్మృతి అమండ జేడ్ బౌలింగ్‌లో కార్లీ లీసన్ క్యాచ్‌ను పట్టుకుంది. స్కార్చర్స్ ఇన్నింగ్స్ 15వ తొలి బంతికి లీసన్ కవర్స్ దిశగా షాట్ ఆడగా, మిడ్ ఆఫ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న స్మృతి వెనక్కు పరిగెడుతూ కళ్లు చెదిరే క్యాచ్ పట్టుకుంది. ఈ మ్యాచ్‌లో స్మృతి మొత్తం 3 క్యాచ్‌లు పట్టుకుంది. ఈ మూడు అద్భుతమైన క్యాచ్‌లే కావడం విశేషం. మైదానంలో పాదరసంలా కదిలిన స్మృతి బ్యాట్‌తోనూ రాణించింది. 29 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 41 పరుగులు చేసింది. స్మృతి బ్యాట్‌తో, ఫీల్డ్‌తో రాణించడంతో ఆడిలైడ్ స్ట్రయికర్స్ 30 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్ట్రయికర్స్ జట్టులో మందన 41 పరుగులు, కేటీ మ్యాక్ 41 పరుగులు, లారా వోల్వార్ట్ 48 పరుగులతో రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది.. స్కార్చర్స్ బౌలర్లలో అలానా కింగ్ 3 వికెట్లు, కెప్టెన్ షోఫీ డివైన్ 2 వికెట్లు పడగొట్టగా, క్లోఇన్స్‌వర్త్ ఒక వికెట్‌ను దక్కించుకుంది. అనంతరం 170 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిఇగిన స్కార్చర్స్ టీమ్ బ్యాటర్ మెగాన్ షట్ 3/19, ముసాంగ్వే 2/35, అమండ జేడ్ వెల్లింగ్టన్ 2/26, తహిల మెక్‌గ్రాత్ 1/27 ధాటికి నిర్ణీత ఓవర్లలో 139 పరుగులు మాత్రమే చేయగలిగిందిఇ. స్కార్చర్స్ ఇన్నింగ్స్‌లో బ్రూక్ హ్యాలీడే 47 పరుగులు, సోఫీ డివైన్ 35 పరుగులు, అలానా కింగ్ 29 పరుగులతో నాటౌట్‌గా ఒక మోస్తరు స్కోర్లు చేశారు.



# గవాస్కర్ ట్రోఫీ భారత్‌కు చావో రేవో






## వరల్డ్ టెస్టు ఫైనల్‌కు చేరాలంటే ఇదే కీలకం
## విధిగా 4-0తో సిరీస్ గెలవక తప్పని పరిస్థితి

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మకమైన బోర్డర్ గావస్కర్ ట్రోఫీ సిరీస్ రేపటి నుండి ప్రారంభం కాబోతోంది. ఈ సిరీస్ టీమిండియాకు చావో రేవో లాంటిదే అని చెప్పవచ్చు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్-2025 ఫైనల్‌కు చేరాలంటే గావస్కర్ ట్రోఫీ 4-0తో సిరీస్ గెలవాల్సిన పరిస్థితి భారత్‌కు ఏర్పడింది. ఇది జరగాలంటే భారత్ బ్యాటర్లు అసాధరణంగా ప్రదర్శన చేయాల్సిందే. ఇటీవల సొంత గడ్డ మీద న్యూజిలాండ్ చేతిలో టీమిండియా వైట్‌వాష్‌కు గురి కావడంతో ప్రస్తుతం జట్టు ప్లేయర్లంతా తీవ్ర ఒత్తిడి, విమర్శలను ఎదుర్కొంటున్నారు. దీనికి తగినట్లుగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రాహుల్ లాంటి సీనియర్లు ఫామ్‌లో లేకరపోవడంతో పాటు, షమీ కూడా అందుబాటులో లేడు మరోపక్క ప్రత్యర్థి జట్టు గత రెండు సీజన్లలో వలె అంత తేలిగ్గా లొంగేలా కనిపించడం లేదు. ఆస్ట్రేలియా జట్టులో మ్యాచ్ విన్నర్లు చాలా మంది ఉన్నారు. అందరి కన్నా స్టీవ్ స్మిత్‌తో టీమిండియాకు ఎక్కువ ప్రమాదం పొంచి ఉంది. ఆ మధ్యలో బాల్ టాంపరింగ్ వివాదం వల్ల ఓ రెండేళ్లు స్మిత్ ఇబ్బంది పడ్డాడు. అయితే అంతకు ముందు స్టీవ్ స్మిత్ ఎలా పరుగుల వరద పారించాడనేది అందరికీ తెలిసిందే. పైగా భారత్ జట్టు అంటే అతడికి ప్రియమైన ప్రత్యర్థిగా భావిస్తాడు. 2014లో ఏకంగా 4 సెంచరీలతో చెలరేగి ఆడిన స్టీవ్ స్మిత్, గత రెండు సిరీస్‌ల్లో మాత్రం ఒక మోస్తరు ప్రదర్శన మాత్రమే చేశాడు. గత ఏడాది ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లోనూ టీమిండియాపై శతకం బాది ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇక ట్రావిస హెడ్, నిరుడు డబ్ల్యూటీసీ ఫైనల్‌తో పాటు, వన్డే ప్రపంచ కప్ తుది పోరులో భారత్‌ను దెబ్బ కొట్టిన దెబ్బ ఇప్పటికీ టీమిండియాను భయపెడుతోంది. అలాగే ఓపెనింగ్‌లో ఉస్మాన్ ఖవాజా, మూడో స్థానంలో లబుషేన్ వంటి మెరుగైన బ్యాటర్లు ఉన్నారు. మిడిల్ ఆర్డర్‌లో హెడ్, కేరీ కీలక పాత్ర పోసించే సత్తా ఉంది. అంతేకాకుండా బౌలింగ్‌లోనూ ఆస్ట్రేలియా బలంగా ఉంది. కెప్టెన్ కమిన్స్‌తో పాటు, స్టార్క్, హేజల్ ఉడ్‌లను ఎదుర్కోవడం అంత ఈజీ కాదు. మరో పేసర్ బోలెండ్ కూడా మంచి ఊపు మీదే కనిపిస్తున్నాడు. కాగా ఆస్ట్రేలియా తమ తుది జట్టులో ఒక స్పిన్నర్‌కు ఛాన్స్ ఇస్తుంది కానీ, ఆ ఒక్కడూ అదిరే ప్రదర్శన చేస్తాడు. లైయన్ ఎలాంటి పిచ్‌పై అయినా టర్న్ చేసి వికెట్లు పడగొట్టగలడు. ఇక లోయరార్డర్‌లో ఆడే కమన్స్, స్టార్క్ బ్యాటింగ్‌లోనూ మంచి ప్రదర్శన చేయగలిగే సత్తా ఉంది. ఇంకా చెప్పాలంటే ఆస్ట్రేలియాకు సిరీస్‌లో ఏకైక సమస్య, భావాజాకు సరైన ఓపెనింగ్ భాగస్వామి ఉండకపోవడమే. వార్నర్ రిటైర్ అయ్యాక స్మిత్‌ను ఆ స్థానంలో ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. ఇక పోతే కొత్త ప్లేయర్ మెక్స్వీనీకి అవకాశమిచ్చారు. అతడు కూడా గణనీయంగా సత్తా కలిగిన ప్లేయర్‌గానే భావించి జట్టులో చోటిచ్చారు. ఇటువంటి పరిస్థితుల్లో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమిండియా ఎంత వరకూ వ్యూహాత్మకంగా ఆడి విజయం సాధించి, తద్వారా వరల్డ్ ఛాంపియన్ షిఫ్ ఫైనల్‌కు వెళుతుందనేది సర్వత్రా ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు.

## శ్రీలంక, న్యూజిలాండ్ మ్యాచ్ రద్దు


**ఢిల్లీ:** శ్రీలంక, న్యూజిలాండ్ మధ్య మూడో వన్డే మ్యాచ్ అర్థంతరంగా రద్దయింది. పల్లెకెలె వేదికగా ఈ రెండు జట్ల మధ్య జరగాల్సిన మూడో వన్డే వర్షం కారణంగా నిలిపివేసినట్లు అంపైర్లు ప్రకటించారు. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ టాస్ గెలిసి తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. 21 ఓవర్ల పాటు సజావుగా సగింది. ఆ తర్వాత ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో మ్యాచ్‌ను రద్దు చేశారు. మ్యాచ్ ఆగిపోయే సమయానికి న్యూజిలాండ్ వికెట్ నష్టానికి 112 పరుగులు చేసింది. టీమ్ రాబిన్సన్ 9 పరుగులు చేసి ఔట్ కాగా, విల్ యంగ్ 56 పరుగులు, హెన్రీ నికోల్స 46 పరుగులతో అజేయంగా నిలిచారు. లంక బౌలర్లలో మొహమ్మద్ షిరాజ్‌కు ఓ వికెట్ దక్కింది.. కాగా, మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో శ్రీలంక తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ ఆధిక్యాన్ని సంపాదించుకుంది. తద్వారా 2-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది.. ఈ సిరస్‌కు ముందు రిగిన రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్ 1-1తో డ్రా అయింది. రెండు మ్యాచ్‌ల ట20, మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ల కోసం న్యూజిలాండ్ జట్టు శ్రీలంకలో పర్యటించింది..




# 70.95 బిలియన్ డాలర్లకు విదేశీ పెట్టుబడులు

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, నవంబరు 20:** ఇండస్ట్రియల్ ఛాంబర్ సీఐఐ ప్రకారం మేక్ ఇన్ఇండియా వంటి ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు వివిధ రంగాలకు ఉత్పత్తి అనుబంధిత ప్రోత్సాహక పథకాలు (పీఎల్ఐ) భారతదేశంలో ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడానికి విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించడంలో సహాయపడుతున్నాయని పేర్కొంది. రోడ్లు, రైల్వేలు, ఓడరేవుల వంటి మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం పెట్టుబడులు పెంచడంతో దేశీయ పరిశ్రమను మరింత పోటీగా మారుస్తున్నాయని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు రాసిన లేఖలో సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ పేర్కొన్నారు. భౌగోళిక రాజకీయ పరిస్థితులు భారతదేశానికి అనుకూలంగా మారడంతో అదే సమయంలో భారతదేశంలో విధాన మార్పు కూడా సంభవించిందని అనేకప్రపంచ కంపెనీలు తమ ఉత్పత్తి కేంద్రాలను విస్తరించాలని చూస్తున్నాయని నవంబర్ 5న రాసిన లేఖలో పేర్కొన్నారు. ఎఫ్‌డీఐ ఇన్‌ఫ్లోలు 2014-15లో 45.14 బిలియన్‌ల డాలర్ల నుంచి 2023-24 నాటికి 70.95 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ పెట్టుబడుల పెంపుతో భారతదేశంలో ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పడానికి విదేశీ పెట్టుబడిదారుల ఆసక్తిని తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా పీఎల్ఐ పథకాలు భారీ పెట్టుబడులను ఆకర్షించాయి. ఆటో, ఎలక్ట్రానిక్స్, మెషినరీ, కెమికల్స్, షిప్పింగ్, రైల్వేస్, ఇతర రంగాలలో భారతదేశానికి సంబంధించిన తయారీ సామర్థ్యాలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మేక్ ఇన్ ఇండియా చొరవలోని ప్రతి అంశాన్ని, వ్యాపారాన్ని సులభతరం చేయడం, లాజిస్టిక్స్, కనెక్టివిటీ, పెట్టుబడి ప్రమోషన్ విషయాల్లో వినూత్న విధానాలు పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు.



## విశాల్ మెగా మార్ట్ ఐపిఒ!

**ముంబై, నవంబరు 20:** సూపర్ మార్కెట్ చైన్ విశాల్ మెగా మార్ట్ పబ్లిక్ ఇష్యూ బాటలో సాగుతున్నట్లు చూపిస్తుంది. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం డిసెంబర్‌లో ఐపీవో చేపట్టనుంది. రూ.8,000 కోట్లు సమీకరించే ప్రణాళికలో ఉంది. పీఈ దిగ్గజం కేదారా కేపిటల్ అండ్ పార్ట్నర్స్‌కు పెట్టుబడులున్న కంపెనీ లిస్టయితే 2024 యేడాదికి అతిపెద్ద ఇష్యూగా నిలవనుంది. ఇంకా దేశీయ ప్రైమరీ మార్కెట్లో నాలుగో పెద్ద ఐపీవోగా రికార్డులకు ఎక్కనుంది. మార్చితో ముగిసిన (2023-24) రూ.8,912 కోట్ల ఆదాయం, రూ.462 కోట్ల నికర లాభం ఆర్జించింది. వాస్తవానికి దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇటీవల నమోదవుతున్న దిద్దుబాట్ల కారణంగా నవంబర్‌లో చేపట్టిన ఇష్యూని విశాల్ మెగామార్ట్ డిసెంబర్‌కు వాయిదా వేసినట్లు తెలుస్తోంది. కంపెనీ ఇప్పటికే లండన్, సింగపూర్ తదితర ప్రాంతాలలో రోడ్లపై విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లతో చర్చలు సంబంధిత వ్యక్తులకు చేరాయి. కాగా వచ్చే నెల మధ్యలో చేపటనున్న ఐపీవోలో రాజా ఈక్విటీ జారీలేనట్లు కనిపిస్తోంది.




నిధుల సమీకరణకు వీలుగా హోల్డింగ్ కంపెనీ సంయత్ సర్వీసెస్ ఎల్ఎల్‌పి వాటాలు విక్రయించబడతాయి. ప్రస్తుతం విశాల్ మేగామార్ట్‌లలో సంయత్ సర్వీసెస్‌కు 96.55 శాతం వాటా ఉంది. కంపెనీ సీఈవో గుణేందర్ కపూర్ వాటా 2.45శాతంగా ఉంది. సుమారు 626 సూపర్ మార్కెట్ల ద్వారా కంపెనీ దుస్తులు, ఎఫ్ఎక్స్, సాధారణ వర్తక వస్తువులు తదితర పలు ప్రొడక్టులను విక్రయిస్తోంది.

## వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌పై విప్రో చైర్మన్ కొత్త పంథా

**ముంబై, నవంబరు 20:** వర్క్‌లైఫ్‌బ్యాలెన్స్ అంశంపై ఎప్పుడూ భిన్నాభిప్రాయాలు వినిపిస్తూనే ఉంటాయి. పని వ్యక్తిగత జీవితం మధ్య సమతూకం చాలా ముఖ్యమైనదని కొందరు భావిస్తుంటే, పనికే ఎక్కువ సమయం కేటాయించాలని వాదించేవారూ ఉన్నారు. తాజాగా ఈ అంశంపై విప్రో చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ మాట్లాడారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ చాలా ముఖ్యమైనదన్న ఆయన, విషయం ఇప్పుడు వివాదంగా మారిపోయింది.

బెంగళూరు టెక్ సమ్మిట్ 2024లో పాల్గొన్న రిషద్ ప్రేమ్ జీ వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ గురించి మాట్లాడారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అనేది చాలా ముఖ్యమైన అంశం. కోవిడ్ విజృంభణ కంటే ముందు ఈ విషయాన్ని తెలుసుకున్నా. ఆ తర్వాత వచ్చిన హైబ్రిడ్ వర్కింగ్ మోడల్ కూడా వర్క్ లైఫ్ బ్యాలెన్స్ సాయపడుతుందని నమ్మాలా అని ఆయన అన్నారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఒకప్పుడు ఆఫీసుకు వచ్చి పని ముగించుకొని ఇంటికి వెళ్లాక మిగిలిన సమయం అంతా కుటుంబంతో గడిపేవాళ్లం. కానీ ఉద్యోగుల అభిప్రాయాలు మారాయి. ఇప్పుడు విధులు నిర్వహించే సమయంలోనూ ఇన్‌స్టాగ్రామ్ స్క్రోల్ చేయడానికి టైం కావాలని కోరుకుంటున్నారు. అలా కొంత సమయం కూడా పనిచేయడం లేదు అని ప్రేమజీ అన్నారు. పని గంటల విషయంలో ఇన్ఫోసిస్ నారాయణ (నారాయణ మూర్తి) మూర్తి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ప్రేమ్‌జి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. వారానికి 70 గంటల పని చేయాలనే తన విధానానికి తుది వరకు మద్దతు ఉంటుందని నారాయణమూర్తి తాజాగా పునరుద్ఘాటించారు. అంతేకాదు తనకు లైఫ్ బ్యాలెన్స్ విధానంపై విశ్వాసం లేదని వెల్లడించిన విషయం తెలిసిందే.


## నిస్సాన్ మాగ్నైట్ ఎగుమతులు షురూ

**ముంబై, నవంబరు 20:** దక్షిణాఫ్రికాకు సరికొత్త ఈసీయూవీ న్యూ నిస్సాన్ మాగ్నైట్ ఎగుమతులను నిస్సాన్ మోటార్ ఇండియా ప్రారంభించింది. ఒక కారు, ఒకే ప్రపంచం విధానంతో పాటు భారత్‌ను గ్లోబల్ ఎక్స్‌పోర్ట్ హబ్గా మార్చాలన్న లక్ష్యంలో భాగంగా ఎగుమతులు చేపట్టారు. ఈ వాహనాలు చెన్నైలోని నిస్సాన్ అలయన్స్ ప్లాంట్ నుండి ఎగుమతి అవుతున్నాయి. సరికొత్త మాగ్నైట్ మోడల్స్ దిగుమతి చేసుకున్న మొదటి మార్కెట్‌గా దక్షిణాఫ్రికా అంతర్జాతీయంగా నిలిచింది. భారత్‌లో లాంచ్ అయిన ఒక నెలలోనే, చెన్నై పోర్ట్ నుండి 2,700 యూనిట్లకు పైగా న్యూ మాగ్నైట్ వాహనాలు ఎగుమతయ్యాయి. కాగా 2020 డిసెంబర్‌లో మాగ్నైట్ లాంచ్ అయినప్పటి నుంచి ప్రపంచవ్యాప్తంగా 150,000 యూనిట్లకు పైగా అమ్ముడుపోయాయి. ఇది నిస్సాన్‌కు మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్ చొరవ విజయాన్ని దాటుతోంది. బోల్డ్ లుక్, మెరుగైన భద్రతా ఫీచర్లు, అత్యాధునిక సాంకేతికతతో రూపొందించిన న్యూ మాగ్నైట్ ఈ యేడాది అక్టోబర్‌లో న్యూఢిల్లీలో లాంచ్ అయింది.





## ఫైనాన్స్ డీల్స్‌లో చైనా కంటే మనమే ఎక్కువ

**ముంబై, నవంబరు 20:** జనవరి-అక్టోబర్ కాలంలో భారతదేశం డీల్ పరిమాణంలో 11.9శాతం పెరుగుదలను చూసింది. ఇది ఆసియాపసిఫిక్ ప్రాంతంలో మొత్తం ట్రెండ్‌ను బకింగ్ చేసిందని ప్రముఖ డేటా, అనలిటిక్స్ కంపెనీ గ్లోబల్‌డేటా నివేదిక తెలిపింది. మరో వైపు, ఈ కాలంలో చైనా డీల్ పరిమాణంలో 22.9 శాతం క్షీణతను చవి చూసింది. 2024 జనవరి నుంచి అక్టోబర్ వరకు ఆసియా పసిఫిక్ (ఏపీఏసీ) ప్రాంతంలో మొత్తం 11,808 ఒప్పందాలు (విలీనాలు, కొనుగోళ్లు, ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ ఫైనాన్సింగ్ ఒప్పందాలు) ప్రకటించారు. 2023లో ఇదే కాలంలో ప్రకటించిన 12,406 డీల్‌లతో పోలిస్తే ఈ ఏడాది 4.8 శాతం క్షీణతను చవిచూసింది. జనవరి-అక్టోబర్ మధ్య కాలంలో ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ ఫైనాన్సింగ్ డీల్స్ వరుసగా 16.3 శాతం, 10 శాతం చొప్పున క్షీణించాయని ఒక విశ్లేషణ వెల్లడించింది. అయితే ఈ సమీక్ష వ్యవధిలో ఎం ఏ డీల్‌ల వాల్యూమ్ స్వల్పంగా మెరుగుదలను చవి చూసింది. ఏపీఏసీ డీల్ యాక్టివిటీ క్షీణించడం అనేది గ్లోబల్ ట్రెండ్‌కు అనుగుణంగా ఉంది. ఇందులో అన్ని ప్రాంతాలు డీల్ వాల్యూమ్‌లో పడిపోయాయి. ఏపీఏసీ ప్రాంతం సాపేక్షంగా మెరుగైన పనితీరును ప్రదర్శించింది. భారతదేశం వంటి కొన్ని ఏపీఏసీ దేశాల్లో అమలు చేస్తున్న ఒప్పంద కార్యకలాపాల మెరుగుదల వల్ల చైనా ఈ స్థాయి క్షీణతను చవిచూసిందని నివేదిక పేర్కొన్నారు. అలాగే సింగపూర్, మలేషియా, హాంకాంగ్, ఇండోనేషియాలు డీల్ పరిమాణంలో వరుసగా 17.6శాతం, 14.4శాతం, 13.9 శాతం, 33 శాతం క్షీణతను చవిచూశాయి. అక్టోబర్‌లో వెలువడిన మరో నివేదిక ప్రకారం ఈ ఏడాది మొదటి తొమ్మిది నెలల్లో భారతదేశంలో విలీనాలు, కొనుగోళ్ల ఒప్పంద కార్యకలాపాల విలువ 66 శాతం పెరిగింది. అంటే దాదాపు ప్రపంచ వ్యాప్తంగా 10 శాతం వృద్ధిని అధిగమించింది. మొత్తం ఆసియా పసిఫిక్ ప్రాంతం విషయానికి వస్తే 5 శాతం తగ్గింది. భారతదేశానికి సంబంధించిన ప్రత్యేక స్థితిస్థాపకత, ఆకర్షణ వల్ల ఈస్థాయి వృద్ధి సాధ్యమైందని నివేదికలో వెల్లడైంది. ముఖ్యంగా టెక్నాలజీ, మీడియా, ఇండస్ట్రియల్స్, హెల్త్‌కేర్ వంటి రంగాలు మేక్ ఇన్ ఇండియా చొరవతో భారీ ఒప్పందాలకు కారణమయ్యాయి.




## జాగ్వార్ కొత్త లోగో ఆవిష్కరణ

**ముంబై, నవంబరు 20:** టాటామోటార్స్ యాజమాన్యంలోని లగ్జరీ కార్ల తయారీ సంస్థ జాగ్వార్ (జాగస్) కొత్త లోగోను ఆవిష్కరించింది. త్వరలో ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకురానున్న తరుణంలో లోగోను సరికొత్తగా తీర్చిదిద్దింది. కాపీ నాథింగ్ క్యాప్షన్‌లో లోగోకు సంబంధించిన చిన్న క్లిక్లిను ఎక్స్‌వేదికగా పంచుకుంది. జాగ్వార్ విద్యుత్ వాహనాన్ని రాణించాలని చూస్తోంది. 2025 నాటికి మూడు ఎలక్ట్రిక్ కార్ల మోడళ్లను తీసుకు రావాలని ఆలోచిస్తోంది. ఈ నేపథ్యంలో కొత్తలోగోను లాంచ్‌చేసింది. జాగ్వల్ పాత లోగోకి కాస్త భిన్నంగా దీన్ని రూపొందించింది. కొత్త లోగోలో అప్పర్కాస్, లోయర్కస్ పదాలతో కలిపి లోగో పేరు జాగ్యూర్‌గా తీర్చిదిద్దారు.




## అర్వా ఎలక్ట్రిక్‌తో ప్యూర్ 'ఇవి' డీల్

**న్యూఢిల్లీ, నవంబరు 20:** రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ వెహికల్(ఇవి) టూ వీలర్ తయారీ సంస్థ ప్యూర్ ఇవి (ప్యూర్ ఇవి) (గ్లోబల్ మార్కెట్). 2 (మిడిల్ ఈస్ట్), ఆఫ్రికా(ఆఫ్రికా) దేశాల్లో ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించడానికి క్లారియన్ ఇన్వెస్ట్‌మెంట్ (క్లారియన్ ఇన్వెస్ట్‌మెంట్) అనుబంధ సంస్థ ఆర్వా ఎలక్ట్రిక్ (అర్వా ఎలక్ట్రిక్)తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా వచ్చే రెండేండ్లలో 50 వేల యూనిట్ల ఎకోడ్రైఫ్ట్, ఈట్రిస్ట్ ఎక్స్ ఎలక్ట్రిక్ వాహనాలను ఎగుమతి చేయనుంది. ఆ తర్వాత నుంచి ఏడాదికి 60,000 యూనిట్లను సరఫరా చేయాల్సిన సమాచారం. ప్యూర్వీ ఫౌండర్ అండ్ మేజర్జింగ్ డైరెక్టర్ నిశాంత్ దొంగరి మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం కేవలం విక్రయాలను మాత్రమే కాకుండా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికన్ దేశాలలో ఉన్న అవకాశాలను అంది పుచ్చుకోవడానికి ఉపయోగపడుతుంది. అక్కడి మార్కెట్లలో ప్యూర్ 'ఇవి' బ్రాండ్ వాహనాలను పరిచయం చేస్తూ, గ్లోబల్ మార్కెట్లో మా ఉనికిని చాటుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. కాగా ప్యూర్ 'ఇవి' ఎగుమతి చేయనున్న ఎకోడ్రైఫ్ట్ 'ఇవి' ప్రారంభ ధర రూ. 1,19,999 (ఎక్స్‌షోరూమ్) ఉండగా, ఈట్రిస్ట్ ఎక్స్ ప్రారంభ ధర రూ.1,49,999గా ఉంది. ఎకోడ్రైఫ్ట్ బైక్ ఒక సారి ఫుల్ ఛార్జీ చేస్తే 151కిమీ రేంజ్ అందిస్తుంది. ఈట్రిస్ట్ ఎక్స్ బైక్ ఒకఫుల్ ఫుల్‌ఛార్జీతో 171కిమీ వరకు రేంజ్ అందిస్తుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps